ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003.

ఉదయం ★ Regd: A-309

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

110346
100

ఫిజో దాగుడుమూతలు

కరాచి మే 25

గతవారం బ్రిటిష్ ప్యాస్ పోర్టుతో కరాచీకి వచ్చిన నాగా విద్రోహుల నాయకుడు ఫిజో ఎక్కడ ఉన్నాడు. ఏం చేస్తున్నాడు ఖచ్చితంగా ఎవరూ చెప్పలేక పోతున్నారు. కరాచీ వార్తల ప్రకారం ఫిజో ఏదోగుర్తు తెలియని స్థలానికి వెళ్లినట్టు వెల్లడైనది. పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ వార్తా ప్రకారం ఇప్పుడాయన తూర్పు పాకిస్తాన్ లో ఉన్నాడు. ఆయన బహుశా చిటగాంగ్ వెళ్లాడని అంటున్నారు. (పి. టి. ఐ.)

ప్రచారోన్మాదం

న్యూయార్క్, మే 25

మాల్దాలో జరిగిన అల్పమైన సంఘటనలను గోరంతను కొండంతలు చేస్తూ తూర్పు పాకిస్తాన్ లోని న్యూయార్క్ టైమ్స్ విలేఖరి పంపిన ఒక కథనాన్ని తన స్వప్రయోజనానికి ఉపయోగించుకోడానికి పాకిస్తాన్ రాయబార కార్యాలయం నేడు యత్నించినది. గత 8వ తేది న్యూయార్క్ టైమ్స్ లో ప్రచురింపబడిన ఆ వార్తలో హిందూ మతోన్మాదానికి మాల్దాలో వేలాదిమంది ముస్లిములు బలియ్యారని ఇంకా ఎందరో బలవుతున్నారని వ్రాశాడు పాక్ రాయబార కార్యాలయం ఆ వార్తను కొన్ని వేల కరపత్రాలుగా ముద్రించి పంచిపెట్టినది (పి. టి. ఐ.)

సంపుటి: 2 సంచిక: 220 ★ సికిందరాబాద్, 26-5-1962 శనివారం ★ 6 పేజీలు: 7 నయాపైసలు

మేలిరకం వరి విత్తనాలు రూపొందించవలసిన ఆవశ్యకత

బియ్యం వ్యవహారాల సంఘ సమావేశంలో మంత్రి వివరణ

స్వల్పకాలంలో చేతికివచ్చే పంటలపై పరిశోధన జరగాలని ఉద్ఘాటన

హైదరాబాద్, మే 25

వ్యవసాయంలో అధునాతన పద్ధతులను అనుసరించడం ద్వారా అధికోత్పత్తిని సాధించడమే తక్షణ కర్తవ్యమని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి నేడిక్కడ ఉద్ఘాటించారు.

భారత వ్యవసాయ పరిశోధనా మండలి శాఖకు బియ్యపు వ్యవహారాల సంఘం ఆఖరురోజు సమావేశాన్ని నేడు జ్యూబిలీ హాలులో రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. బలరామరెడ్డి ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న కొన్ని ప్రత్యేక సమస్యల పరిష్కారానికి బియ్యపు వ్యవహారాల ప్రవీణులు సాంకేతిక శాస్త్రజ్ఞులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలో పంటలకు పురుగు ప్రమాదం ఎక్కువగా వున్నదనీ, రాయలసీమలో పశువులు లేనిచోట్ల మెట్టసాగుకు వనికివచ్చే స్వల్పకాలిక రకాల తయారీ, నెల్లూరు చిత్తూరు జిల్లాలలోని కొన్ని రకాల పంటరేగుళ్ళు అందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.

"ఈ సమావేశానికి వచ్చి ఇక్కడి ప్రతినిధుల సమక్షంలో ప్రసంగించే అవకాశం నాకు కలిగినందుకు శాలా సంతోషం. భారతీయుల ప్రధాన ఆహారం బియ్యం కావడంవల్ల, ప్రస్తుతం బియ్యం కొరతగా వున్నందున యిట్టి సమావేశాలలో జరిగే చర్చలకు అత్యధిక ప్రాధాన్యం వున్నది. మేలురకం వ్యవసాయ విధానాల ద్వారా ఉత్పత్తులను పెంపొందించడమే మన ప్రస్తుత సమస్య. బియ్యపు పరిశోధనల విషయంలో యీ రాష్ట్రంలోనూ యితర రాష్ట్రాలలో చెప్పుకోతగిన కృషి జరిగింది నెల్లూరు జిల్లాలో పంటతెగళ్ళను నిరోధించగల మొలకలుకులు రూపొందించబడ్డాయి. చెమ్మనీరునిలవవుండే కొల్లేరు వంటి ప్రాంతాలలో వనికి వచ్చే పంట రకాలుకూడ సిద్ధం చేయబడ్డాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు పండించడానికి వనికి వచ్చే 80 రకాల విత్తనాలుకూడ రూపొందించబడ్డాయి.

వరి పంట రంగంలో చాల కృషి జరిగింది. ఇంకా జరగవలసిన కృషి కూడా చాలా వుంది ఇటీవల కృష్ణ గోదావరి డెల్టా ప్రాంతాలలో ముఖ్యంగా రెండవ పంట కాలంలో వరి నారుకు పురుగు పట్టడం ఎక్కువయింది దానిని తట్టుకోగల విత్తనాలను రకాలను రూపొందించవలసి వుంది గోదావరి కృష్ణా డెల్టా ప్రాంతాలలో రెండవ పంట కాలం ప్రారంభంలోనే నాటడానికి వీలైన విత్తనాల రకాలను రూపొందించడం చాలా అవసరం. ప్రస్తుతం నారును ఫిబ్రవరిలో నాటుతున్నారు మే నెలలో కోత జరుగుతుంది. ఏప్రిల్ నెలలో కాలవలలో నీరు లేక పోవడం వల్ల పంటకు తగు నేద్యపు నీటి సౌకర్యాలు లభించక దెబ్బ తగులుతోంది. ముందుగానే నారు వేసినప్పుడు ఇప్పటి నారుకు యీ వ్యాధి సోకుతోంది డిసెంబరు-జనవరి కాలంలో మొక్క ఎదగడం సంతృప్తికరంగావుండటం లేదు అందువల్ల శీతలకాల ప్రక్షిమాలకు కూడ చెక్కు చెదరక, యీ వ్యాధి సోకని విత్తుల రకాలను రూపొందించవలసిన అవసరం ఏర్పడింది.

స్వల్పకాలంలో పంట చేతికివచ్చే రకాలను రూపొందించడం కూడా అవసరమే వీటిని గురించికూడా శ్రద్ధ వహించాలి.

చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో వరిపంటకు మరోరకం తెగులుకూడా సంభవిస్తూ వుంటుంది దానిని తట్టుకోగల రకాలను గూడా రూపొందించాలి. ఇతర వరిపంట ప్రాంతాలలో పోలిస్తే, మన ఎకరా దిగుబడి చాలా స్వల్పం దిగుబడి ఆపానులో ఎకరాకు 3400 పౌనులూ, ఇటలీలో 4600 పౌనులూ భారత దేశంలో దిగుబడి 1086 అందువల్ల, ఉత్పత్తిని పెంపొందించడానికి తీవ్రంగా కృషి సాగించాలి. దేశంలో జరిగిన కొన్ని ప్రయోగాల సందర్భంగా చాలా రాష్ట్రాలలో దిగుబడి 10 వేల పౌనుల వరకూ వుండడం ముదావహం.

అందువల్ల మనదేశంలో ఉత్పత్తి శక్తి ఎక్కువ. అంతేకాక ఎకరా రాలు బడిని ఇతోధికంచేసే అవకాశం కూడా ఎంతో ఉన్నది. ప్రపంచంలోని బియ్యం పండించే ఇతర దేశాలలో సమానమైన స్థాయిని సాధించడానికి అవకాశం ఉన్నది. బియ్యపు వ్యవహారాల సంఘం చేసిన సిఫార్సులు ఈ లక్ష్యాన్ని సాధించడానికి ముస్తుందు ఎంతో ఉపకరించ

(మిగత 5వ పేజీలో)

కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలి సమావేశం వాయిదా

న్యూయార్క్, మే 25

కాశ్మీర్ సమస్యపై వరిసీలన జరపడానికి వచ్చే సోమవారం నాడు జరగవలసిన భద్రతా మండలి సమావేశం రద్దయిన దని, ఇంకో తేదీ నిర్ణయించే విషయమై సంప్రతింపులు జరుగుతున్నాయనీ న్యూయార్క్ నుంచి తెలిసింది. (రాయిటర్)

అమెరికా అణ్వాస్త్ర ప్రయోగ ప్రాంతంలో కష్యా నౌకలు

వాషింగ్టన్, మే 25

సైనిక రహస్యాల సేకరణకుగాను కష్యా అమెరికా వారు అణ్వస్త్ర ప్రయోగాలు జరుపుతున్న పసిఫిక్ ప్రాంతానికి మూడు సోవియట్ నౌకలను పంపించారని రక్షణశాఖ నేడు ప్రకటించింది (రాయిటర్)

గుజరాత్ సోషలిస్ట్ పార్టీనాయకులు పి. యస్. పి లో చేరిక

అహమ్మదాబాద్, మే 25

గుజరాత్ సోషలిస్ట్ పార్టీ కార్యదర్శి శ్రీ పంజాబాయి పార్మర్, అధ్యక్షుడు శ్రీ శామ్ప్రాణ్ శర్మ ప్రభృతులు ప్రజాసోషలిస్ట్ పార్టీలో చేరినట్లు పి యస్. పి. నాయకుడు గుజరాత్ లో పార్టీ మాజీ కార్యదర్శి శ్రీ బహుకుమార్ బట్ పత్రికావిలేఖరులగోష్ఠిలో వెల్లడించారు.

శ్రీయుతులు శర్మ, పార్మర్ సోషలిస్ట్ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు గుజరాత్ పార్లమెంటు రిపార్డుకు శ్రీ శర్మ అధ్యక్షులు. (పి.టి.ఐ.)

మత్స్యశాఖ అధికారుల వార్షిక సమావేశానికి మే 26వ తేదీన హైదరాబాద్ లో రాష్ట్రపతి, మత్స్యపశు సంవర్ధక శాఖల మంత్రి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం.

విద్యుచ్ఛక్తి సరఫరా అవరోధాలు అధిగమించడానికి సత్వరచర్యలు

లోకసభలో మంత్రి అలగేశన్ హామీ

న్యూఢిల్లీ, మే 25

విద్యుత్పత్తి శాఖకల నిర్వహణలో ఎదురవుతున్న సాధక బాధకాలు నివారించడంలో ప్రభుత్వం మునిగివున్నదనీ వాటిని తొలగించడానికి తగు చర్యలు తీసుకొంటున్నారనీ కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖల స్టేట్ మంత్రి శ్రీ బి. వి. అలగేశన్ ఇవాళ లోకసభలో చెప్పారు.

శ్రీ అలగేశన్ శ్రీ హెచ్. సి. మాథుర్ కు సమాధానం చెపుతూ విద్యుత్పత్తిశాఖకల నిర్వహణతో సంబంధంలేని స్వతంత్ర సంస్థలకు నిర్వహణ అభివృద్ధిని పరిశీలిస్తుండే బాధ్యత అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాల్ని కోరడ మైందని అన్నారు

విదేశ మారక ద్రవ్యం, దిగుమతులైసెన్సులు సత్వరంగా జారీ చేయవలసిన కేసుల్ని గురించికూడా విచారణ జరుపడానికి చర్యలు తీసుకొంటున్నారని కూడా ఆయన తెలిపారు కేంద్ర జల, విద్యుచ్ఛక్తి సంఘం విద్యుచ్ఛక్తి విభాగంలో ఒక అదనపుసభ్యుని పదవి ఇదివరకే మంజూరైందనీ మంత్రాంగ శాఖను జల విద్యుచ్ఛక్తి సంఘాన్ని పట్టిస్తుంది సేవ విషయం ఆలోచనలో ఉంది

ఇరియన్ పై హేగ్ జకార్తా చర్చలు

పునః ప్రారంభం కాగలవని స్టీవెన్సన్ ఆశాభావం

సమితి న్యూయార్క్, మే 25

సమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్ నిన్న ఇరియన్ వివాదంపై ఇండోనేసియా, హాలండ్ ప్రతినిధులతోను అమెరికా ప్రతినిధి స్టీవెన్సన్ తోను చర్చలు జరిపారు.

ఇరియన్ సమస్య విషయంలో రేపు శనివారంనాడు కొన్ని ముఖ్య సంఘటనలు సంభవం కావచ్చునని ఇండోనేసియా ప్రతినిధి సమావేశానంతరం పత్రికా విలేకరులతో అన్నారు.

ఆయితే ఆయన వివరాలను తెలుపటానికి నిరాకరించారు

శ్రీ స్టీవెన్సన్ సమావేశా నంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇరియన్ వివాదంపై చర్చలు పునః ప్రారంభం కాగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

బంకర్ ప్రతిపాదనలు నేడే ప్రకటన

అర్థరాత్రి సమితి మే 26

ఇరియన్ వివాద పరిష్కారానికి బంకర్ ప్రతిపాదనలు రేపు శనివారం నాడు ఉదయం 11 గంటలకు వెల్లడి చేయబడ గలవని సమితి నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించింది

సెక్రటరీ జనరల్ ఉథాంట్ శ్రీ అడాయ్ స్టీవెన్సన్ తో ఒక కార్తా వేగ్ ప్రతినిధులతో సంభాషణలు జరిపారు కూడా. (యు. పస్. ఐ.)

అల్జీరియాలో జూలై నెలలో జనవాక్య సేకరణ

ప్యారిస్, మే 25

స్వయం నిర్ణయాధికారం కొరకు అల్జీరియాలో జరుగవలసిన జనవాక్య సేకరణను జులై నెల మొదటి తేదీన నిర్వహించనున్నట్లు ప్రాన్సులోని అల్జీరియా వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక అధికార ప్రకటనలో తెలియజేసింది (పి టి ఐ)

స్వల్పకాలిక బి. ఇడి. కోర్సు

విద్యామంత్రికి కౌన్సిల్ సభ్యుల సూచన

హైదరాబాద్, మే 25

సెకెండరీ గ్రేడు ట్రైనింగ్ పొందిన పట్ట భద్రులైన ఉపాధ్యాయులకు ప్రయోజనకరంగా ఉండేందుకు నాలుగునెలలు స్వల్పకాలవ్యవధి బి ఇడి. శిక్షణను నిర్వాటు చేయవలసిందిగా రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. రాజుకు శాసనసమండలి సభ్యులు శ్రీ వి. వి. రామవాహారి పి. శ్రీరామమూర్తి శ్రీ యస్. రామకృష్ణయ్య ప్రభృతులు ఒక విజ్ఞప్తిని సమర్పించారు. (స్వ. వి.)

సోమవారం నాడే ఢిల్లీకి ప్రధాని నెహ్రూ తిరిగి రాక

శ్రీనగర్, మే 25

ఒకముఖ్య కార్యక్రమంలో పాల్గొనేందుకుగాను ఈ నెల 28వ తేదీనే ప్రధాని శ్రీ నెహ్రూ ఢిల్లికి తిరిగి వెళుతున్నారు.

పది రోజులు శలవు గడపేందుకు ఈనెల 16వ తేదీన యిక్కడికి వచ్చిన ప్రధాని ఈనెల 30వ తేదీవరకు శలవును పొడిగించారు (పి.టి ఐ)

నగరానికి శ్రీ పీటర్ ఆల్వారిస్ రాక

సికింద్రాబాదు, మే 25

జాతీయ రైల్వే మజ్దూర్ సంఘ కార్యదర్శి శ్రీ పీటర్ ఆల్వారిస్ నేడు జొంబాయినుంచివచ్చి, యిక్కడ ఊపిరి సలవని కార్యక్రమాలలోపాల్గొన్నారు

ఆయన మొత్తం మూడు సభలలో ఉపన్యసించారు ఈ సభలు లాలగూడా డివిజనల్ సూపరింటెండు ఆఫీసు ఆడిట్ ఆఫీసులో జరిగాయి కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా కార్మికులపట్ల ప్రదర్శించిన దమనకాండను విమర్శిస్తూ ఆయన మాట్లాడారు

శ్రీ ఆల్వారిస్ రేపు నాగపూర్ వెడతాయి (ఎ యస్ యస్)

హెచ్. ఎస్. సి. పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, మే 25

గతమార్చి-ఏప్రిల్ మాసాలలోజరిగిన తెలంగాణా ప్రాంతపు హెచ్. ఎస్. సి. పరీక్షలకు సంబంధించిన ఫలితాలు వచ్చే వారం ప్రకటింప బడతాయి ఆంధ్ర ప్రాంతపు ఎస్.ఎస్.ఎల్.సి ఫలితాలు జూన్ నెలాఖరులో ప్రకటించబడతాయి. (పి.ఎస్ ఎస్,

'సారవానే' పాథెట్ లావో హస్తగతం

నోసవాన్ రాజీనామా చేయాలని అమెరికా కోరుతున్నదన్న వార్త ఖండన

బాంకాక్, మే 25

దక్షిణ లావోస్ రాష్ట్రరాజధాని సారవానే పాథెట్ లావో దళాల హస్తగతమైనట్టు తెలుస్తున్నదని థాయ్‌లాండ్ ప్రధాని మార్షల్ సారిత్ థానరాట్ నేడిక్కడ ప్రకటించారు.

థాయ్‌లాండ్ సరిహద్దుకు 60, 70, మైళ్ళదూరంలో గల ఈ పట్టణాన్ని కమ్యూనిస్టు అనుయాయ దళాలు బలవంతంగా స్వాధీన పరచుకొన్నాయా లేక నామ్‌ఖాలో వలెనే మిత్రవావక దళాలు తమంతట తామే నగరాన్ని ఖాళీ చేసి వీడి పోయాయో మాత్రం తనకు తెలియదని సారిత్ అన్నారు.

సారవానే పాథెట్ లావో దళాల హస్తగతమైనట్టు తమకు తెలియదని లేకపోతే ఆ నగరం చుట్టూ దళాలు ఉన్నట్టు మాత్రం తాము చూశామనీ వియాంటైన్ లోని అమెరికా సైనిక వర్గాల వారు తెలిపారు.

దక్షిణ లావోస్ రాష్ట్రాలియిన సారవానే సవన్న ఖేటా చాంపసాక్ లు పాథెట్ లావో దళాలకైవ సమయినట్టు, గెరిల్లా పోరాటాన్ని తట్టుకోనేట్టుగా మిత్రవావక దళాలకు అమెరికా సేనలు శిక్షణ నిస్తున్నట్టు విదేశ గూఢచార వర్గాల వారు తెలిపారు.

థాయ్‌లాండ్ సేనా నిర్మాణంలో బ్రిటిష్ సహకారంలో ప్రథమ భాగం యుద్ధ విమానాలు నేడిక్కడకు చేరాయి న్యూజిలాండ్ నుంచి కూడా మూడు విమానాలు చేరాయి. ఆస్ట్రేలియా కూడా పంపనున్నది.

ఆగ్నేయాసియా కూటమి కార్యదర్శి సాలాసిన్ తో థాయ్ లాండ్ లోని అమెరికా సేనల కమాండర్ జనరల్ పాల్ డి హార్కిన్స్ నేడు సమావేశమై తిరిగి సైగాన్ వెళ్ళారు.

తటస్థవర్గనాయకుడు విగ్నిస్సావన్న ఫామా నేడు తన రాజధాని నగరానికి తిరిగివచ్చారు బ్రిటిష్ రాయబారితోను అంతర్జాతీయ పర్యవేక్షక సంఘ అధికారులతోటి సోవన్న ఫామా రేపు సమావేశ మవుతారు

మిత్రవావక రక్షణమంత్రి జనరల్ ఫౌమి నోసవాన్ రాజీనామా చేయాలని అమెరికనుడు కోరుతున్నారనే వార్తను అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి ఖండించారు

(పి.టి ఐ)

కార్పెంటర్ రోదసీ యానానుభవాలు

తలచేతులు కదిల్చినంత మాత్రాన తాను వయసిస్తున్న రోదసీనౌక కక్ష్యాస్థితి నియదేచ్ఛగా మార్చుకోవచ్చునని స్వానుభవంవల్ల కనుగొన్న మనవ ప్రప్రథమంగా అమెరికన్ వ్యోమగాము కేప్టన్ కార్పెంటర్ కి దక్కినది

వెంటకొనిపోయిన కేబలంవంటి తినుబండారాలను రోదసీలో నమలుతుంటే కరకరలాడుతాయని మాథా కార్పెంటర్ కి విదితమైనది.

అంతరిక్షాంధకారంలో నారింజ వంటి రంగు వెంకిరంగు కాగా రోచిస్తూయని, తాను వయసిస్తున్న రోదసీ నౌకకు వెలుపలవైపున కట్టి వెలుతురు వల్ల ఆయన తెలుసుకొన్నాడు.

అంతరిక్షంలో ఉంటగా కార్పెంటర్ 24 సార్లు మంచినీళ్ళుతాగాడు. ఈ విషయంలో కూడా ఈయనే ప్రథముడు

మెక్సికోలోని గుయామాస్ వద్ద శోధనా కేంద్రంమీదుగా వెళుతూ కార్పెంటరు ఆ దేశ ప్రజలను స్పానిష్ భాషలో అభినందించారు

భూమిపై కొన్ని ప్రదేశాలలో నాలుగు పొరలుగా మేఘాలున్నట్టు ఆయన కనిపించినదట.

గగారిన్ హర్షం

నగోయా, (జపాన్) మే 25

అమెరికావారు ఆరోదా-7 విజయవంతంగా భూప్రదక్షిణంచేసి తిరిగి వచ్చినదని తొలి రోదసి యాత్రికుడు మేజర్ యూరీ గగారిన్ నేడు అన్నారు వ్యోమగాముల కుటుంబంలోకి మరో సభ్యుడు రావడం నాకు ఆనందం కలిగించినది అని ఆయన అన్నారు. (ఎ.పి.)

కొత్తగూడెంలో థర్మల్ కేంద్రం స్థాపనసమస్య

ప్రపంచబ్యాంకు నిపుణులు నిర్దిష్టంగా ఏమీ తెలపలేదనిలోకసభలో మంత్రి అలగేశన్ ప్రకటన

న్యూఢిల్లీ మే 25

కొత్తగూడెంలో ఒక థెర్మల్ కేంద్రాన్ని నెలకొల్పాలనే ప్రతిపాదనపై ప్రపంచబ్యాంక్ నిపుణులు చేసినసూచన భారత ప్రభుత్వానికి ఇంకా తెలియదని శ్రీమతి విమలాదేవి అడిగిన ప్రశ్నకు సమాధానంగా లోక్‌సభలో నేడు కేంద్ర నీటి పారుదల విద్యుత్ శాఖల మంత్రి శ్రీ బి. వి. అలగేశన్ అన్నారు

ఈ పథకానికి సంబంధించిన సాంకేతిక విషయాల్ని పరిశీలించటం కోసం ఆ ప్రదేశాన్ని ప్రపంచబ్యాంక్ అధికారులూ. నిపుణులూ సందర్శించారని ఆయన తెలిపారు. కొత్త గూడెంలో పదిలక్షల కిలో వాట్ల విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పటానికి వీలవుతుందని నిపుణులు కచ్చితంగా చెప్పలేదనీ అలాంటి వీలు వుందని మాత్రంగుర్తించ బడిందనీ మంత్రి అన్నారు.

నిపుణులు తమ నివేదికను బ్యాంకికి సమర్పిస్తారు

పి. టి. ఐ.

పలమనీరుబ్లాక్ పథకానికి ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

తిరుపతి మే 25

పలమనీరు అభివృద్ధి బ్లాక్ పథకానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేసారు.

చిత్తూరు జిల్లాలోని నీటి పారుదల విషయంలో అభివృద్ధి జరగాలనీ, యీ విషయంలో జిల్లా పరిషత్తు, పంచాయతి సమితి తగు శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు.

మైసూరు రెవిన్యూ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప అధ్యక్షత వహించారు పశుసంపదను అభివృద్ధి పరచవలసిందని, శ్రీ కృష్ణప్ప చెప్పారు (స్వ. వి.)

గుంతకల్ సెక్షన్ లో రైళ్ల సరాసరి రాకపోకలు ప్రారంభం

మద్రాసు, మే 25

నిన్న మంగళవారం ఝామున కడప సమీపంలో శివరామపురం స్టేషన్ వద్ద రెండు గూడ్స్ బండ్లు ఢీ కొన్నందున, రైలుమార్గాన్ని మరొక వైపుకు మరలించటం జరిగిందని దక్షిణ రైల్వే అధికార్లు నేడు ప్రకటించారు రాత్రి 10గంటలకు రాకపోకలు సామాన్యంగా తిరిగి ప్రారంభమైనాయి.

గుంతకల్ రైల్వే సూపరింటెండెంటు పంపిన టెలిగ్రాం ఈ సంఘటనను వర్ణిస్తూ, శివరాంపురం స్టేషన్ లోనికి ప్రవేశించే గూడ్సుబండి దానికి ఎదురుగా పోతున్న మిలిటరీ స్పెషల్ నుఢీ కొనిందని తెలిసింది.

ఈ ప్రమాదం ఫలితంగా పదిహేను మంది వ్యక్తులు గాయపడ్డారు మద్రాస్ కు పోయే మార్గంలో కడపకు సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో శివరాంపురం వుంది. (పి.టి.ఐ.)

ఇరియన్‌లో జకార్తా దురాక్రమణ ఇంకా కొనసాగితే...

భద్రతా మండలికి ఫిర్యాదు చేయవచ్చునని హాలండ్ ప్రధాని ప్రకటన

హేగ్, మే 25

నెదర్లాండ్ ప్రధాని బ్రాఫెసర్ జాస్ డీక్వే కిర్చిందటిరాత్రి) పార్లమెంట్ లో మాట్లాడుతూ పశ్చిమ ఇరియన్ లో ఇండోనేసియన్ "దురాక్రమణ" కొనసాగితే నెదర్లాండ్ భద్రతా సమితికి ఫిర్యాదు చెయ్యగలమన్నారు

అమెరికన్ మధ్యవర్తి శ్రీ ఎల్లస్ వర్త్ బంకర్ సూచించిన పథకం ప్రకారం పరిపాలన నెదర్లాండ్స్ ఇండోనేసియాల మధ్య సంభాషణలు పునః ప్రారంభమయ్యే అవకాశంలేకుండా పోతుందేమోనన్న ఉద్దేశంతోనే నెదర్లాండ్స్ ప్రభుత్వం తక్షణమే ఇలాంటి చర్య తీసుకోడానికి విముఖంగావుందని ఆయన తెలియజేశారు.

పశ్చిమ ఇరియన్ పై ఇండోనేసియన్ దాడుల్నిగురించి తాను అత్యవసర సమితి సెక్రటరి జనరల్ ఉథాంట్ కు లేఖ వ్రాశానని తాని ఆయన పైభాగ "శాంతనీయం"గా వుందనీ బ్రాఫెసర్ డీక్వే విమర్శించారు. దురాక్రమణ చర్యలకు పాల్పడింది "ఇండోనేసియా ఒక్కటే అయినప్పటికీ ఉథాంట్ రెండు పక్షాలకూ విజ్ఞప్తి చేశారన్నారు.

ప్రస్తుతం పశ్చిమ ఇరియన్ లో జరుగుతున్న కర్మకాండ చివరికి భారీఎత్తున యుద్ధానికి తీస్తుందేమో చెప్పటానికి నెదర్లాండ్స్ ప్రధానిని నిరాకరించారు

వివిధ పార్టీలతో చెల్లాచెదురుగా బడి స్థానిక జనాభానుంచి ఎలాంటి సహాయాన్ని పొందలేక 420 మంది శిక్షితులైన ఇండోనేసియన్ సైనికులు పశ్చిమ ఇరియన్ లో వున్నారని బ్రాఫెసర్ డీక్వే చెప్పడంచారు.

ఎ ఎఫ్ పి.

చౌకదుకాణాలు మూసివేస్తే 300 మందికి నిరుద్యోగం

హైదరాబాదు, మే 25

హైదరాబాదు కార్పొరేషన్ ఉంటనగరాలలోని చౌకధరల దుకాణాలను మూసివేసే పథకంలో మూడువందలకు పైగా ఉద్యోగులకు జీవనాధారం తొలగిపోతుంది.

ఈ దుకాణాలలో అతిమానవరక్షిత వస్తువులను అమ్ముతున్నందున చాలా కొద్ది మంది మాత్రమే వాటిని కొనుక్కుంటున్నారని ఈ దుకాణాలు మూసివేసిన పక్షంలో పర్యవసించగల పరిస్థితులను వివరించారు.

వారు పేర్కొన్న విషయాలను పరిశీలించడానికి మంత్రి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది. (ఎ.యస్.యస్.)

పంచాంగ

శనివారం

26 5-1962

శ్రీ శుభకృతు సంవత్సర వైశాఖ బహుళ సప్తమి వగలు 1-35 వరకు ధనిష్ట వగలు 8-59 వరకు వర్జ్యంరాత్రి 10-47 మొదలు 12-18 వరకు అష్టమి తిథి.

వ్యాపారస్తులకు:- వెండిబంగారాలు కలుగుతుంది. ప్రతినూలు మంది నూనె దినుసులు పదుదుదుకుగా ఉండును మిరియాలు పాలా నరుకులు చురుకుగా ఉండును.

రైతులకుఉదయం ముఖ్యమైన వ్యవసాయపు పనులకు అనుకూలము మధ్యాహ్నము ఏ పనులకు మంచిది కాదు

స్త్రీలు:చెడ్డలు సంఘ కార్యాలనుకుగవర్నమెంటుతో సంబంధించిన పనులకు కాంట్రాక్టులు అగ్రిమెంట్లకు వ్యాపారవృద్ధికి రాజకీయాలకు మంచిది స్వాయంత్రం కుటుంబవిషయాలకు డబ్బు కాదేవిలకు మంచిదికాదు మోసము వల్లనష్టం కలుగవచ్చు.

అదృష్ట సంఖ్యలు - 8-9-0

ఆంధ్రభూమి

శనివారం మే 26, 1962

సహించరాని సమ్మె

పశ్చిమ బెంగాల్ ఎలా గైనా చాలా చైతన్యవంతమైన రాష్ట్రం ప్రజా ఉద్యమాలలో చురుకుపాటు ఎక్కువ చీటికీ మాటికీ దౌర్జన్యానికి దిగి ట్రాములూ, బస్సులూ తగలపెట్టడం పౌరజీవనాన్ని స్తంభింపచేయడం కలకత్తా ప్రజలకు పరిపాటి అక్కడి విద్యార్థి ఉద్యమాలు కూడా ఘాటుగానే నడుస్తాయి

అవన్నీ మనకు అలవాటైపోయినా మొన్న మెడికల్ కాలేజీ విద్యార్థులకూ పోలీసులకూ జరిగిన సంఘర్షణ కలకత్తాకు కూడా కొంత విడ్డూరమైనదనే చెప్పాలి సాధారణంగా ఇంతవరకూ ఉద్యమాలు గాని, అల్లర్లూ దౌర్జన్యాలూ కాని, ఆర్ట్సు కళాశాలల విద్యార్థులకే పరిమితమై ఉండడం ఎరుగుదుము గాని ఆ విప్లవాత్మక చైతన్యం వృత్తి కళాశాలకు కూడా ప్రాకి-దంటే విద్యార్థిలోకంలో క్రమశిక్షణా రాహిత్యం అవధి ముటిందన్నమాట

మెడికల్ విద్యార్థుల అల్లరి మూలంగా ఎం బి బి ఎస్ మొదటి తరగతి ఆఖరు తరగతి పరీక్షలను కలకత్తా వైస్-ఛాన్సలర్ వాయిదా వేయవలసి వచ్చింది విద్యార్థుల కోరికలు ఎలాంటివైనా వైస్-ఛాన్సలర్‌ను ఆయన గదిలోనె చైదు చేయడం, ఆయనను ఉద్యోగంనుండి బర్తరఫ్ చేయమని తీర్మానించడం, ఇది ఎంత ప్రజాస్వామ్యయుగమైనా సహించరాని నేరాలు దౌర్జన్యానికి దిగిన 1500 మంది విద్యార్థుల లోనూ, 300మంది స్త్రీలు కూడా ఉన్నారంటే, మన విద్యార్థి ఉద్యమాలు ఎలాంటి పతనస్థితికి వచ్చాయో రుజువవుతున్నది శాంతి భద్రతలను కాపాడటానికి వచ్చిన పోలీసులతో సంఘర్షణ లాఠీఛార్జీ వరకూ పరిస్థితి విషమించింది

పశ్చిమ బెంగాల్ లోని మెడికల్ కళాశాలల విద్యార్థులంతా నిరవధికంగా సమ్మె చేయడానికి మొన్న 24వ తారీఖున తీర్మానించారు పరీక్ష వాయిదా నోటీసును వైస్-ఛాన్సలర్ ఉపసంహరించుకునే వరకూ సమ్మె కొనసాగుతుందట

వృత్తి కళాశాలలో చదువు కోసం విద్యార్థి ఎంత ఖర్చు పెడతాడో, పరోక్షంగా అతని తదుపుకోసం అంతకు రెండు రెట్లు ప్రభుత్వానికి ఖర్చవుతుంది మెడికల్ కళాశాలను ఏర్పరిచడం నిర్వహించడం, బాలా ఖర్చుతో చదివించడం అనగా, ఒక విద్యార్థిని డాక్టరుగా తయారు చేయడానికి ప్రభుత్వం ద్వారా సమాజం చాలా త్యాగం చేస్తున్నదన్న మాట ఆ దృష్ట్యాచూస్తే వృత్తి కళాశాల విద్యార్థులు ఎంత బాధ్యతా యుతంగా ప్రవర్తించాలి! ఆర్ట్సు కళాశాల విద్యార్థులకు కొంతవరకూ అసంతృప్తి ఉండదంటే, సమర్థనీయం కాకపోయినా అర్థం చేసుకోవచ్చు. చదువులు పూర్తయి డిగ్రీలు తీసుకున్న తరువాత వాళ్ళ భవిష్యత్తుకు హామీ ఏమిటో అనే, ఆందోళన వాళ్ళను బాధపెట్టవచ్చు అందువల కొంత నిరాశతో, కొంత నిస్పృహతో వాళ్ళు బాధ్యతా రహితంగా ప్రవర్తించవచ్చు.

కాని మెడికల్ విద్యార్థుల సంగతేమిటి? భవిష్యత్తుకు హామీ ఉండడమే కాక డాక్టర్ల కొరతవల్ల వారికొక ప్రత్యేకమైన విలువ ఏర్పడింది వెయ్యిమంది విద్యార్థులలో ఏ ఒకరికో గాని వైద్య కళాశాలలో సీటు లభించదు సమాజమూ సంరక్షకులూ వాళ్ళ కిచ్చిన అమూల్యమైన అవకాశాన్ని వైద్య విద్యార్థులు తేలికగా తీసుకుని సంఘ వ్యతిరేక చర్యలకు దిగితే, ఎవరూ హర్షించరు. ఇలా దుశ్చర్యలకూ, రౌడీతనానికీ పాల్పడిన వారే ఉత్తరోత్రా సమాజంలో డాక్టర్లు అయి ప్రజలను ఉద్ధరిస్తారంటే, ఊహించుకుంటేనే నిరాశాజనకంగా ఉంది.

కలకత్తా యూనివర్శిటీ అధికారులు గాని, ప్రభుత్వం గాని, మెడికల్ కాలేజీ విద్యార్థుల సమ్మెపట్ల కనికరంచూపక వాళ్ళకు గుణపాఠం కలిగే రీతిలో గట్టిగా వ్యవహరించి, పరిస్థితిని అదుపులోకి తీసుకురావలసి ఉంటుంది క్రమశిక్షణ లేని వారిని భావి డాక్టర్లుగా తయారు చేసుకోవడం సమాజానికే ఎన్నో విధాల హానికరం

జనరల్ సలాన్ శిక్ష

ఆల్జీరియాలో ఫ్రెంచి తిరుగుబాటుదారుల నాయకుడు జనరల్ సలాన్‌కు ప్యారిస్‌లోని స్పెషల్‌కోర్టు యావజ్జీవ కారాగారశిక్ష విధించారంటే, అంత బౌదార్యం చూపిందేమా అని ఆశ్చర్య పడనక్కరలేదు అదే పరిస్థితులలో యింకొక దేశంలో నైతే, తప్పనిసరిగా మరణశిక్ష విధించి ఉండేవారు కాని, సలాన్‌ను నిర్దాక్షిణ్యంగా శిక్షించడానికి ఫ్రెంచి అధికారులకు ధైర్యం లేకపోయింది

ఆల్జీరియాలో లక్షలాది ముస్లిమ్ ప్రజల అమానుష హత్యకు కారణభూతుడు జనరల్ సలాన్ ఫ్రెంచి తిరుగుబాటుదారుల రహస్యోద్యమానికి నాయకత్వం వహించి ఆల్జీరియాను మరుభూమిగా తయారు చేశాడు. రహస్యోద్యమంలోని ఫ్రెంచి కిరాతకులు స్వాతంత్ర్యోద్యమంలోపాల్గొనేముస్లిములనే కాక, వెనుకపాటునుండి కనబడిన ముస్లిములను, స్త్రీలను, పిల్లలను, నిర్దాక్షిణ్యంగా కాల్చి పారవేస్తున్నారు. జనరల్ డిగాల్ ఆల్జీరియాకు స్వాతంత్ర్యం యివ్వడానికి ముస్లిమ్ నాయకులతో ఒడంబడికకు వచ్చిన తర్వాత కూడా హత్యాకాండ ఆగలేదు. సగటున రోజుకు పన్నెండునుండి నూరు వరకూ ముస్లిములు హత్యచేయబడుతున్నారు.

సలాన్ సహచరుడు జనరల్ ఎడ్మండ్ జోహో కూడా తిరుగుబాటు నాయకుడు, లక్షలాది ముస్లిమ్‌ల హత్యకు కారకుడు అతనికి యావజ్జీవ మరణశిక్ష విధించబడింది ఒకే నేరానికి యిద్దరికు వేర్వేరు రకాల శిక్షలు విధించబడ్డాయిగనుక, జోహో ఉరిశిక్ష కూడా రద్దయి యావజ్జీవ కారాగార శిక్షగా మారవచ్చు.

ఫ్రెంచికోరు చూపిన యీ మెత్తధనంవల్ల ఫ్రెంచి తిరుగుబాటు దారులకు మరింత ధైర్యం వస్తుంది అందువల్ల వాళ్లు మరింత విజృంభించి హింసాకాండ సాగిస్తారు లక్షలాదిప్రజలను హతమారుస్తున్నా. యింతవరకూ అత్యద్భుతమైనసైన్యమనిచూపి ప్రతీకార చర్యకు. దిగకండా ముస్లిమ్‌లను అదుపులో పెట్టగల్గిన ఆల్జీరియా ముస్లిమ్ నాయకులు యిక తప్పనిసరిగా తాముకూడా హింసాకాండకు దిగవచ్చు. ఇరువైపులా అలా హింసాకాండకు దిగితే, యిప్పట్లో ఆల్జీరియా కుదుటపడడం అసాధ్యం.

సంగ్రహవార్తలు

బొంబాయి మే 25

రేపటి నుంచి కైరోలో జరుగనున్న ఆఫ్రో ఆసియన్ ఆర్థిక మండలి సమావేశానికి అధ్యక్షత వహించడానికై భారత వాణిజ్య పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ యస్. పి. జైన్ నేటి ఉదయం ఇక్కడినుంచి విమానంలో బయలుదేరి వెళ్ళారు.

* * *

విజయవాడ, మే 25

రెండు రోజుల క్రిందట విజయవాడలో వడగాడ్పులు తీవ్రంగా వీచాయి 112 డిగ్రీలకు ఉష్ణోగ్రత హెచ్చింది. సాయంత్రం మబుకు నుడిగాలి వీచి జల్లులు పడ్డాయి.

* * *

ధోల్‌పూర్, మే 25

గత మంగళవారం నాడు ఇక్కడికి 14 మైళ్ళ దూరంలో ఉన్న మహుఖేరా గ్రామంలో అగ్ని ప్రమాదంవల్ల నలుగురు వ్యక్తులు మరణించారు.

* * *

బొంబాయి మే 25

బ్రిటన్‌లో ఇండియా హైకమిషనర్‌గా నియమితుడైన శ్రీ యం. సి. చాగ్లా నేటి ఉదయం విమానంలో ఇక్కడినుంచి బయలుదేరి లండన్‌కు వెళ్ళారు.

* * *

న్యూఢిల్లీ, మే 25

పశ్చిమ ఆసియా దేశాలలోని భారత రాయబారుల సమావేశం ఒకటి ఈ నెల 30-31 తేదీలలో బీరూట్ లో ఏర్పాటు చేయబడిందని, విదేశంలో వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ నిన్న పార్లమెంటులో అరబ్ దేశాలలో ఇండియా సంబంధాలను గురించి ఈ సమావేశంలో రాయబారుల చర్చిస్తారని ఆయన అన్నారు.

* * *

అల్జీర్స్, మే 25

నిన్న మధ్యాహ్నానికి అల్జీర్స్ నగరంలో మృతుల సంఖ్య ఒక డజనుకు పెరిగినట్టు తెలుస్తున్నది మరణించిన వారిలో 10 మంది ముస్లిములు.

* * *

న్యూఢిల్లీ, మే 25

నిన్న పాత ఢిల్లీలోని ఫర్నిచర్ మార్కెట్‌లో అగ్ని ప్రమాదం సంభవించి నందువల్ల 10 దుకాణాలు, 30 గుడిసెలు దగ్ధమైనాయి నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డాయి.

తిరుమల పాపనాశం వద్ద 'బృందావన' నిర్మాణం

తిరుపతి, మే 25

తిరుమల వద్దనున్న పాపనాశం సౌందర్యమైన స్థలంలో మరింత జలసౌకర్యతందగర ప్రకృతిశోభీయమానంగా వుండేటట్లు 'బృందావనం నిర్మించబడుతుందనీ, తిరుమలలో వెయ్యిమంది యాత్రికుల సౌకర్యార్థమైనపనికి ఏర్పాటు చేయబడుతోందని తిరుమల తిరుపతి దేవస్థాన ట్రస్టుబోర్డువైస్‌చైర్మన్ శ్రీ పి ఎస్. అప్పారావు చెప్పారు.

హార్సిలే కొండలవద్ద కిండర్ గార్డెన్ స్కూలు పెట్టవలసిందని దేవస్థానం వారికి సూచించబడిందనీ దాని విషయంలో ఆలోచిస్తున్నామనీ శ్రీ అప్పారావు చెప్పారు (స్వ వి)

సగరానికి ట్రేడ్ యూనియన్ నాయకుల రాక

హైదరాబాద్, మే 25

ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ నాథ్‌పాయ్ శ్రీ పీటర్ ఆల్వార్సు యీ పుదయం యిక్కడకు ఢిల్లీనుంచి వచ్చారు (ఎ ఎన్. ఎస్)

ఘనాలో పరి ఉత్పత్తి

ఆక్రా, మే 25

ఘనాలో పరి ఉత్పత్తిని యింత్రాల వాడకంద్వారా నిటిపారుదల పథకాల ద్వారా దేశంలోనీకి ప్రధానపరిశ్రమగా అభివృద్ధి చేయడం ఘనా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని వ్యవసాయ శాఖ ఉపమంత్రి యిక్కడ తెలిపారు.

రాజకీయ పర్యావలోకనం

సిద్ధాంతాలతో కడుపునిండకి కూటికోసం చైనా ప్రజల ప్రస్థానం

గత ఇరవై రోజులలో సుమారు 50 వేలమంది అన్నార్తులుహాంకాంగ్‌కు వలస వచ్చారనీ, వీరందరిని పోషించటం సాధ్యం కాదని భావించిన బ్రిటిష్ అధికారులువారినిచైనాకుతిప్పివంపారనీ వార్తలు వచ్చాయి.

సిద్ధాంతాలతో ప్రజల ఆకలి తీరదనీ భవిష్యత్తులో ఆవిర్భవించనున్న భూతల స్వర్గాన్ని ఊహించుకొంటూ నేడు నస్తులుండటం సాధ్యంకాదనీ అస్థితిలో ప్రజలు ప్రభుత్వ పరాయణతను ప్రదర్శించే ప్రసక్తే లేదనీ మరో సారి ఈ సంఘటన వల్ల రుజువైంది

60 కోట్ల జనాభాకల తమ దేశ ఆహారావసరాలనైనా తీర్చుకుండా ఒకటిన్నర దశాబ్దాలుగా చైనా ప్రభుత్వాధినేతలేమి సాధించినట్టు అనే ప్రశ్న ఉత్పన్నం కాక మానదు. కమ్యూనిస్టు సిద్ధాంతాలను ప్రథమ పర్యాయంగా ఆచరణలో పెట్టగల్గిన రష్యాకే మార్క్సిజంలో పాఠాలు చెప్పటానికి సిద్ధపడిన పెకింగ్ నాయకవర్గం దేశ వ్యవసాయం కేవలం చైనా దనం బస్సుపరీక్షగా నడపటం ప్రమాద హేతువని గుర్తించి. తగినంతగా నీటి వనరులను పెంపొందించాలనే మాత్రపు ఇంగితజ్ఞానాన్ని సైతం ప్రదర్శించలేకపోయారంటే ఆశ్చర్యమే కలుగుతుంది. ఇండియా మాదిరిగానే చైనాకూడా వ్యవసాయిక దేశమే. వేలాది సంవత్సరాలు ప్రజలలో అధికభాగానికి వ్యవసాయమే ముఖ్యజీవనోపాధిగా ఉంటూ వచ్చింది అంతేకాక ఈ మధ్య కాలంలో కరువు కాటకాలనేవి ఆదేశంలో కొత్తేమీకాదు. అందులో జనాభా ఇబ్బడి ముబ్బడిగా, మూడు పూటలు అరుకాయలుగా వృద్ధి తగినట్లు ఆహారోత్పత్తి నిరాటంకంగా జరిగే ఏర్పాట్లు చేయటంలో విఫలమైన ప్రభుత్వం ఏ మాత్రం తమార్థంకాదు అందులో దైవనిర్ణయం అంటూ చేతులు ముడుచుకొని కూచోని కమ్యూనిస్టు ప్రభుత్వం ఈ వైఫల్యానికి ప్రకృతి వైపరీత్యమే కారణమనటం కూడా తగిన సంజాయిషీ కాదు.

నేడు పెకింగ్ ప్రభుత్వ విధానాలను అవగాహన చేసుకోవటానికి మాత్రం ఇది కొంతవరకు ఉపకరిస్తుంది. ప్రస్తుతం చైనా ప్రభుత్వానికున్నంత మంది శత్రువులు మరేదేశానికి లేరని చెప్పవచ్చు కమ్యూనిస్టు శిబిరంగా పెట్టుబడిదారి విధానానికి నాయకత్వం వహిస్తున్న అమెరికావట్ల చైనా చైనాన్ని ప్రదర్శిస్తున్నదంటే అర్థం చేసుకోవచ్చు కాని. సోషలిస్టు కూటమికి పెద్దన్న వంటి రష్యాతోను శాంతి సహజీవన దేశంగా అందరూ గుర్తిస్తున్న ఇండియాతోను కూడా వారికి పొత్తు కుదరలేదంటే దానికి కారణం. స్వీయసమస్యల పరిష్కారంలో పెకింగ్ నాయకులవైఫల్యం తత్ఫలితంగా కలిగిన నిస్పృహేనేమో అగిపిస్తుంది తమ వైఫల్యానికి ప్రజలకు సంజాయిషీ చెప్పవలసి రాగా, ఇండియాతో సరిహద్దు తగాదా ఫార్ములాలో దాంగ్ కైషేక్‌కు అమెరికా అండ మొదలైన వాటిలో సాకులకైవారు ప్రయత్నిస్తుండవచ్చు. బహిర్గతమైన శత్రువులను చూపుతూ జీవిత సమస్యలనుంచి ప్రజల మనస్సు మళ్ళించాలని ప్రయత్నిస్తూ కూడా ఉండవచ్చు

చైనా ప్రభుత్వాదినేతలకు తమ దేశం ఆహార పరిస్థితి తెలియదనుకోవటానికి ఆస్కారం లేదు ఒకవైపున తమ దేశంలో ప్రజలు తిండికి అలమటిస్తుంటె మరోవైపున పెకింగ్ పాలకులు తమ ప్రాబల్యం పెంచుకునే నిమిత్తం విదేశాలకు ఆహారధాన్యాలను సరఫరా చేస్తున్నారు

1961లో పెకింగ్ ప్రభుత్వం బర్మా నుంచి 371, 900 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దిగుమతి చేసుకొన్నది. అందులో 55వేల టన్నులు మాత్రం స్వదేశంలో ఉపయోగించుకొని మిగిలిన దంతా సింహళం క్యూబా దేశాలకు సరఫరా చేసినట్టు తెలుస్తున్నది మరికొంతధాన్యం ఆల్బేనియా తూర్పుజర్మనీలకు కూడా తరలించారట

మాస్కోతో తమకున్న సైద్ధాంతిక వివాదంలో తమను సమర్థించిన అల్బేనియాఅహారా వనరులు స్వదేశంలో ప్రజాపనిరాలకన్న ప్రధానమైనవని పెకింగ్ పాలక వర్గం భావిస్తుందనే విషయం నిస్సంశయం.

తామంచేచట్టించుకొని ప్రభుత్వం తమపై పరమబూనిన ప్రకృతి బారినుంచి బయటపడి అన్నార్తులై చైనా ప్రజలు హాంకాంగ్‌కు వస్తున్నారు కాని అక్కడి బ్రిటిష్ పాలకులకు కూడా వారిపై జాలి కలగలేదు. దరిలేని మూలవంటి వారికి తమ ప్రచారపూనాలలో ఉపయోగిస్తారనే ఉద్దేశ్యంతో ఎవరైనా ఆశ్రయమిస్తారు కాని ఆకలి బాధకు తాళలేక పారిపోయి వచ్చే వారి పట్ల జాలిఎవరి కుంటుంది? హాంకాంగ్ చుట్టూ బ్రిటిష్ పాలకులు ముళ్ళతీగలతో కంచెలను నేలకొల్పారు వచ్చినవారిని వచ్చినట్టు వెనక్కు తిప్పి పంపుతున్నారు. కాని బ్రిటిష్ పాలకులకు మరో సంశయం లేకపోలేదు చైనా ప్రభుత్వమే తమను ఇరకాటాన పెట్టేందుకై వేలాది మందిని ఈలా పంపుతూ ఉండవచ్చని అనుమానం కలిగి ఉండవచ్చు ఏది ఏమైనా ఇది కేవలం అనూనుషత్వమే ఆకలికి సిద్ధాంతాలకు అంతర్జాతీయ వైషమ్యాలకు సంబంధం లేదని గుర్తించటం అవసరం

ఇక పోతే పేకింగ్ పరిపాలకులు ఆహారాన్నికి స్వస్తి చెప్పి ప్రపంచ దేశాల సొయాన్ని కోరితే ఆహారం పంపటానికి నిరాకరించేటంతగా చైనీయులకు ఎవరూ దిగజారి పోరనే భావించ వచ్చు. కమ్యూనిస్టు చైనా పాసిస్టుచైనా అందరూ ఆకటికి దాసులేకదా?

"రాయసం"

వినాయకుడి వీణ

ఎట్టకేలకు గోవా అభ్యంగనస్నానం చేసుకున్నది. మిలిటరిచర్య ఆలస్యంతరం సుమారు అయిదుమాసాలుపాటు హాయిగా మణుగుణుపు అల్లుళ్ల వలె మన అతిథులుగా సుఖంగా విశ్రాంతి తీసుకున్న సుమారు అయిదువేలమంది పోర్చుగీసులూ, వారి కుటుంబాలు యీ మధ్యనే తమ పుట్టిల్లయిన పోర్చుగల్ వెళ్ళిపోవడంతో గోవా గుండెలమీద కుంపటి తీసివేసినట్లయింది. సుమారు నూటముప్పయి రోజులు వారుమన అతిథ్యంలో ఉన్నారు అతిథ్యం యివ్వడానికిగాను కేంద్ర ప్రభుత్వానికయిన ఖర్చు 70 లక్షల రూపాయలు

* * *

వాళ్ళలో కొందరికి తిరిగి వెళ్లడం యిష్టం లేదట సత్రంభోజనం మతం నిజమా అన్నట్టు యిక్కడే హాయిగా ఉంది వనీపాటా చేయక పోయినా ఇండియా ప్రభుత్వం వాళ్ళను పోషించింది తీరా పుట్టిల్లయిన పోర్చుగల్ వెళ్ళాక పెదవాన్న పాలజార్ వారి కెటువంటి స్వాగతమిస్తారో తెలియదు. తుదివరకూ పోరాడి ప్రాణాలర్పించకండా ఇండియా సైన్యాలకు లొంగి పోయినందుకు శిక్షిస్తాడేమోనని భయం. అంచేత ఇక్కడే ఉండిపోయి ఏవైనా వని పాటలు చేసుకుంటామని మన ప్రభుత్వాధికారులను అభ్యర్థించారు. వసతులలో ఉన్నారోగాని మన వాళ్లు సమ్మతించలేదు. సాధారణంగా శత్రువులకు ఔదార్యం చూపి చివరకు చేతులు కాల్చుకోవడంలో మన వాళ్ళది వస్తుమార్కు.

* * *

సుమారు అయిదువేలమందిని ప్రత్యేక విమానాలలో అంచలవారీగా కరాచీ పంపించారు. అదీరాత్రిపూట. తనపైనికులు మహాభినిష్క్రమణానికి ప్రచారం యివ్వవద్దని పగటిపూటకాక గుప్తంగా రాత్రిపూటవాళ్ళ తరలింపుఏర్పాటుచేయవలసిందనీ. నియంత సాలజార్ ఇండియా ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరాడట. అంచేత ఆప్రచారమే తతంగమంతా రాత్రిపూటే ఏర్పాటుచేశారు.

ఏమయితేనేం, ఒక శెడద వదలిపోయింది మన మిలిటరీ అధికారులు కార్యక్రమాన్నంతా అతి సమర్థంగా నటాటోపం లేకండా చకచకా నడిపించారు అయిదుమాసాలనుండి గోవాలో గురుతర బాధ్యతను నిర్వహిస్తున్న మేజర్ జనరల్ కాండెత్, అతని ఆధ్వర్యంలో పనిచేసే సైన్యం సాధించిన విజయాలను తలుచుకుంటేనే ఆశ్చర్యం వేస్తుంది మిలిటరీ క్రమశిక్షణయొక్క విశిష్టతలందులోనే ఉంది కాని ఆవిజయాలకు ప్రచారంరాదు వేలాదిమందినైనా నికుల పెవ్వరూ పూలదండలు వేయరు. కాని, ప్రత్యక్షంగా చూస్తున్న గోవన్లకు మాత్రం భారతసైన్యం ఎంతగా కష్టపడిందో ఎంత ఓర్మిచూపించిందో తెలిసే ఉండాలి.

* * *

గోవాలో తరువాతిరంగం మిలిటరీ ప్రభుత్వం వైదొలగి సివిల్ పరిపాలన ఏర్పడడం దానికి నాందిగా అన్నట్టు అప్పుడే మైసూర్ మహారాష్ట్రీ ప్రభుత్వాలుగోవాతమదంటేతమదనికీదులాడుకొంటున్నాయి గోవా మైసూరులో భాగం కావాలని శ్రీకంఠిగారుఅభిలాషకాదుకాదు మహారాష్ట్రలో చేరాలని మహారాష్ట్రీ మంత్రుల పట్టుదల. వాళ్ళ ధోరణులు చూస్తుంటే, జమీందారీ వారసత్వపు తగాయిదాల వలె ఉన్నాయి కాని, ఒకే యూనియన్‌కు

(మిగత 8 వ కాలంలో)

వ్యాఖ్యలు-విమర్శలు

చిన్నులున్న గ్రుడ్డిలోకం

"ఇంతవరకు అమలులో లేని ప్రాంతాలకు మద్య నిషేధాన్ని విస్తరించాలా? లేదా? అనే ప్రశ్న జాతీయమండలి స్థాయిలో చర్చింప దగింది, అసలు మద్య నిషేధాన్ని కొనసాగించటమా? రద్దు చెయ్యటమా? అనేది కాంగ్రెస్ ప్రధాన సిద్ధాంతాలకు సంబంధించినది"

ఇదీ పత్రికా విలేకరుల గోష్ఠిలో ముఖ్యమంత్రి ప్రసంగ సారాంశం. రాజకీయాల్లో చాకచక్యతనూ, పరిపాలనా విషయాల్లో యుక్తిని ప్రదర్శించటం శ్రీ సంజీవరెడ్డి ప్రత్యేకత. తాను మాట్లాడే పద్ధతి సాధ్యమైనంత వరకు తనమగాని, ప్రభుత్వాన్నిగాని చిక్కుల్లో, వివాదాల్లో, ఇరికించకుండా వుండేలా ఆయన జాగ్రత్త పడ్డారు అయితే సమయం వచ్చినప్పుడు విలు చూసుకొని తాము చెయ్యదల్చుకున్న దేగో నిశ్శబ్దంగా చేసి పూరుకుంటారు అవసరమైనప్పుడు మాత్రమే కాస్త కటువుగా వుంటే పదజాలం ప్రయోగిస్తారు.

అయితె శ్రీ సంజీవరెడ్డి పెన్నిధి ఎంత ముచ్చట గొలిపేదైనా మద్య నిషేధ వైఫల్యాన్ని ఆయన పరోక్షంగా నైనా అంగీకరించినట్టు దాచించింది కాదంటే కన్నులున్న గ్రుడ్డితనమనీ అనుకోవాల్సి వుంటుంది ఎటొచ్చీ ఇంత పెద్ద సమస్యలో బాధ్యతనంతా తాను మాయటాపి ఆయన విముఖుడనటం స్పష్టం.

పాటిల్ 'ప్రణయం'

"పిట్టల్ని చెట్టుల్ని కుడ ప్రేమించటం చేత కాని వాడివి నీవు పెళ్లాన్నేం ప్రేమించగలవయ్యా?" అని కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ ఎస్. కె పాటిల్ లోక్‌సభలో మొన్న ఒక సభ్యుణ్ణి ఎత్తి పొడిచారుట! "ఆ' ఏం జేస్తాం లెండి పెళ్లి పెటాకులు కాని వాళ్లం" అని మరొక సభ్యుడు అయినకు ప్రత్యుత్తర మిచ్చాడుట!

చాలా జాగుండి పరస ఇంతమాత్రం హాస్య సంభాషణలు లేకపోతే రాజకీయాలు మరీ 'బోర్' కొడ్తాయి.

ఆ మహానుభావుడు ముస్లీ గారు ఏ ముహూర్తాన ఎనమహోత్సవం ప్రారంభించారో గాని, చెట్లకు నాటటం, పిట్టల్ని పెంచటం ఒక తమాషా ఆచారంగా వస్తూ వుంది అంటే అంతే లాంఛనాలజాబితాలో వీటిని గూడా ప్రధాన స్థానం కేటాయించి ఉడిందన్న మాట! స్వతంత్ర భారత దేశంలో 'ప్రదర్శన' లెక్కువై 'పరిశమ' 'పట్టుదల' క్రమక్రమంగాపూజా పరోతున్నాయి వెళ్లు మీద ప్రేమలేని వాళ్ళు కనీం అదీ వున్నట్టు నటించకుండా గుడిలో మెల్గన్నట్టు తమ విశ్వరూపాన్ని పున్నదున్నట్టు బయట పెట్టుకొని వెళ్లాలు జాగ్రత్తగా మలుకోవాలి పెస్తారు కాని ఈ ఎలీ వృక్ష ప్రియులు మాత్రం మోలాకాల్లో అందె వేసిన తేనెటు ఒకవేళ వాళ్లు నిజంగా ఆ నోరు లేని జీవాల్ని ప్రేమించటమే మొదలెడ్తే వెళ్లాలూ పిల్లలూ అధోగతి పాలే!

నిష్ఫల విజయం

ఎం. ఎ పరీక్షలో తృతీయ శ్రేణి పొందటంకన్న అవమానకరం, నిష్ప్రయోజనకరం మరొకటి లేదనే భావం విద్యార్థి లోకంలో చిరకాలంగా వుంది. హయ్యర్ సెకండరీ స్కూల్స్ ధర్మమా అని ఈ మధ్య ఈ వర్గం వారి పరిస్థితి కొంత బాగుపడినప్పటికీ, ఇంకా వెనకటి జుగుప్స పోనే లేదు శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ ఈ వైరాగ్యాన్ని గమనించే తృతీయ శ్రేణిని రద్దు చెయ్యాలని కొంత కాలం క్రితం సూచించారు.

ఇప్పుడు మన రాష్ట్రంలోన విశ్వవిద్యాలయాలు శ్రీ దేశ్‌ముఖ్ సూచనకు తమ సమ్మతిని తెలిపాయి ఇందువల్ల విద్యా ప్రమాణాలు తగ్గిపోవని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ శ్రీ మౌలి హామీ యిచ్చారు

శ్రీ దేశ్‌ముఖ్ చేసిన మరొక సూచనను కూడా మన విశ్వవిద్యాలయాలు ఆమోదిస్తే ఇంతకు ముందే దురదృష్టవశాత్తు తృతీయ శ్రేణిలో పడిపోయి కుర్చున్నవారు తిరిగి పరీక్షకు గారోలై తమ అర్హతల్ని వృద్ధి చేసుకోవటానికి వీలవుతుంది. శ్రీ పంకజ్ శర్మ యూనివర్సిటీ వారు ఇటీవలి వరకు నిర్వహించిన ఎం. ఎ పరీక్షలు ఎం. ఎస్. సి పరీక్షల్లో పొందిన మార్కులు తలాంటి వారికి ఎంతో తోడపడతాయి.

జనవాణి

చెరకు ధర తగ్గింపు ఫలితాలు

ఆర్యా!

చెరకుధర తగ్గింపైన యీ నెల 2వ తేదీన లక్నోనుండి పిటిఐ విలేఖరి పంపిన వార్తను యీ నెల 9వ తేదీన ఎకనమిక్ టైమ్స్ పత్రికలో ప్రచురించిరి. యీ వార్త ఆధారంగా అఖిల భారత చక్కెర ఫ్యాక్టరీ మిల్లు టెనర్ల సంఘ కార్యదర్శి సదరు సంఘ సభ్యులకు ది 1-5-62వ తేదీనుండి చెరుకునకు 9% శాతంలోపు పంచదార దిగుబడికి తగ్గినప్పుడు టన్నుకు 500 రూపాయలకు మించకుండా ధరలో తగ్గించి యివ్వవలయునని ఆ దేశం పంపియున్నారు. యీ ఆదేశం నమసరించినిజాం షుగర్ ఫ్యాక్టరీ హెడ్డాఫీసు చీఫ్ యకౌంటెంట్‌గారు లోధన్ చక్కెర ఫ్యాక్టరీ మేనేజమెంటు వారికి 9% శాతంకు పంచదార దిగుబడికి తగ్గినప్పుడు పై తగ్గింపు ప్రకారం చెరుకు బిల్లులలో యీ నెల 1వ తేదీ నుండి తగ్గించాలని సర్క్యులర్ జారీ చేసినారు యీ విషయం యీ నెల 17వ తేదీన సి. యస్ యస్ గారు చెరుకు రైతులకు తెలియ జేసినారు ఇందువల్ల 5 లక్షల రూపాయల వరకు చెరుకు ఉత్పత్తి దారులు నష్టపోవుదురు చెరుకు రైతులు తీవ్రమైన ఆందోళన చెందుచున్నారు. సదరు మిల్లు ఉద్యోగ సంఘంలో సభ్యులుగా జేరిన జాబూజాపై చేతిలోనుండి గత నాలుగు సంవత్సరాల క్రితమే ప్రభుత్వం లోధన్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకొన్నది గనుక ప్రయివేటు మిల్లు యజమానుల సంఘ పుత్రత్వ ప్రభుత్వ రంగంలో నడిపే లోధన్ ఫ్యాక్టరీకి వర్తించ గూడదు ఎందుకంటే కోరికలో తేడా వుంటుందిగనుక వైగా యితర ఫ్యాక్టరీలకు లోధన్ ఫ్యాక్టరీకి వద్దతులలోకూడా తేడావుంది ఏమనగా సీఖన్ ముందు ప్రభుత్వం నిర్ణయించిన చెరుకు ధరపై చెరుకు పెంచే రైతులకే 1-8-0 స్టాంపుమీద యగ్రిమెంటు మేనేజీ మెంటువారు వ్రాయించుకొని కంట్రాక్ట్ చేసుకొని అప్పులు యిచ్చెదరు యీ యగ్రిమెంటు ప్రకారం కంట్రాక్ట్ చేసుకొన్న రైతు తనచెరుకు పరియాలోని పూర్తి చెరుకు వంటను ఫ్యాక్టరీకే సప్లయి చేయవలసియున్నది. యగ్రిమెంటు ప్రకారం మధ్యలో చెరుకు ధర తగ్గించుటకు వీలులేదు కాబట్టి చెరుకుధర తగ్గించాలని పంపిన వుత్త్వర రద్దు చేయించ వలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇట్లు

వేమూరి బాలయ్యశార్యదర్శి

లోధన్ కాలూకా రైతుసంఘం

నిరుద్యోగులుగా ఉన్న హిందీ పండితులు

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్‌లో హిందీ పండితుల కొరత తీర్చుటకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రత్యేకముగా ప్రభుత్వ బి.ఇ.డి. కళాశాలలో హిందీ పండిత్ ట్రైనింగు సర్టిఫికెట్ కోర్సు నడుపుచున్నది. ఈ ట్రేనింగులో అభ్యాసకులనే గాక ప్రయివేటు అభ్యర్థులను గూడ నెలకు 40 ఇచ్చి ట్రేనింగు ఇచ్చుచున్నది.

చాలా మంది ప్రయివేటు కాండిడేట్సులు పండిత్ ట్రేనింగు అయినార

ఎగుమతులను ప్రోత్సహించడానికి చర్యలు—మనుభాయ్‌షా వివరణ

న్యూఢిల్లీ మే 25

ఎగుమతుల్ని ఎక్కువ చెయ్యటానికి కేంద్ర ప్రభుత్వం తీసుకోదల్చిన ముఖ్య చర్యలలో ఎక్సయిజ్ లోనస్ లాంటి అనేక నూతన ఆర్థిక పథకాల్ని ప్రవేశపెట్టటం ఒకటి గుంది ఈ లోనస్ ఎగుమతులకు సంబంధించి వుంటుంది.

లోక్ సభలో నిన్న శ్రీ ఎ పైగల్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అంతర్జాతీయ వాణిజ్య శాఖా మంత్రి శ్రీ మనూభాయ్‌షా ఈ సమాచారం అంద జేశారు ఎగుమతి దార్లకు ఆదాయపు పన్ను మినహాయింపు ఎగుమతి సరుకుల్ని ఉత్పత్తి చేసే పరిశ్రమలకు విదేశమారక ద్రవ్యాన్ని కేటాయించటంలో ప్రాధాన్యత అత్యధిక సంఖ్యలో ఎగుమతి కేంద్రాల్ని అంతర్జాతీయ వాణిజ్య సంస్థల్ని ఇతోధికంగా ప్రోత్సహించటం ఎగుమతి దార్లకు ధారాళంగా ఋణసౌకర్యాల్ని కలిగించటం-వగైరా చర్యలు కూడా ప్రభుత్వం తీసుకొంటుందని శ్రీషా తెలియ జేశారు ఎగుమతి చెయ్యదగ్గ పరిశ్రమల్ని శీఘ్రగతి" ఆధునిక కరణ చెయ్యటానికి కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలసు కుంటున్నది

యంత్ర సామగ్రిని దిగుమతి చేసుకోటానికీ, కర్మాగారాన్ని ఆధునిక కరణ మొలర్చ టానికీ పరిశ్రమ స్వభావాన్ని బట్టి నూటికి 10 నుంచి 20 పాళ్ళ వరకు అదనేకరించిన విదేశ మారక ద్రవ్యంలో కొంత భాగాన్ని తప్పని సరిగా ఎగుమతి దార్లు ఎగుమతి సరుకుల ఉత్పత్తి దారులూ వినియోగిస్తారు (పి టి ఐ.)

సైయిన్ లెస్ స్టీలు సరుకుల ఎగుమతి

—*—

పన్నుమదరా సౌకర్యం

న్యూఢిల్లీ 25

స్టెయిన్ లెస్ స్టీలులో తయారుచేసిన వస్తువులలో ఉపయోగించిన సరుకులపై చెల్లించిన కస్టమ్సు కేంద్ర ఎక్సైజు పన్నులు ముదరా ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిర్ణయించి మెట్రికు టన్నుకు రు 16000 ముదరా ఇవ్వడానికి అంగీకరించిందని ఆమేరకు ప్రభుత్వం ముసాయిదా ప్రకటన జారీ చేశారని 1962 మే 24లోగా ఆ ప్రతిపాదనకు వచ్చిన అభ్యంతరాలు సూచనలు కేంద్రప్రభుత్వం పరిశీలించగలదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వారపత్రికా ప్రకటనలో తెలియజేశారు (పి టి ఐ)

కేరళ మంత్రివర్గంలో విభేదాలు

—*—

ప్రయివేటు పాఠశాలల సమస్యపై

త్రివేండ్రం మే 25

ప్రయివేటు రంగంలో లోయర్ ప్రైయిమరీ పాఠశాలల సమస్యపై కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంథాను పిళ్ళై (ప్ర సో)నూ మంత్రివర్గానికీ మధ్య పొడచూపిన విభేదాలు ఇంకా పరిష్కృతంకాలేనట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది

రెండుగంటలపాటు నేడు జరిగిన మంత్రివర్గ సమావేశానంతరం హోం మంత్రి శ్రీ పి టి చాకో పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఈ సమస్యపై చర్చించినప్పటికి ఒక నిర్ణయానికి రాలేక పోవడం జరినదన్నారు

మంత్రివర్గ సమావేశంలో ఈ సమస్యపై చర్చ జరగడం ఇది ఐదవసారి. (పి. టి ఐ)

భారతదేశానికి సోవియట్ విద్యుత్ యంత్రాలు

లెనిన్‌గ్రాడ్ మే 25

60 000 కిలో వాట్ హైడ్రోజనరేటర్‌కు బ్లూ ప్రింట్లు 120 000 కిలో వాట్ హైడ్రోజనరేటర్‌కు టెక్నికల్ డిజైన్లూ లెనిన్‌గ్రాడ్‌లోని "ఎలక్ట్రోసిలా" యంత్రాగారంచేతతయారు చేయ జాయి భారతదేశంలోని మోర్జుర్ టనర్. భాక్రానంగల్ విద్యుత్ కేంద్రాలకు యీ యంత్రాలు సరఫరా చేయబడ్డాయి

మరొక లెనిన్‌గ్రాడ్ యంత్రాగారం "ఎలక్ట్రో ఎపరట్" భారతదేశానికి హైటెన్షన్ యంత్రపరికరాలనుతయారు చేస్తున్నది.

భారత దేశంలో సోవియట్ బాలసంఘం 40వ వార్షికోత్సవం

కొత్తఢిల్లీ, మే 25

ఈ నెల 19వ తేదీన తిరువాన్కూర్ భవనంలో, భారత దేశంలోని సోవియట్ రాయిబార బాల్యాలయం సాంస్కృతిక శాఖ "పయోనీర్యాన" ఒక విధమైన సోవియట్ భారత బాలల రిసప్షన్‌ను ప్రదర్శించి తేసింది. సోవియట్ భారత బాలలు పాటలు పాడారు నృత్యాలు చేశారు తమ యిష్టం వచ్చినట్లు ఆడుకొన్నారు

వి ఐ లెనిన్ పేరిట స్థాపింపబడిన సోవియట్ బాలసంఘం 40 వ వార్షికోత్సవం సందర్భంగా యిది జరిగింది 1922 మే 19 వ తేదీన 52 మంది సభ్యులతో ప్రారంభమయిన సోవియట్ బాలసంఘానికి 40 సంవత్సరాలు నిండాయి ప్రతి వన్నెండవ లేదా పద మూడవ సోవియట్ పౌరుడు సభ్యుడుగా గల యీ సంఘం అనేక విజయాలను సాధించింది అందువల్ల సోవియట్ దేశ సుప్రీమ్ సోవియట్ మే 17 వ తేదీన సోవియట్ బాలసంఘానికి ఆరర్ ఆఫ్ లెనిన్ బిరుదాన్ని ప్రసాదిస్తూ ఒక ప్రత్యేక డిక్రీని చేసింది.

ఢిల్లీలోని సోవియట్ బాల సంఘ సభ్యుల కవాతులో కార్యక్రమం ప్రారంభ మయింది స్థానిక సోవియట్ బాల సంఘ నాయకురాలు వైస్వార్య బత్సే వామాట్లాడుతూ ఉత్సవాల్లో పాల్గొన్నదుకు భారతీయ బాలలకుకృతజ్ఞతను తెలిపింది సోవియట్ బాల సంఘం చరిత్రను తెలియ జేసింది సోవియట్ బాలలు తమ దేశం యొక్క సప్తవర్ష ప్రణాళిక అనుకుకు యేవిధంగా దోహదం చేస్తున్నారో వివరించింది.

అటు తర్వాత సోవియట్ భారత బాలలు కలిసి ఆడుకొన్నారు సోవియట్ బాలలు మెయి బాల సంఘ సభ్యులం అన్నపాటనూ అటు తర్వాత భారతీయ బాలలు జై జై హిందుస్తాన్ అన్న పాటనూ పాడారు దాని తర్వాత చలన చిత్ర ప్రదర్శనజరిగింది.

కృశ్చేవ్ ప్రసంగంపట్ల లావోస్ నాయకుని హర్షం

మాస్కో, మే 25

లావోస్ చాలా ఉదిక పరిస్థితిలో కాలాన్ని గడుపుతున్నది. అన్నారు లావోస్ శాంతి తటస్థత జాతీయైక్యతల చర్యా సంఘం అధ్యక్షుడు ప్రేంగ్ ఫాంగ్ సవాన్, ప్రవ్దా విలేకరితో మాట్లాడుతూ

"అమెరికన్ సాయుధ బలాల మూలంగా దేశానికి ప్రమాదం యేర్పడుతున్న మూలంగా యావత్తు ప్రజలు ఆగ్రహ పూరితు లవుతున్నారు. పౌనోల్ నోసవాన్ మురాని ఒప్పుకున్న అమెరికన్ దురక్రమణవర్గాలు చేస్తున్న కుతంత్రాలకు మా ప్రజలు దేశంలోని దేశభక్త పరిపూరితశక్తులను మరింతగా ఐక్యపరుట యద్వారా సమాధానం యిచ్చారు అన్నారాయన.

అవసరంలో ఆదుకొన్న వాడే నిజమైన మిత్రుడు ఈవిషయంలో క్యూబాలో కృశ్చేవ్ చేసిన ప్రసంగంలో వెల్లడవుతుంది అందువల్లనే మేము సోవియట్ దేశంపట్ల కృతజ్ఞులమై ఉంటున్నాము

జాతీయ ప్రయోగ కేంద్రాలకు విస్తృత పరిశోధనా పథకాలు

వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, మే 24

పరిశోధనా ఫలితాలు వాణిజ్య రీత్యా లాభసాటిగా వినియోగమయ్యేట్లుగా పరిశోధనలను అభివృద్ధి చేయడమే భారత దేశంలోని జాతీయ ప్రయోగ కేంద్రాల ప్రధాన లక్ష్యం. 1961-62వ సంవత్సరంలో సమూనా ప్రాజెక్టుల ద్వారా అనేక కొత్త ప్రక్రియలను పరిశీలించి వాణిజ్య దృష్ట్యా వాటి ప్రయోజనాలను కూడ పరిశీలించడం జరిగింది కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ యీవాళ లోక్‌సభకు సమర్పించిన నివేదికలో తెలియ జేశారు

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశ పారిశ్రామిక పురోభివృద్ధి అవసరాలను తీర్చడానికి వీలుగా వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి సాధించిన విజయాలను సుసంఘటిత పరచడం పరిశోధనా కార్యక్రమాలను విస్తృత పరచడానికి ఎక్కువ ప్రాధాన్యం యిస్తుంది కేంద్ర భూభౌతిక శాస్త్ర వ్యవహారాల సంస్థను కూడ తీసుకోకుండా ఈ మండలి క్రింద గల జాతీయ ప్రయోగ కేంద్రాలు సంస్థల సంఖ్య 27కు పెరిగింది ఉత్పత్తిశాస్త్రం జాతీయ శాస్త్రాలలో పరిశోధనలకు గానుఒక ప్రత్యేక యూనిట్ 1961నవంబరులో కలకత్తాలో ప్రొఫెసర్ జె వి. యస్. హాల్డేన్ ఆధ్వర్యం క్రింద నెలకొల్పబడింది బెంగుళూరులోని విశ్వేశ్వరయ్యా పారిశ్రామిక సాంకేతిక మ్యూజియంను కూడ తీసుకోడానికి ఈ మండలి నిర్ణయించింది

మరికొన్ని సహకార పరిశోధనా సంస్థలను ప్రోత్సహించడానికి అనేక చర్యలు తీసుకున్నారు. తేయాకు పరిశోధనలకు ఒక సహకార పరిశోధనా సంఘాన్ని మోటారుకారు పరిశ్రమకు ఒక సహకార సంఘాన్ని నెలకొల్పే విషయం పరిశీలనలో వుంది ఉన్ని పరిశోధనా సహకార సంఘం నెనకొల్పే విషయంలో ఆ పరిశ్రమ ప్రతినిధులతో చర్చలు జరిపారు

ఉత్పత్తికి సంబంధించిన అరవై ఆరు కొత్త పద్ధతుల పరిశ్రమలకు కవులుకు యివ్వబడ్డాయి. వాణిజ్య రీత్యా వినియోగానికి 15 సిద్ధంగా వున్నాయి. కొన్ని ప్రయోగ క్రింద్రాలలో ఆ పద్ధతులు ప్రదర్శన పూర్వకంగా నిరూపించబడ్డాయి కొన్ని ప్రయోగ కేంద్రాలలో పారిశ్రామిక సిబ్బంది కోసం ప్రత్యేక విషయాలలో ప్రత్యేకశిక్షణలు నిర్వహించబడ్డాయి. జాతీయ ప్రయోగ కేంద్రాలు పరిశ్రమలమధ్య సాంకేతిక సిబ్బంది వినియోగానికికూడా అంకురార్పణజరిగింది పరిశ్రమలకోర్కెపైకొన్ని ప్రాజెక్టు నివేదికలు తయారు చేశారు

పరిశోధనా ప్రాజెక్టులు

ప్రభుత్వశాఖలు పరిశ్రమల ఆర్థిక సహాయంతో 80 పరిశోధనా ప్రాజెక్టులు 11 జాతీయ ప్రయోగ కేంద్రాలలో పరిశీలనలో వున్నాయి సమీక్షా సంవత్సరంలో సుమారు 100 కేంద్రాలలో 450 పరిశోధనా పథకాలు అమలులో వున్నాయి. వివిధ జాతీయ ప్రయోగ కేంద్రాలలోనూ, విశ్వవిద్యాలయాలలోను పరిశోధనా సంస్థలలోనూ అడ్హాక్ పద్ధతిపై 641 పరిశోధనా పెల్లోషిప్పులు యివ్వబడ్డాయి వివిధ రాష్ట్రాలలోనూ లభించే ముడి సరుకుల నుంచి ఫౌండ్రీలకు పనికి వచ్చే వివిధ రకాల దుక్కు ఇనుము తయారీకి శెంషేద్‌పూర్ లోని జాతీయ ఖనిజ ప్రయోగ కేంద్రంలో పరిశోధనలు జరుగుతున్నాయి

ఆంధ్రప్రదేశ్‌లో దుక్క ఇనుము ఫ్యాక్టరీ స్థాపనకు అట్టి ముడిపదార్థాల లభ్యాలభ్యాలను గురించి పరిశీలనలు జరుపుతున్నారు

హైదరాబాదులోని ప్రాంతీయ పరిశోధనా కేంద్రంలో జరిపిన పరిశోధనల ఫలితంగా కోల్ సైటులో దుక్కఇనుము ఫ్యాక్టరీ స్థాపించ వచ్చని తేలింది ఈ పరిశీలన మేరకు కొత్తగూడెంలో రోజుకు 400 టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

ఇళ్లలో పొగరాని బొగ్గు వాడకం విషయంలో దియల్ గోరాలోని కేంద్ర ఇంధన పరిశోధనా సంస్థలో పరిశీలనలు జరిగాయి

చేపటా కర్రిపెండలం లేదా బంగాళాదుంపలలో నెలల గుజ్జును తయారుచేసే విధానాన్ని మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక విజ్ఞాన పరిశోధనా సంస్థ రూపొందించినదని యీ నివేదికలో వుంది కర్రెట్టను తినేటప్పుడు యీ గుజ్జును నలుదుకోవచ్చును. ఎరిగే పిల్లలకు పనికివచ్చే కర్రిపెండలం తినుబండారాల్ని కూడా యీ సంస్థ తయారు చేసింది. అందులో మాంసకృత్తులూ, కాల్షియమూ విటమినులూ పుష్కలంగా ఉంటాయి

రాజస్థాన్ ఖనిజాలలో భారీఎత్తున లభించే జిప్సంనుంచి ఉప్పుమళ్ళ నుంచి శస్త్ర చికిత్సకు పనికివచ్చే పూత పదార్థాన్ని భావనగర్ లోని కేంద్ర ఉప్పు సంస్థ ప్రధాన రసాయనాల పరిశోధనాసంస్థ తయారు చేసింది. అన్ని కాలాలలోనూ ఎక్కువభారం లేని శకటాలు వ్యయం తగ్గించడానికి వీలైన చవుకరోడ్డురిక్షాలు పద్ధతిని న్యూఢిల్లీలోని కేంద్ర రోడ్డు నిర్మాణ పరిశోధనా సంస్థ రూపొందించింది భారత దేశంలో ఆయిదు రాష్ట్రాలలో యిట్టి రోడ్లు నిర్మించారు ఇది సంతృప్తి కరంగా వున్నట్లు తెలుస్తోంది.

దాదాపు 1800 వనమూలికలతో ఉద్యానాన్ని జమ్మూలోని ప్రాంతీయ పరిశోధనాలయం యేర్పాటుచేసింది.

శాస్త్ర పరిశోధనలను పెంపొందించేందుకు విదేశ సంస్థలు కూడా సహాయం చేస్తున్నాయి. పూనాలోని జాతీయ రసాయనిక పరిశోధనాలయం సాధన సామగ్రిని కరిదు చేసెందుకు రాక్ ఫెల్లా ఫౌండేషన్ సంస్థ 80 వేల డాలర్లు మంజూరుచేసింది. డెహ్రాడూన్‌లోని భారత పెట్రోలియం సంస్థకు సాంకేతిక సహాయం అందజేయడానికి ఫ్రెంచి పెట్రోలియం సంస్థ అంగీకరించింది.

విదేశాలకు భారతదేశం చేస్తూన్న సహాయంకూడా విస్తృతమయింది కళలావంటి వ్యాధులనుగురించిదర్యాప్తు జరపడంలో కలకత్తాలోని జీవరసాయన భారత సంస్థ హాంగ్ కాంగ్, ఫిలిప్పైన్స్ మొదలైన దేశాల వ్రణారోగ్యశాఖాధికారులకు సహకారం అందచేసింది. అలాగే లక్నోలోని జాతీయ వృక్షశాస్త్రాధ్యయనం బెంగళూరులోని జాతీయ వైమానిక శాస్త్ర పరిశోధనాలయం కూడా విదేశ శాస్త్ర సంస్థలకు సహకారం అందచేశాయి

బట్టల వర్తకుని గృహంలో దొంగతనం

—*—

విజయవాడలో సంఘటన

విజయవాడ, మే 25

గొల్లపూడి ప్రాంతంలో నివశిస్తున్న బట్టల వర్తకులు శ్రీ సి భాస్కరరావు యింట్లో దొంగలుపడి యిరవై ఒక్క వేల రూపాయిల నగలు నాలుగువేల రూపాయలు విలువగల వోడము దోచుకున్నట్టు తెలుస్తోంది క్రిందటి సోమవారం యీ సంఘటన జరిగింది ఇంటి కిటికీ పూచలు వూడ తీసి దొంగలు లోపల ప్రవేశించినట్టు తెలుస్తోంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు (స్వ వి)

నిరవధిక సమ్మెకు కలకత్తా వైద్యకళాశాల విద్యార్థుల నిర్ణయం

—*—

పరీక్షల రద్దు ఉత్తరువులు వైస్‌ఛ్యాన్సలర్ ఉపసంహరించుకోవాలని డిమాండ్

కలకత్తా మే 25

మొదటిసంవత్సరం చివరిసంవత్సరం యం. బి బి యస్ పరీక్షలను రద్దు చేస్తూ కలకత్తా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు జారీచేసిన ఉత్తరువులు ఉపసంహరింపబడేవరకు నిరవధికంగా సమ్మెను కొనసాగించాలని పశ్చిమ బెంగాల్ లోని ఏ వైద్యకళాశాలల విద్యార్థులు నిర్ణయించారు

ఎమర్జెన్సీ లేబర్ రూమ్ మెడికల్ సర్వీసెస్ సిబ్బంది మాత్రం ఈ సమ్మె నుండి నియమించబడ్డారు

తరగతులు అల్యంగా ప్రారంభమవటంవలన కోర్సు పూర్తికాలేదనీ అందువలన ఈనెల 28 వ తేదీనుండి జరుగనున్న పరీక్షలు మరొకతేదీకి వాయిదా వేయాలని కోరుతూ ఈ నెల 22వ తేదీన వైద్యకళాశాలల విద్యార్థులు ఉపాధ్యక్షుని కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు

అత్యవసర పరిస్థితుల దృష్ట్యా పరీక్షలు రద్దుచేయబడనట్టు ఉపాధ్యక్షుడు నిన్న ఉత్తరువులను జారీచేశారు

పోలీసువారి చార్జీ బాష్పవాయు ప్రయోగానికి నిరసిస్తు నిన్న సమ్మె జరిగింది ఐనకురు వైద్యకళాశాల విద్యార్థులుసేవకోసుండిసమ్మెలోపాల్గొంటారు

గాయపడిన విద్యార్థులు పరీక్షలలో కూర్చొనే అవకాశం కల్పించేందుకు యం బి బి. యస్. మొదటిసంవత్సరం చివరసంవత్సరం పరీక్షలకు అనుకూలమైన తేదీలు నిర్ణయించబడాలని కోరుతూ ఈరోజు జరిగిన సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించబడిందనీ, సమావేశానికి అధ్యక్షత వహించిన వైద్యకళాశాల విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ శశిర్ మజుందార్ పి.టి.ఐ. విలేఖరికి తెలియ జేశారు.

నిన్న అరెస్టుచేయబడినతరువాత తమ స్వంతపూచీమీద విడుదలైన విద్యార్థులపై ఉన్న కేసులన్నిటిని వెంటనే ఉపసంహరించు కోవాలని కూడా ఈ తీర్మానంలో కోరటం జరిగింది

నేషనల్ టోబాకోకంపెనీ మజ్దూర్ ఫెడరేషన్

—*—

కార్య నిర్వాహక వర్గ ఎన్నిక

రాజమండ్రి మే 25

ఆంధ్రప్రదేశ్ నేషనల్ టొబాకో కంపెనీ మజ్దూర్ ఫెడరేషన్ సాధారణ సమావేశం యీ నెల 20 తేదీన శ్రీ వి. వి. సుబ్బారావు అధి పత్యమున జరిగింది

ఒంగోలు చిలకలూరిపేట, గుంటూరు, దొమ్మేరు రాజమండ్రి విక్కవోలు విజయ వాడలనుండి ప్రతినిధులు వచ్చారు.

యూనియన్‌లను బలపరచు కోవలసిందనీ, గుంటూరు మంగళగిరి, చిలకలూరు పేటలలో యూనియన్ నాయకులకు ప్రజలకు మధ్య జరిగిన సంఘటన లాంటివి జరుగకుండా చూచుకోవలసిందని అధ్యక్షులు శ్రీ సుబ్బారావు చెప్పారు

సాధారణ సమావేశంలో శ్రీయుతులు వి వి సుబ్బారావు ఫెడరేషన్ అధ్యక్షులు టి. ఎ శర్మ కలగర రామారావు, ఉపాధ్యక్షులు వి. వెంకటస్వామి కార్యదర్శి పదిహెనుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు ఒంగోలు చిలకలూరిపేట విక్కవోలు దొమ్మేరు గుంటూరు విజయవాడ మంగళగిరినుంచి యిద్దరిదరి చొప్పున ఆడుసుమిల్లు నుండి ఒకరు కార్యవర్గ సభ్యుల్లోగిలరు

థాయ్‌లెండ్‌కు బ్రిటిష్ యుద్ధ విమానాల రాక

బాంకాక్, మే 26

బ్రిటిష్ విమాన దళానికి చెందిన నాలుగు జెట్ ఫైటర్లు, ఒక బాంబర్ విమానం నేటి ఉదయం బాంకాక్ పైనిక విమానాశ్రయానికి చేరుకున్నవి. (యూపీఐ)

ఆంధ్రయూనివర్శిటీ బి. ఎ. పరీక్ష ఫలితాలు

B. A. (Old Regulations)

Part I English

FIRST CLASS Nil
SECOND CLASS 3094 3576 3819 3941 3942 4090 and 4222
THIRD CLASS 2801 09 13 14 16 29 30 32 33 36 39 44 53 62 63 66 68
2929 30 32 34 35 41 46 47 91 94 95 98.
3007 08 09 10 11 14 25 26 46 47 57 58 59 62 85 92 96
3102 04 06 08 11 27 44 50 52 53 68 86 87 90 91 92
3209 11 12 14 15 18 67 89 91 92 93 94 95 97 98 99
3300 01 02 03 04 09 12 13 18 20 26 30 31 32 36 37 39 42 44 45 47 49 50 51 52 54 56
3407 08 09 16 17 19 50 53 56 58 68 75 77 78 79 80 92 95 96
3511 12 15 47 49 53 54 55 56 57 58 59 60 61 63 66 68 72 74 75 77 78 80 83 85 88 89 90 91 96 98
3631 55 83 90 93 94 95 96 98
3700 03 05 08 10 12 13 20 21 23 27 28 60 61 73 75 87 97 98
3820 22 23 24 25 26 28 30 31 33 36 37 39 40 41 42 43 46 47 63 68 78 84 86 88
3916 25 28 30 32 33 34 39 43 44 46 48 53 79 86 87 89
4014 15 16 17 20 21 22 23 27 30 31 49 54 62 76 82 84 85 87 88
4130 31 52 56 57 58 59 61
4201 08 10 12 13 15 16 17 18 19 23 32 33 41 48 50 51 53 56 57 59 61 62 65 67 69 71 74 85
4307 10 17 18 20 21 27 23 29 70 71 80 82 83 84 85 86 88 89 96 98
4401 04 05 06 07 09 13 15 16 20 22 23 26 27 33 34 35 38 43 44 45 92 94
4510 16 17 18 19 22 26 29 36 38 41 and 48
The results of the candidates with Register numbers 3036 3217 3602 3885 4153 4211 and 4432-A will be announced later
The results of the candidates with register numbers 3469 4399 and 4514 are withheld

Part II-A-Second Language

FIRST CLASS 3092 3279 4023 4041 4157 4220 and 4510
SECOND CLASS 2873 2977 2991 3030 47 57 59 85 94 96 3287 3304 59 83 87 3414 3769 3814 53 64 3966 70 73 4011 46 54 55 73 99 4219 4317 21 79 89 and 4508
THIRD CLASS 2801 09 29 30 46 47 50 53 54 59 60 61 72 74 92 93 95
2904 05 06 31 32 34 50 53 55 56 58 94
3029 33 35 37 46 60 65 91 93
3117 26 27 42 44 62 63 86 87 88 89 90
3209 10 11 13 14 15 20 21 67 68 81 88 89 90 91 92 93 94 95 97 98
3300 01 03 05 07 57 58 60 61 65 66 67 68 70 71 74 75 77 78 79 81 82 84 85 86 90 91
3407 16 50 61 68 75 80 92
3511 17 41 42 52 52-A 53 55 57 58 59 60 61
3601 02 04 05 06 07 08 10 11 12 15 31 55 59 83 90 93 94 95 96 97 98
3700 31 32 34 35 37 38 39 43 46 48 80 81 82 83 87 96 97
3819 20 50 51 52 54 55 65 66 67 78 84
3916 22 25 26 27 28 29 30 32 33 59 60 61 62 63 64 67 69 71 72 79 85 86
4014 15 16 17 18 19 20 21 40 42 43 43-A 44 47 49 62 93 94 95 96 97 98
4111 30 31 52 56 96 99
4208 10 12 13 14 15 16 17 18 20 21 75 83 84 85 86 88 89 92 93
4308 20 22 23 31 33 35 70 72 80 83 84 85 86 87 88 91 92 94 95 96 98
4400 01 02 03 04 05 06 07 08 10 11 13 14 16 46 47 49 50 51 52 54 55 57 58 59 64 65 69 72 76 77 87 92 93 94 96 97
4512 15 17 18 19 20 23 25 26 27 28 29 56 57 58 59 and 60
The results of the candidates with Register numbers 2952 3771 3885 3917 4211 4448 and 4475-A will be announced later
The results of the candidates with register numbers 4045 4399 4475 and 4514 are withheld

Part III-Optional Groups

GROUP (i) MATHEMATICS
FIRST CLASS Nil
SECOND CLASS 3756 only
THIRD CLASS 2804 06 80 81 84 85 87

24 గంటలలో జిల్లా కాంగ్రెస్ ఆఫీసు ఖాళీ!

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాదు, మే 25

గత ఆరు సంవత్సరముల క్రితము స్టేషన్‌రోడ్డుపై కట్టబడిన నూతన భవనంలో కొన్ని రోజులకని తీసుకుని దానిని ఖాళీచేయమని యెన్నిమార్లు మొరపెట్టుకున్నా వినకుండా, జిల్లా కాంగ్రెసు నాయకులు దానిలో జిల్లా కాంగ్రెసు ఆఫీసును పెట్టివుంచి, ఇప్పటి వరకు ఒక్క చిన్నా న యా పైసా కూడా యివ్వకుండా వుండినారు యీ బంగళా యజమానియైన ముస్లిం కాంగ్రెసు నాయకుల జబర్దస్తీని, అన్యాయాన్ని గురించి కాంగ్రెసు అగ్రనాయకులకు విన్నవించుకోగా, నిజామాబాదు కాంగ్రెసు నాయకులు యీ చర్యను ఖండించుమా వెంటనే బంగళా ఖాళీచేయవలెనని ఘాటైన ఆదేశంపై నుండి చేరగానే, 24 గం॥ ల లోపలనే ఆఫీసు బోర్డులన్ని పీకివేసి, బంగళా ఖాళీచేసి, యింటి యజమానికి అప్పచెప్పారు.

పంచాయతీరాజ్ డిప్యూటీ కమీషనర్ పర్యటన

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాదు మే 25

పంచాయతీరాజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీ హోయిమ్ అలీఖాన్ గారు యీ నెల 17 నుండి 21 వరకు జిల్లాలు పర్యటించి పంచాయితీ సమితీ యక్స్‌టెన్షన్ అధికారుల సమావేశాలలో పాల్గొని వారికి చేయవలసిన పనుల గురించి ఆదేశాలిచ్చారు వీరిపర్యటనలో నిజామాబాదు జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ యిబ్రాహీం అలీఖాన్ గారు [illegible]

Old Regulations

Part I-English

FIRST CLASS Nil
SECOND CLASS 144 only
THIRD CLASS 15 125 146 147 159 161 202 206 234 238 and 251

PART II—HINDI

FIRST CLASS Nil
SECOND CLASS 1 53 and 161
THIRD CLASS 16 54 95 125 145 162 163 204 205 207 234 236 237 and 239

PART III

FIRST CLASS Nil
SECOND CLASS 244 only
THIRD CLASS 3 11 21 38 53 57 58 59 64 98 100 101 125 128 149 151 238 240 and 243.

PASSED IN PART III-A

5 23 37 41 42 62 65 68 97 99 122 129 131 132 133 148 152 156 161 163 170 172 175 178 179 181 212 214 and 216

PASSED IN PART III-B

7 10 13 14 15 25 26 31 34 44 45 47 84 90 91
102 107 108 109 111 112 113 114 116 117 119 134 135 137 141 157 158 182 183 185 187 192 194 196
208 217 219 220 223 226 228 231 232 233 242 and 249

B. Sc. (Old Regulations)

Part I-English

83 only

Part II-A-Main Subjects

FIRST CLASS Nil
SECOND CLASS 63 and 107
THIRD CLASS 6 24 40 59 64 65 66 69 75 82
100 101 103 105 153 157 162 168 171 and 180

Part II-B-Subsidiary Subjects

FIRST CLASS 66
SECOND CLASS 63 107
THIRD CLASS 1 17 20 23 28 31 32 35 37 43 44 54 97 98 99
104 119 121 122 123 136 140 152 153 155 159 160 166 177 179 and 180
The results of the candidates with register numbers 56 80 90 95 134 135 173 [illegible] 174 [illegible] be announced

3041.
3122 23 71 77.
3396 99.
3403 05 67 85 87
3619 36 37 39 42
3752 53 84
3875
4128 and 4483

GROUP (ii-A) PHYSICS (Main) MATHEMATICS OR CHEMISTRY (Subsidiaries)

FIRST CLASS Nil
SECOND CLASS Nil
THIRD CLASS 3183 only

GROUP (ii-B) CHEMISTRY (Main) AND PHYSICS (Subsidiary)

FIRST CLASS Nil
SECOND CLASS Nil
THIRD CLASS Nil

GROUP (iii-A) PHILOSOPHY

FIRST CLASS Nil
SECOND CLASS 4305 only
THIRD CLASS Nil
The result of the candidate with Register number 3184 will be announced later

GROUP (iii-B) PHILOSOPHY

FIRST CLASS Nil
SECOND CLASS Nil
THIRD CLASS 4306 only

GROUP (iv) HISTORY AND ECONOMICS-HISTORY (Main)

FIRST CLASS Nil
SECOND CLASS 3498 only
THIRD CLASS 2809 11 94 95 96.
3045 47 52 54 55
3127 28 30 94 96 97.
3201 03 05 07
3408 11 12 68 70 92 99
3504 05 07
3646 47 48 52 54
3757 58 59 88 89 94 95.
3858 59 78 79
3981 82 83 84
4054 55 60 61
4130 31 32 36 37 38 39 40 43 45 46 49
4313 15 16
4489 and 90
The result of the candidate with Register number 3469 is withheld.

GROUP (v) HISTORY AND ECONOMICS-ECONOMICS (Main)

FIRST CLASS Nil
SECOND CLASS 2977 3057 3221 3679 4009 4154 4317 and 4347
THIRD CLASS 2816 17 19 21 23 24 26 53 54 55 56
2904 19 20 22 23 24 27 79 83
3058 59 60 62 65 66 67 70 72 73 75 76 80 81
3138 39 40 41
3225 28 31 38 43 44 46 51 58 60 64
3416 19 21 22 25 32
3514 15 21 26 31 32 35 36 37 39
3623 55 57 60 65 69 71 72 73 74 75 77 80 81 82
3761 63 64 66 97
3801 02 04 06 07 08 10 11 84 86 93 94 95 97 98
3901 02 04 05 06 09 10 11 12 85 87 90 92 94 95 96 97 98 99
4000 02 04 06 07 08 10 66 67 68 70
4106 08 52 56 57 59 66 71 72 73 74 77 80 81 84 85 86 87 87-A 89 91 93 94
4318 20 21 31 33 35 37 39 39-A 43 45 46 50 51 52 53 54 55 56 57 58 61 64 65
4492 94 96 97 98
4500 02 03 04 05 06 and 07
The results of the candidates with register numbers 3217, 3651, 3885, and 4348, will be announced later.
The results of the candidates with register numbers 3235 4188 and 4192 are withheld

GROUP (VI) LANGUAGES INCLUDING ENGLISH

FIRST CLASS. 3683 only
SECOND CLASS 3088 3271 3277 3545 4011 4367 4370 and 4510.
THIRD CLASS 2828 58.
2928 86 87 89 90 91.
3084 85 86.
3143 45
3267 72 78 79 84 86.
3441 45 46 48
3541 47 48 51.
3684 88 89
3769
3816 17-A
3916 18 19 20
4012 73.
4203 04
4368 71 72 74 76 78 79
4512 and 13
The results of the candidates with register numbers 3687 3864 3917 4196 4508 4509 will be announced later
The results of the candidates with register numbers 3089 3686 are withheld

GROUP (VII) MUSIC

FIRST CLASS 3691 only
SECOND CLASS Nil.
THIRD CLASS Nil

ORIENTAL TITLE HOLDERS APPEARED FOR B A DEGREE EXAMINATION PASSED IN B Sc. PART I ENGLISH: 2959 3166 3393 3617 3750 3974 3975 3976 3978 and 4295

PASSED IN B. A. PART III—RELATED SUBJECT 2877 2960 3166 3167 3393 3394 3395 3750 3751 3976 4101 4102 4299 and 4300
The results of the candidate with register number 2851 will be announced later

మనా, ఐర్లెండుల సహకారానికై భారతదేశం కృషి

—(o)—

కాశ్మీర్ సమస్యలో యథార్థ పరిస్థితుల విశదీకరణ

ఐక్యరాజ్యసమితి మే 25

భద్రతామండలిలో ప్రధాన సభ్యులైన ఐర్లెండు, మనాలకు కాశ్మీర్ సమస్యపై తన వాదాన్ని గురించి ఎరుకపరచే విమిత్తం ఇండియా ప్రత్యేకంగా కృషిచేస్తున్నట్లుతెలుస్తున్నది

ఈ విషయంలో ఆసక్తి కనపరచకుండా వెనుకన ఉండిపోదలచుకొన్న రాజ్యాలు కొన్ని భద్రతా మండలిలో మామూలైన ఆలస్య సమస్యను మరుగున తోసే యుక్తితో మనా ఐర్లెండుల పట్ల విశేష శ్రద్ధ చూపెడుతున్నందున యీ ప్రత్యేక కృషిఅవసరమనిభావ

బెర్లిన్ సమస్య పరిష్కారానికి కృషి

—కెన్నెడీ వివరణ

వాషింగ్‌టన్ మే 24

హాంగ్ కాంగ్‌నుంచి వచ్చే అనేక వేల మంది చైనా శరణార్థుల్ని అమెరికా ఉండటానికి అనుమతిస్తున్నదని ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్న తమ పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు

చైనాకు అమెరికా ఆహార పదార్థాలు

అమెరికన్ మిగులు ఆహార పదార్థాల్ని కావాలనే వాంఛ చైనాకు వున్నట్లు తమకెలాంటి సూచనా అందలేదని ప్రెసిడెంట్ తెలిపారు

చైనాకు ఆహారపదార్థాల్ని సరఫరా చెయ్యటమా? లేదా? అనే సమస్యను పరిశీలించేముందు అసలు ఎంత ఆహారం కావలసివుంటుంది? అది ఎలా పంపిణీ జరుగుతుంది? అనే ప్రశ్నలకు సమాధానాలు తెల్సుకోవలసి వుందన్నారు

థాయ్‌లో అమెరికన్ సైన్యాలు

థాయ్‌లాండ్‌లో కచ్చితంగా ఎంత కాలం అమెరికన్ సైన్యాలు వుంటాయో నిర్ణయించటానికి ప్రెసిడెంట్ కెన్నెడీ నిరాకరించారు

ఆప్రాంతంలోవున్న పరిస్థితి ఎలాంటిదో తన ప్రభుత్వం తెలుసుకోవాల్సి వుందని శ్రీ కెన్నెడీ అన్నారు

పరిస్థితి నిలకడగా వుంటేతప్ప ఒక పూట వంపిన సైన్యాల్ని తిరిగి ఉపసంహరించుకోవటం చాలా కష్టమైనవిషయం' అని ఒక విలేఖరి వెలిబుచ్చిన అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని ఆయన అన్నారు

బెర్లిన్ సమస్య

బెర్లిన్ సమస్యపై అమెరికా పశ్చిమ భాగస్వాములమధ్య వచ్చిన భేదాభిప్రాయాలు తొలగిపోయాయని ప్రెసిడెంట్ కెన్నెడీ చెప్పుకొచ్చారు

పశ్చిమ బెర్లిన్ ప్రవేశించటాన్ని నిర్బంధంగా చెయ్యటానికి 18 మంది సభ్యులు గల ఒక అధికార సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని అమెరికా సూచనను ఛాన్సలర్ కిన్రాడ్ అడెనోవర్ చేసిన విమర్శను గురించి అమెరికా రష్యాల ప్రాథమిక సంభాషణలపైన అయిన వ్యక్తపరచిన అసమ్మతిని గురించి ఒక విలేఖరి అడగ్గా ప్రెసిడెంట్ పై విధంగా వ్యాఖ్యానించారు.

సమైక్య మైత్రిసాయి ప్రాతిపదికపై వోనియన్ యూనియన్‌తో సంభాషణలు కొనసాగించబడతాయా? అనే ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రాథమిక సంభాషణలు కొనసాగుతాయన్నారన్నారు

యూరోపియన్ సమష్టి మార్కెట్

బ్రిటన్ యూరోపియన్ సమిష్టి మార్కెట్‌లో చేరినప్పుడే స్వేచ్ఛా ప్రపంచానికి అట్లాంటిక్ కూటమికి లాభదాయకమని ప్రెసిడెంట్ కెన్నెడీ అన్నారు అయితే ఒకవేళ బ్రిటన్ ఆరురాజ్యాల కూటమిలో సభ్యత్వాన్ని పొందలేకపోతే అమెరికా ఎప్పటిలాగనే సమిష్టి మార్కెట్‌తో సహకరిస్తుందని ఆయన చెప్పారు

సమిష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరకపోవటం జరిగితే దురదృష్టకరమని భావించవలసి వస్తుందని శ్రీ కెన్నెడీ అన్నారు.

యూరప్‌లో రాజకీయ సుస్థిరతకూ ఆర్థికాభ్యున్నతికీ సమిష్టి మార్కెట్‌లో బ్రిటిష్ సభ్యత్వం దోహదం చెయ్యగలదని అమెరికా విశ్వాసం అని ప్రెసిడెంట్ కెన్నెడీ అన్నారు

—రాయిటర్

హిందీ పచారసభ శాఖ రజతోత్సవం

నిర్వాహక కమిటీ కార్యక్రమం

హైదరాబాదు మే 24

దక్షిణ హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ డిసెంబరు నెలలో రజతోత్సవం జరుపుకోవడానికి నిర్ణయించబడింది.

రజతోత్సవ నిర్వహణ సంఘానికి డా॥ ఎస్. సంజీవరెడ్డి అధ్యక్షులుగాను శ్రీయుతులు డా॥ బి. గోపాలరెడ్డి బి రామకృష్ణారావు గొట్టిపాటి బ్రహ్మయ్య డా॥ ఎం. చెన్నారెడ్డి. ఎ. సి సుబ్బారెడ్డి డి. శ్రీనివాస అయ్యంగారు పద్మభూషణ మోటూరి సత్యనారాయణ ఉపాధ్యక్షులుగాను శ్రీ తోకాల్ల లార్జీ కపాడియా కోశాధికారిగాను వున్నారు.

శ్రీయుతులు శీర్లప్రహయ్య ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య సంఘ కార్యదర్శులుగా వున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో హిందీ ప్రచారాభివృద్ధికి వివిధ కార్యక్రమాలకు రెండు లక్షల రూపాయల నిధిని వసూలుచేయాలని. యిరవై అయిదువేల మంది విద్యార్థులను హిందీ పరిచయ పరీక్షకు తరిపీదు చేయించాలనీ సంచికను ప్రకటించడానికి ప్రచురణం ఏర్పాటు చేయడానికి విజ్ఞాన చాయకమైన వినోద కార్యక్రమాలు కవి సమ్మేళనము జరిపించుటకు కమిటీ ఏర్పాట్లు చేస్తోంది అఖిల భారత జాతీయ భాషా సమావేశం కూడా జరుప బడుతుంది.

రజతోత్సవాలకు అధ్యక్షత వహించవలసినదిగా రాష్ట్రపతి డా॥ఎస్ రాధాకృష్ణన్. లేక ప్రధాని నెహ్రూలకోరడమైంది.

(ఎ ఎన్. ఎస్.)

ఇండియాకు చైనా ఆక్షేపణ

—*—

పెకింగ్ వెళ్ళడానికి కార్మిక నాయకులకు అనుమతి నిరాకరించినందుకు

న్యూఢిల్లీ మే 24

పెకింగ్‌లోని భారత రాయబారి కార్యాలయానికి మే 8వ తేదీన తాను అందజేసిన ఒక పత్రంలో చైనీస్ ప్రభుత్వం ఈ సంవత్సరం మే దినోత్సవాలకు పెకింగ్‌ను సందర్శించ గోరిన భారత కార్మిక నాయకులకు అనుమతిని నిరాకరించినందుకు భారత ప్రభుత్వానికి తన ఆక్షేపణను తెలియజేసింది

విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ లోకసభలో నేడు శ్రీ హేమ్ బారువాకిచ్చిన వ్రాతపూర్వకమైన సమాధానంలో ఈ విషయం వెల్లడించారు

చైనా ఆహ్వానాన్ని తిరస్కరించటంలో భారత ప్రభుత్వం "మొరటుగా అమర్యాదకరంగా" ప్రవర్తించిందని తన పత్రంలో చైనీస్ ప్రభుత్వం ఆరోపించింది

భారత ప్రభుత్వం తన సమాధానంలో "భారత భూభాగాన్ని చైనా సైన్యాలు ఆక్రమించి భారత భగోళిక సమగ్రతను చైనా ఉల్లంఘించిన తరుణంలో మే దినోత్సవాలలో పాల్గొనటానికి భారతదేశంనుంచి చైనా సందర్శించదలిచిన ఏ ప్రతినిధికీ సౌకర్యాలు కలిపించటం సాధ్యపడదు" అని తెలిపింది. (పి.టి.ఐ)

బెల్గేరియావద్దపోలీసుల, కాందిశీకుల ఘర్షణ

—*—

12 మందికి గాయాలు; 15 మంది అరెస్టు

కలకత్తా, మే 24

ఇరవై నాలుగు పరగణాలలోని బెల్గారియా వద్ద మొన్న పోలీసులకు కాందిశీకులకూ ఘర్షణ సంభవించిన ఫలితంగా ఐదుగురు కాన్‌స్టేబుల్స్‌తో సహా మొత్తం 12 మంది గాయపడ్డట్టు పోలీసులు గతరాత్రి ఇక్కడ తెలిపారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి తీవ్రంగానే ఉన్నది.

కాందిశీకులు ఒక ఖాళీస్థలాన్ని బలవంతంగా ఆక్రమించు కొన్నట్టు వర్తమానం రాగా పోలీసులు ఆప్రాంతానికి వెళ్ళారు. దానితో ఈ సంఘర్షణ నెలకొన్నది. పోలీసులు ఆప్రదేశానికి చేరగానే లాఠీలు మొదలైన ఆయుధాలతో కాందిశీకులు వారిని ఎదుర్కొని కాన్‌స్టేబుల్స్‌ను గాయపరిచారు పోలీసులు లాఠీచార్జి చేయగానే గుంపు చెదరి పోయింది

తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ సు తక్షణమే ఆసుపత్రికి చేర్చారు పోలీసులపై దాడి జరిపారనే నేరానికి 15 మంది కాందిశీకులను అరెస్టు చేశారు (పి. టి ఐ)



ఈనెల 19వ తేదీన తిరుపతి వెళ్ళిన సందర్భంలో తిరుపతి కొండలలో నెల్లూరు సాంస్కృతిక విద్యాభివృద్ధి సంఘానికి చెందిన బాలబాలికలు ముఖ్యమంత్రి సంజీవరెడ్డితో తీయించుకున్న చిత్రం

నటుడు గణేశన్ హాలీవుడ్ అనుభవాలు

శ్రీ గణేశన్ హాలీవుడ్‌లో మూడు రోజులుండడానికి గత ఆదివారంనాడు వచ్చారు ఫిలిం రాజధాని హాలీవుడ్‌లో తను గడిపిన వారం రోజులలో జరిగిన విశేషాలను గురించి చెబుతూ ఆయన "హాలీవుడ్ చాలా సరదాగా ఉందని నిజంగా చెబుతున్నాను" అన్నారు.

హాలీవుడ్‌లో ఆయన మార్లాన్ బ్రాండోవంటి నటులతో సంభాషించారు "ఇండియా చూడాలని చాలాచాలా కుతూహలపడుతున్నా" అని శ్రీ బ్రాండో ఆయనతో అన్నారు

భారత నటుడు గణేశన్ అనేక మంది ప్రముఖ అమెరికన్ డైరెక్టర్లు నటీనటులతో సంభాషించాడు వారిలో హాస్యనటీమణి మిఫ్ బూసిల్ బాల్, డైరెక్టర్ జార్జ్ మార్షల్, డైరెక్టర్ మార్టిన్ డాంస్టా డైరెక్టర్ హేనీ కోస్టర్, ప్రొడ్యూసర్ జెట్రీ వాల్డు మొదలైనవారున్నారు.

శ్రీ శివాజీ గణేశన్ చిత్రవిచిత్రాలతో నిండిన డిస్నీ ల్యాండ్‌కు వెళ్ళి అక్కడ 'అణుశక్తి' జలాంతర్గామిలో ఎక్కి. నీటిలోవల ప్రయాణం చేసి సముద్ర గర్భంలో ఉండే విచిత్రాలను తిలకించారు డిస్నీల్యాండ్‌లో ఉన్న అద్భుతాలను చూచిన తరువాత శ్రీ శివాజీగణేశన్ "వాల్టు డిస్నీ గొప్ప ఊహా శక్తిగల జీనియస్" అన్నారు

మే 14వ తేదీ సోమవారంనాడు శ్రీ గణేశన్ నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీవారి టెలివిజన్ స్టూడియోలు దర్శించారు "అత్యాధునికమైన ఎలక్ట్రానిక్ సాధనాలు గల ఇటువంటి అద్భుత ప్రదేశం ఉంటుందని ఎన్నడూ ఊహించలేదు" అన్నారాయన.

వార్నర్ బ్రదర్స్ కంపెనీవారు మంగళవారంనాడు శ్రీశివాజీగణేశన్‌కు విందు చేశారు ఆయన వార్నర్ స్టూడియో అంతా చూచారు షూటింగు జరుగుతున్న ఒక సెట్టులో అయన హాస్యనటీమణి లూసిల్ బాల్‌ను కలుసుకొన్నారు, "మీలాగే నేనుకూడా నటీమణినే కాక, ప్రొడ్యూసరు లు కూడా"అని చెప్పింది

వార్నర్ బ్రదర్స్ స్టూడియోలో ఆయన రకరకాల సెట్టులు ప్లాస్టిక్ మేకప్ డిపార్టుమెంటు మొదలైనవన్నీ చూచారు

ఆ తరువాత ఆయన ప్రపంచప్రఖ్యాతి చెందిన హాలీవుడ్ వాక్ చూచారు హాలీవుడ్ వాక్ అంటే పెద్ద అరుబయటి థియేటరు దీనిలో సంగీత కచేరీలు మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుంటాయి

శ్రీ గణేశన్ బుధవారంనాడు డిస్నీల్యాండ్ చూచారు ఇది లాస్ ఏంజిలెస్ సమీపంలో ఉన్నది కార్టూన్ చిత్రాలు బ్రహ్మాండ ప్రఖ్యాతిచెందిన వాల్ డిస్నీ ఇది

ఇటీవలనే మద్రాసులో చూపబడిన సర్కస్‌రామవంటి చిత్రాన్ని ఆయన డిస్నీల్యాండ్‌లో చూచారు వాల్ డిస్నీ గొప్ప మేధావి సంపన్నుడని శ్రీ శివాజీ గణేశన్ ప్రఖ్యాత సినిమా డైరెక్టరు జార్ మార్షల్‌తో అన్నారు "డిస్నీ ల్యాండ్ చిన్న పిల్లలకే కాక పెద్దవారికి కూడా మిక్కిలి అందమైన పార్కును సృష్టించగలడంటే నమ్మడం కష్టం" అని శ్రీ గణేశన్ అన్నారు

శ్రీ శివాజీ గణేశన్ గురువారంనాడు యూనివర్సల్ ఇంటర్నేషనల్ స్టూడియోలు చూచారు ప్రొడ్యూసర్ రూయిస్ ఆయనకు స్వాగతమిచ్చారు ఉదయమంతా ప్రఖ్యాత అమెరికన్ నటుడు మిక్కీరూనీ బ్రాండో లక్ష ఫిల్ములో నటించటం చూచారు

ఇతర దేశాలలో అంతకంటరు ఎక్కువగా ఇండియన్ ఫిల్ముల ప్రదర్శించబడుతూం డం ఎలకు సంతోషదాయకంగా ఉన్నదని, శ్రీ మార్లాన్ బ్రాండో అన్నారు "మీరు నటించిన చిత్రాలను ఇండియాలో చాలామంది చూస్తారు" అని శ్రీ గణేశన్ చెప్పగా అయన ఆశ్చర్య పడ్డారు

"భారతీయులు తమ నటీనటులలో కంటే విదేశ నటీనటులలో కొత్త పోకడలుంటాయని భావిస్తారు అని చూచి మెచ్చుకుంటారు" అని అన్నారు శ్రీ గణేశన్.

'నాకు ఎల్లప్పుడూ ఇండియా అంటే చాలా కరదా మీ దేశం చూడాలని భాలా వరదా పడుతున్నాను, దానిని గురించి దాని అభివృద్ధి గురించి దాని తెలుసుకోవాలని ఉవ్విళ్ళూరుతున్నాను" అన్నారు శ్రీ బ్రాండో "ఎప్పుడో ఒకప్పుడు విమ్మల్ని మద్రాసులో కలుసుకోవాలని ఆశిస్తున్నాను" అన్నారు శ్రీ గణేశన్

హాలీవుడ్‌లో ఉన్న చివరి రోజున శ్రీ శివాజీ గణేశన్ ట్వంటి యెత్ సెంచరీ ఫాక్స్ స్టూడియోస్‌వారి అతిథిగా ఉన్నారు దానిలో ఆయన డైరెక్టర్లు మొదలైన వారితో ప్రొడక్షను డైరెక్షను మొదలైన అంశాలమీద చర్చలు జరిపారు.

"హాలీవుడ్‌లో కొత్తగా హాస్య చిత్రాలు నిర్మించాలనే ధోరణి వచ్చింది అని డైరెక్టరు హెచ్.సీ.పోట్టర్ అన్నారు దాని మీదట శ్రీ గణేశన్ ఇలా అందుకున్నారు. "మా దేశంలో ప్రజలు సినిమాలకు సామాన్యంగా వినోదానందాలకోసం వెడతారు. అంతేగాని విచారాలను కూచోడానికి వెళ్ళరు" వెంటనే శ్రీ కోస్టర్ "అదే చాలా మంచి ధోరణి అమెరికన్ చిత్రాలు కూడా అలాగ వినోదానందాల కోసం తీస్తే బాగుంటుంది" అన్నారు

ప్రముఖ ప్రొడ్యూసరు జెర్రీవాల్డ్ ఇండియన్ ఫిల్ముల ప్రొడక్షన్ ఖరీదులు కథల ఇతివృత్తాలు మొదలైన వాటిని గురించి శ్రీ గణేశన్‌ను చాలా అడిగారు ఏ ప్రజాస్వామిక దేశంనైనా సరే ప్రధాన సాంఘిక సమస్యలను పైకి తీసి చూపడంలో సినిమాలు ప్రధాన పాత్ర వహిస్తుంటాయని హాలుభయులు ఏకాభిప్రాయం వెలిబుచ్చుకొన్నారు

శ్రీ శివాజీ గణేశన్ మే 19 న కారులో హాలీవుడ్‌నుంచి బయలుదేరి ఆ రాత్రి మాంటేరీలో (కాలిఫోర్నియా) గడిపారు అది లాస్ ఏంజిల్స్‌కు 300 మైళ్ళ దూరంలో ఉన్న కళాకారుల కేంద్రం

కార్మిక సంఘాల సమోదు

హైద్రాబాద్ మే 24

గుంటూరు జిల్లా మంగళగిరిలోని క్వారీ కార్మికుల సంఘాన్ని ట్రేడ్ యూనియన్ల చట్టంక్రింద నమోదు చేశారు శ్రీ ఎస్ బి సుబ్బరాజు శ్రీ ఎ శివరామకృష్ణయ్యగార్లు యీ సంఘానికి వరుసగా అధ్యక్ష కార్యదర్శులు.

పశ్చిమ గోదావరిజిల్లా భీమవరంలో భీమవరం ఫ్యాక్టరీ కార్మికుల సంఘాన్ని కూడా ట్రేడ్ యూనియన్ చట్టంక్రింద నమోదు చేశారు దీనికి శ్రీ కె. ఎస్ సూర్యనారాయణరావు అధ్యక్షులు, శ్రీ ఎం. ఎస్. అబ్దుల్ ఖాదర్ కార్యదర్శి

విశాఖపట్నంజిల్లా చిట్టివలసలోనిజనవరామిల్లు కార్మిక కాంగ్రెసు సంఘాన్ని కూడా ట్రేడ్ యూనియన్ చట్టం క్రింద రిజిస్టరు చేశారు. దీనికి శ్రీ బి. ఎస్ మల్లికార్జున రావు అధ్యక్షులు శ్రీ కె నరసింహులు కార్యదర్శి

హైదరాబాదు జవహర్ నగర్‌లో గల శ్రీ ఎస్. కె. ఇండస్ట్రియల్ వర్కర్ల సంఘాన్ని కూడా కార్మిక సంఘాల చట్టం క్రింద రిజిస్టరు చేశారు దీనికి శ్రీ ఎస్ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షులు శ్రీ కే శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి

సికింద్రాబాద్‌లో బోయిగూడాలోని ఆనందస్ హోటల్ కార్మికుల సంఘాన్ని కూడా నమోదు చేశారు ఈ సంఘానికి శ్రీ ఎల్. నారాయణ అధ్యక్షులు శ్రీ ఆర్. అనంతన్ ప్రధాన కార్యదర్శి

లావోస్ విభజనకు ఫౌమా వ్యతిరేకత

రంగూన్, మే 24

లావోస్ సమస్యా పరిష్కారానికి దేశాన్ని విభజించడం ఒక మార్గమన్న సూచనను లావోస్ తటస్థ నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫౌమా నేడు ఖండితంగా త్రోసి పుచ్చారు.

ఇక్కడ విడుదలాశ్రయంలో విలేకరులకుసమాధానమిస్తూసౌవన్న ఫౌమా ఏమాత్రం తడుముకోకుండా దేశ విభజన ఒక పరిష్కార మార్గమన్న సూచనను ఇదివరకే త్రోసివేసి ఉన్నాను అని అన్నారు.

సౌవన్న ఫౌమా నేడు ఎక్సింగ్ కౌవాంగ్‌లోని తమ కేంద్ర స్థానానికి వెళ్ళవలసినది కాని వాతావరణం బాగాలేని కారణంగా చివరి క్షణంలో ప్రయాణాన్ని రేపటికి వాయిదా వేసుకొన్నారు.

మిశ్రమ మంత్రివర్గ స్థానపన సమస్యపై త్రివక్ష చర్చలు ప్రారంభించటాన్నిగురించి ఏమైనా అభివృద్ధిసాధించబడిందా అనే విషయం తమకు తెలియదన్నారు. (ఎఎఫ్.సి.)

అవనిగడ్డలో ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

బందరు, మే 24

అఖిల భారత కాంగ్రెసు నాయకుడు శ్రీ సంజీవరెడ్డి ఆదర్శ నాయకుడు క్రమశిక్షణ అవలంబించి అమలు పరచడంలో, న్యాయం కోసం వ్యతిరేకములను లక్ష్య పెట్టక పట్టుదలతో పని చేయడంలో ఆయనకు ఆయనే సాటి అందుకే నాటి ఆంధ్ర నాయకుడు నేటి అఖిల భారత నాయకుడుగా ఆరాధింపబడుచున్నాడు. భగవంతుడు ఆయనకు అన్ని విధాలాతో దృఢి భారత జాతికి సేవ చేసే శక్తిని చేకూర్చాలని ప్రార్థిస్తున్నా' నని ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ యన్. ఆర్. వైశివరామప్రసాద్ అవనిగడ్డలో దివి తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన శ్రీ సంజీవరెడ్డి 50వ జన్మదినోత్సవ సందర్భంలో అభిభాషించారు.

ఈ సభకు మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహిస్తూ శ్రీ సంజీవరెడ్డి ప్రజా స్వామ్యానికి పెట్టని కోట యని ప్రజల సేవయే ఆయన జీవిత ధ్యేయమని, కృష్ణా గోదావరి నదీ జలాల వివాదం, తృతీయ పంచవర్ష ప్రణాళిక విజయం ఆయన నాయకత్వంలో ప్రజలకుఉపకరిస్తాయనిఅన్నారు

అంతకు పూర్వం ఆరోగ్య మంత్రి అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రినిసందర్శించి దాని అభివృద్ధికి తోడ్పడగలననిచెప్పారు

దివి తాలూకాలోని చావివారు గ్రామంలో శ్రీ చిరు మామిళ్ల జగన్మోహనరావు అధ్యక్షతను ఆరోగ్య మంత్రి శ్రీ శివరామ ప్రసాద్ పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు. మేరకన వల్లిలో కూడా పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు.

చల్ల వల్లిలో శ్రీ సంజీవరెడ్డి జన్మదినోత్సవం చల్లవల్లి మండల కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యమున శ్రీ సంజీవరెడ్డి 50వ జన్మదినోత్సవం శ్రీ మండలి వెంకట కృష్ణారావు గారి అధ్యక్షతను జరిగినది. ఆరోగ్య మంత్రి శ్రీ శివరామ ప్రసాద్ శ్రీ సంజీవరెడ్డి రాజకీయ ప్రజా సేవలను ప్రశంసిస్తూ ఉపన్యసించారు. సభాధ్యక్షులు ఆయన రాజకీయ సేవను వివరించి యువకులు ఆయనను అనుసరించి ఆదర్శ ప్రాయులు కావాలని కాంక్షిస్తూ ప్రసంగించారు.

సభా ప్రారంభంలో శ్రీ కొర్రపాటి శ్రీనివాసరావు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు యన్. యస్. కె. సూరి మాగంటి రాధాకృష్ణ శర్మగార్లు కూడా ప్రసంగించారు. (వ్య. వి.)

పారిశ్రామిక ప్రణాళికల ప్రాధాన్యం

లండన్, మే 24

"పరిశ్రమలూ సాంకేతిక నైపుణ్యం వస్తుసంపదను ఎక్కువచేస్తవి అయితే వ్యక్తి జీవితంలో అతని కుటుంబ జీవితంలో ఇవి ఒక భాగం మాత్రమే పిల్లలకు చదువు చెప్పించుకోవానికి పాఠశాలలు అవసరం వ్యక్తికి వినోదశాలలేపాలు ఉండాలి. కేంద్రరాష్ట్ర విభుత్వాలలో కామన్ పార్టీని వాటి ప్రభావమునుశాసన ఆకళింపుచేసుకునే అవకాశాలుఉండాలి, అన్నారు. మాంటెర్రీలో కామన్ వెల్త్ రెండవ పరిశీలక సమావేశాలను ప్రారంభించుతూ ఎడంబరాల ప్రభువు ఆయన ఇంకా ఇట్లాచెప్పారు. సమాజానికి బరువుగా తయారుకాకుండా ఇతరులను నష్టపేటే వద్దతియేకాక మర్యాదగా నిజాయితీగా సామాన్యుడు తన జీవనోపాధిని నెరపుకోనడానికి పైన చెప్పినవన్నీ అవసరం ఈ మూడువారాలలో చాలా పారిశ్రామిక ప్రాంతాలను చూస్తాడు. మీరుకొంచెం సేపు పరిశ్రమల వద్దతూ సంగతిని విస్మరించి మనుషులపై దృష్టి కేంద్రీకరించండి యంత్రాలను నడిపించే మనుషులను పరిశీలించండి.

"వివిధ దేశాలమధ్యా సిరిసంపదలలో తమతమ తేడాలు ఈ నాటి ప్రపంచంలోని పెద్ద సమస్యలలో ఒకటి ఈ తేడాలు అవాంఛనీయమైనవని తెలుసు అందరికీ అయితేమరి వీటిని నివారించడానికి సులభమైనమార్గంలేదు. త్వరగా వీటిని నివారించే ఉపాయంలేదు. కామన్ వెల్త్‌లోని మనం యీ సమస్యను ఇతరులకంటే సమర్థవంతంగా పరిష్కరించగలమనుకోంటున్నాము.

"కామన్ వెల్త్ దేశాలమధ్య సహకార కృషిని ఆర్థికసామ్రాజ్యవాదంగా అభివర్ణించవీలులేదు—ఏదో స్వార్థాలకు యీ సహకారం ఇస్తున్నారనడానికి వీలులేదు-వాస్తవానికి జాతీయ ఆదాయాలను అధికమించే సహకార కృషి అది అందరికీ సంబంధించే ఆర్థిక సమస్యల పరిష్కారానికి నేరుగా కృషిచేయడానికి తోడ్పడే సంస్థఇది. ఈ అవకాశాన్ని మనం వినియోగించుకొనడం అవసరమని నానమ్మకం ఇటువంటిఅవకాశాన్ని జార విడవడం తుంతవ్యకాదు.

"మానవునికి కష్టాలను కలిగించే అంశాలను మనసులో పెట్టుకొని వతి ఫలాలను చక్కదిద్దడం ముఖ్యమని నేను అనుకొంటున్నాను ఆ దృష్టిలోనే భవిష్యత్తున్నతి ప్రణాళికను రూపొందించడం ముఖ్యము మానవుల సంతృప్తిని ఎక్కువచేసే అంశాలను పెంపొందించే అంశాలను ఎక్కువచేసేట్టు ప్రణాళికలను రూపొందించగలిగితే మీ కృషి సఫలమవుతుంది సుసంపన్నమైన వేగం వ్యయోజనకరమైన వాణిజ్యం సూత్రాంతులు వర్థిల్లే సమాజవ్యవస్థ వంటివన్నీ మంచివేకానీ, వాటివల్ల వ్యక్తులకు కలిగే కష్టసుఖాలు ప్రాతిపదికపై వాటన్నింటి మంచి చెడులను నిర్ణయించవలసి ఉంటుంది

ఇండియా మూడవ ప్రణాళికకు బ్రిటన్ ఋణ సహాయం

ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లి, మే 23

భారత తృతీయ పంచవర్ష ప్రణాళిక క్రింద ఆర్థికవృద్ధికిగాను భారత ప్రభుత్వానికి మరిరెండు ఋణ సహాయంలు బ్రిటిషు ప్రభుత్వం చేసేటట్లు ఇండియా బ్రిటిషు ప్రభుత్వాల మధ్య ఒప్పందంపై ఇవాళ ఢిల్లీలో సంతకాలు చేయబడ్డాయి. ఒప్పందంపై బ్రిటిషు హై కమీషనర్ సర్ పాల్ గోర్ భూత్ ఇండియా ఆర్థికమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ యల్ కె ఝా సంతకాలు చేశారు

దుర్గాపూర్ ఉక్కు పరిశ్రమల కొసం ఇస్తున్న 22 మిలియన్ల పౌన్లు మొదటి 10 రెండవది ఇండియాకు చేయాలనే బ్రిటిషు ఎగుమతులకు చెల్లించడానికి వినియోగం కాగల 10 మిలియన్ల ఈ రెండు ఋణాలుకూడా ఏడు సంవత్సరాలసహా కాంగ్రెసు వ్యవధితో 25 సంవత్సరాల లోపల తిరిగి చెల్లించవలసి ఉంటుంది

ఇంతకు పూర్వం 45 మిలియన్ల పౌన్లు ఋణ సహాయం ఒప్పందంపై సంతకాలు జరిగినవి ప్రస్తుతం రెండు ఋణాలు కలుపుకుంటే మొత్తం బ్రిటిషు ప్రభుత్వం ఇండియా మూడవ ప్రణాళిక చేస్తున్నదుణ సహాయం 77 మిలియన్లకు వస్తుంది

అనేక ప్రాజెక్టులకొసం ఇంకా 13 మిలియన్ల పౌన్లు ఋణంకొరకు సంప్రదింపులు సాగుతున్నాయి

లుధియానా సంస్థకు సమితినిధి నుంచి ధన సహాయం

న్యూయార్క్ మే 24

లుధియానాలో కేంద్ర ఇన్స్పెక్టర్ శిక్షణ సంస్థనెలకొల్పడానికి ఐక్యరాజ్య సమితి ప్రత్యేకనిధి పాలకసంఘం 663. 100 డాలర్లు కేటాయింపు జేస్తున్నట్టు ఇవాళ ప్రకటించింది

ప్రధానమైన వృత్తులలో ఎలక్ట్రిసిటీ, భవననిర్మాణం తరిపీదు నివ్వగల శిక్షకులకీ సంస్థ ట్రైనింగ్ నిస్తుంది

ప్రపంచంలోని 35 దేశాలకు క్రొత్త ఆర్థిక అభివృద్ధి వధకాల నిర్వహణకు సాయం చేయడానికి కేటాయించిన మొత్తం 36 900 000 డాలర్ల నిధిలో లుధియానా వృత్తివిద్యాశిక్షణ సంస్థకై కేటాయించి [illegible]

పులికి బలి

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాద్ మే 25

గతవారం జాంప్వాడా తాలూకాలోని మేలారం గ్రామములో ఒక పులి గ్రామస్తుని ఎత్తుకుపోయి తినేసింది. దీని వల్ల చుటుపట్ల గ్రామస్తులు మరియు ఆప్రాంతంలో పిడి ఆకులు యేరుతున్న కార్మికులు భయా ప్రాంతులు చెంది

పాఠశాలలలో సహకార స్టోర్లు

—:(o):—

విద్యాశాఖ ఉత్తర్వులు

హైదరాబాదు, మే 24

విద్యాసంస్థల్లో సహకార వినియోగ స్టోర్సు 1962-63 అనవత్సరం నుంచి నిర్వహించవలసిందిగా ప్రభుత్వ సహాయం పొందుతున్న జిల్లా పరిషత్తు హైస్కూలు అధికారులకు విద్యాశాఖ వారు తెలియజేశారు

హైస్కూల్సు అధికారులు తగు ప్రయత్నాలు చేస్తూ ఆ సహకార సంస్థల నిర్వహణ రిపోర్టులను ప్రతి నాలుగు మాసాలకు విద్యాశాఖకు పంపాలి

ఆవిధంగా చేయడం వలన సభ్యులకు ఆర్థికంగా ప్రోత్సాహం కలగడం, పుస్తకాలు యితరవస్తువులుసరసమైన ధరలకు అందచేయడం జరుగుతుంది

అట్టి స్కూలు సహకార సంస్థలో పద్దెనిమిది సంవత్సరాల పైబడిన విద్యార్థి, ఉపాధ్యాయులు సభ్యులుగా చేరవచ్చు.

స్కూలు విడిచి వెళ్లిపోతేగాని, చనిపోతేగాని, స్కూలునుండి వెడలగొట్టినప్పుడుగాని ఒకనెల నోటీసు ముందుగా తెలిసినప్పుడు సభ్యత్వం సమసిపోతుంది

సాధారణ మూలధనం రూ 5000/-లు "ఏ" క్లాసు షేరు ఒక్కంటికి అయిదు రూపాయల చొప్పున అయిదువందల మంది సభ్యులుగా పద్దెనిమిది సంవత్సరాల పైబడిన విద్యార్థులు "బి" క్లాసు షేరు ఒక్కంటికి పదిరూపాయలు చొప్పున రెండు వందల యాభై మంది ఉపాధ్యాయులు సభ్యులుగా చేరవచ్చు ఏ సభ్యుడు పదిషేర్లకన్న ఎక్కువ తీసుకోకూడదు (ఎ ఎన్ ఎస్.)

ఏడు అణువిద్యుచ్ఛక్తి కేంద్రాల స్థాపన

చతుర్థ ప్రణాళికాంతానికి సంభవం

న్యూఢిల్లీ మే 24

చతుర్థ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి భారత దేశంలో ఏడు అణు విద్యుచ్ఛక్తి కేంద్రాలు నెలకొల్పబడవచ్చునని విదేశాంగ వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి దినేష్ సింగ్ లోకసభలో తెలియజేశారు వీటిలో ఒకటయినా తృతీయ ప్రణాళికాకాలంలో నెలకొల్పాలని ప్రభుత్వం ఆశిస్తున్నదని కూడా దినేష్ సింగ్ అన్నారు.

ఢిల్లీ-పంజాబ్-రాజస్థాన్-ఉత్తర ప్రదేశ్ ప్రాంతంలో రెండు స్థానాలకు హయాద్ అణుశక్తి కేంద్రాల సంఘం సూచించిందని వీరు తెలిపారు ఈ సూచన పరిశీలనలో ఉన్నదని యింతలో మిగతా కేంద్రాల విషయం కూడా కమిటీపూర్తి నివేదిక అందవచ్చునని దినేష్‌సింగ్ అన్నారు.

సముద్రతీరాలపై కాక మారుమూల ఎడారులలో ఈ కేంద్రాలను నెలకొల్పడం వలన పర్వడిసున్న పరిమాణాన్ని పరిశీలించి దృష్టిలో ఉంచుకొన్నదా అని డా॥ కె యల్ రావు అడుగగా హాయాట్ కమిటి నివేదిక పూర్తి పారం అందిన తరువాత అణుశక్తి సంఘం ఈ విషయాన్ని పరిశీలిస్తుందనిచెప్పారు

సైనిటాల్ వద్ద చైనీయుని అరెస్టు

లండన్ మే 24

భారత దేశంలో ఎక్కువ కాలం నుంచి ఉంటున్నడనే ఆరోపణపై విదేశస్థుల చట్టం (1946) 24వ సెక్షన్ క్రింద అసిసింగ్ టాంగ్ అనే చైనా దేశస్థుడిని సైనిటాల్ వద్ద ఈ నెల 8వ తేదీన అరెస్టు చేశారు.

విధాన ప్రశ్నోత్తరాల కాలంలో డిప్యూటిహోం మంత్రి శ్రీ

దేశంలో తొలి బేరియం లవణాల ఫ్యాక్టరీ

నెలరోజులలో కొత్తగూడెంలో స్థాపన

కొత్తగూడెం, మే 25

వివిధ బేరియం లవణాల ఉత్పత్తికై భారతదేశంలో ప్రప్రథమంగా ఇక్కడ నెలకొల్పనున్న ఫ్యాక్టరీకి వలసిన భూమిని స్వాధీన పరచు కోవడం, విద్యుచ్ఛక్తి నీటి సరఫరా చేసుకొనే ఏర్పాట్లు పూర్తి అయాయి.

ఈ ఫ్యాక్టరీని నెలకొల్పుతున్న బేరియం కెమికల్స్ లిమిటెడ్ కంపెనివారే ఈ ఏర్పాట్లుకు పూర్తి చేశారు.

భమ్మం గార్లలకుకూడా విద్యుచ్ఛక్తి, నీటిని సరఫరాచేసే ఏర్పాట్లు కూడా పూర్తి అయాయి.

ఒక నెలలో ఈ ఫ్యాక్టరీకి శంకుస్థాపన జరగవచ్చని తెలుస్తున్నది. ఈ సంవత్సరాంతం నుంచి ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభమవుతుందని మాంచెస్టర్ మెటల్ లిమిటెడ్ ప్రాజెక్టింగ్ ఇంజనీర్ డబ్ల్యు. ఆర్. గ్యూరిన్ తెలిపారు

1958లో చేయవలసిన బేరియం సల్ఫయిడ్, బేరియం కార్బొనేట్ల ఎగుమతి అమ్మకాలపై కూడా కంపెనీ ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కూడా తెలుస్తున్నది

జెట్రోనెటర్ల ఉత్పత్తికి అవసరమయ్యే ముఖ్యపదార్థమైన బేరియం టిటనేట్‌ను ఉత్పత్తిచేసే విషయంపై రక్షణశాఖతో ఈ కంపెనీ సంప్రదింపులు జరుపుతున్నట్టు కూడా తెలుస్తున్నది. బేరియం టిటనేట్‌ను ఉత్పత్తి చేస్తే మొత్తం ఉత్పత్తిని రక్షణ శాఖకు విక్రయించవలసి ఉంటుంది.

ప్రస్తుతం ఢిల్లీలోఉన్న ఈ కంపెనీ రిజిస్టర్డు ఆఫీసును హైదరాబాద్‌కు మార్చుతున్నారు. (పి.టి.ఐ)

కౌన్సిల్ ఎన్నికలు జరిగే వరకు టీచర్ల బదిలీల నిలిపివేత

ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాదు, మే 26

(ఆంధ్రభూమి ప్రతినిధి)

కౌన్సిల్ సభ్యులు శ్రీయుతులు వి. వి. రామవాచారి, యస్. రామకృష్ణయ్య. డి శ్రీ రామమూర్తి ప్రభృతులు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి వి జి రాజును నిన్న కలుసు కొన్నారు జులై నెల 8వ తేదీన ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి కౌన్సిల్‌కు జరుగ వలసిన ఉపఎన్నికలు పూర్తి అయేవరకు ఉపాధ్యాయుల బదిలీలు వాయిదా వేయాలని వారు మంత్రిని కోరారు ఈ కారణంగా బదిలీలు జరిగినట్లయితే అనేక మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోలేక పోవచ్చునని. వీరు తెలియజేశారు. జిల్లా పరిషత్తుల ఆధీనంలో పని చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు చేయబడకుండా పరిషత్తులకు ఆదేశాలు జారీ చేయుమని ప్లానింగ్ శాఖ కార్యదర్శిని కూడా వీరు కోరారు.

తిరుపతిలో వ్యవసాయ కళాశాల

దేవస్థానంచే రు. 4 లక్షల విరాళం

తిరుపతి మే 25

తిరుమల తిరుపతి దేవస్థాన ట్రస్టీ బోర్డు ఇటీవల తిరుమలలో సమావేశమైంది

శ్రీ జే ఎస్. అప్పారావు అధ్యక్షత వహించారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ తిరుపతిలోని కాలేజికి శ్రీ తిరుపతి వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అని పేరు పెట్టుటకు అంగీకరించారని తిరుపతి దేవస్థానంవారు నాలుగులక్షల రూపాయలు కళాశాలకు విరాళంగా ఇచ్చినందుకు శ్రీ అప్పారావు అభినందించారు ట్రస్టు బోర్డులో చైర్మన్ను ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సభ్యులుగా వుంటారు

ట్రస్టుబోర్డు సభ్యులకు ప్రయాణ ఖర్చులు దిన బత్తాలు పెంచాలనీ విశ్వవిద్యాలయాలవారు అచరిస్తున్న విధానాన్నే వీరి విషయంలో కూడా చేయవలసిందని ప్రభుత్వానికి క్రితం సంవత్సరమే తెలియజేస్తూ ఉత్తరం వ్రాశారు దానిమీద హెచ్చించవలసినంత కారణం కనపడటంలేదని ప్రభుత్వం జవాబు ఇచ్చారు ట్రస్టులోర్డులో ఎం ఎల్ ఎలు ఎం ఎల్. సీలు వున్నారని అందుచే పై హెచ్చింపు విషయం తిరిగి ప్రభుత్వం ఆలోచించవలసిందని తెలియజేశారు

డాక్టర్ ఎస్ వి. రామకృష్ణన్‌ను మెడికల్ ఆఫీసర్‌గా నియమించారు వీరు 1948నుంచి గౌరవ మెడికల్ ఆఫీసరుగా వున్నారు (స్వ.వి)

గోవా స్వాతంత్ర్య వీరులకు స్మారకచిహ్నం

ఏర్పాటుకై పాంజింలో ఉపసంఘం కృషి

సికింద్రాబాదు మే 26

గోవా విమోచనోద్యమంలో ప్రాణాలు కోల్పోయిన స్వాతంత్ర్య వీరులకు తగిన స్మారక చిహ్నాలు నెలకొల్పడానికి గోవా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాండురంగ మిరాశీకర్ తో పాంజింలో ఒక సంఘం ఏర్పడిందని జాతీయ రైల్వే మజ్దూర్ సంఘ కార్యదర్శి శ్రీ పీటర్ ఆల్వారిస్ నేడిక్కడ తెలియజేశారు

పై సంఘం వచ్చే నెల 8వ తేదీ పాంజింలో సమావేశమై తుది నిర్ణయం చేస్తుందని ఆయన చెప్పారు.

(ఎ. యస్. యస్)

అగ్నిప్రమాదంలో ఆరేళ్ళబాలుని మృతి

హైదరాబాదు మే 25

నిన్న సాయంత్రం సంభవించిన అగ్ని ప్రమాదంలో ఆరు సంవత్సరాల బాలుడు కాలి చనిపోయాడని 15 యిళ్ళు దగ్ధమయాయని తెలుస్తున్నది. పశ్చిమ గోదావరిజిల్లా దుగ్గిరాలగ్రామంలో ఈ ప్రమాదం సంభవించినట్లు యిక్కడ పోలీసు ప్రధానకార్యాలయానికి అందిన వార్తలవలన తెలుస్తున్నది

అగ్నిమాపకదళాలు ఈ సంటలను అదుపులోనికి తెచ్చాయి. (స్వ.వి).

శ్రీ బి. కె. నెహ్రూ ఇంటర్వ్యూపై వాయిదా తీర్మానం

సోమవారంనాడు లోకసభ చర్చ

న్యూఢిల్లీ, మే 25

ఇవాళ లోకసభలో స్పీకర్ సర్దార్ హుకుంసింగ్. వాషింగ్టన్‌లో భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ చెలిజన్ ఇంటర్వ్యూపై వచ్చిన ఒక వాయిదా తీర్మానము మూడుశాల్ అటెన్షన్ నోటీసులను సోమవారం నాటికి అట్టిపెట్టారు.

వాయిదా తీర్మానాన్ని శ్రీహిరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు) ప్రవేశ పెట్టారు నోటీసులు శ్రీ హెచ్. వి. కామత్ (పి యస్. పి) ఇంకా తదితరులు ఇచ్చారు.

విదేశ వ్యవహారాలశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ చెలిజిన్ ఇంటర్వ్యూ రిపోర్టును ప్రభుత్వం వారు పత్రికల్లో చూశారని చెప్పినమీదట స్పీకరు రూలింగు నిచ్చారు

"భారత సైన్యాలు దేశరక్షణకు అసలే సరిపోయేంతగా లేవూ" అని శ్రీ బి కె నెహ్రూ ఇంటర్వ్యూలో అన్నట్లు రిపోర్టులో ఉంది

భారత రాయబారి అసలేమన్నాడో తెలుసుకోవడానికి న్యూయార్కు నుంచి రిపోర్టుకోసం ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని పత్రికల్లో ప్రకటింపబడిన రిపోర్టులో సత్యాల్ని మరుగుపరచడం జరిగిందని శ్రీమతి లక్ష్మీమీనన్ అన్నారు

ఇండియాకు అమెరికా యిస్తున్న సహాయాన్ని మాసిటో మిత్రరాజ్యం పాకిస్తాన్‌ను భయపెట్టడానికి ఆయుధాల కొనుగోలుకు ఉపయోగిస్తున్నదని" సెనేటర్ సిమింగ్టన్ చేసిన ఆరోపణను ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి పదేపదే నొక్కి చెప్పినట్టుకూడా రిపోర్టులో ఉంది పదాన్ని ఖండిస్తూ శ్రీ నెహ్రూ ఇండియాను రక్షించడానికి తగినంత సైనిక బలం లేదని అన్నట్టు రిపోర్ట్ పేర్కొన్నది

ఇంటర్వ్యూ చేసిన వ్యక్తికి శ్రీ బి కె నెహ్రూకు మధ్య ఈ విధంగా ప్రశ్నోత్తరాలు సాగినవి.

ప్రశ్న.- ఐక్యరాజ్యసమితి లోనూ ఇతరత్రాసూ శ్రీ కృష్ణమీనన్ ధోరణి ఏమాత్రం సహాయకరంగా లేదని సెనేట్ సభ్యులలో తీవ్రమైన అభిప్రాయాలున్నాయని సెనేటర్ ఫుల్ బ్రైట్ అన్నాడు సెనేటు ఇలాటివర్గ సభ్యులు కోవడం ద్వారా మీనన్ మారుతు విధానాల్ని మార్చుకోవడానికి ప్రోత్సహిస్తుందా?

సమాధానం.- నా కూ తెలుసు మీకూ తెలుసు శ్రీ మీనన్ ఈ దేశంలో మంచిపేరు లేదు సమితిలో ఆయన మాట్లాడే పద్ధతి అమెరికా ప్రజల్లో చిరాకు కలిగిస్తుంది. మేమంటే సెనేట్‌కు అసంతృప్తి ఏర్పడటానికిగల కారణాల్లో ఇదొకటని నేననుకొంటున్నాను కాని సమితిలో మా విధానాల్ని గురించి వివరిస్తున్నప్పుడు తమకే అంతమీద అక్షేపణ కలుగుతున్నదో స్పష్టంగా పేర్కొనాలని నేను కోరుతున్నాను

ఇవాళ లోక్ సభలో ఈవిషయమై తమ కాల్ అటెన్షన్ నోటీసును చదువవలసిందిగా స్పీకర్ శ్రీ హెచ్. వి. కామత్‌ను కోరడంతోటే శ్రీముఖర్జీ లేచి బహుశా స్పీకర్ ప్రతి వాయిదా తీర్మానాన్ని కాల్ అటెన్షన్ నోటీసుగా మార్చాలని మాత్రం ఉద్దేశించడం లేదని భావిస్తున్నానని తమ ఆక్షేపణను తెలియజేశారు.

భారత రాయబారి దేశగౌరవాన్ని కించపరచే రీతిగా మాట్లాడారని ఇంటర్వ్యూ రిపోర్టులు మాన్యతగల వార్తాసంస్థలు ప్రచురించాయనివాయిదా తీర్మానం రాయబారి చెప్పినదానికి ప్రభుత్వాన్ని వెన్నారు చేయడానికి ఉద్దేశింపబడిందని శ్రీముఖర్జీ అన్నారు

వాయిదా తీర్మాణముందు తీసుకోవడానికి స్పీకర్ అంగీకరించారు.

పత్రికలో ప్రచురింపబడిన దానికంటే సభ్యులకి యదార్థం లేలియదు ప్రభుత్వం వివరాలు అందజేసిన తరువాత వాయిదా తీర్మానాలకు అనుమతి నిస్తానని స్పీకరు రూలింగునిచ్చారు.

కొన్ని సందర్భాల్లో అంతకుముందు మాట్లాడుదూ శ్రీ హిరేన్ ముఖర్జీ, వాయిదా తీర్మానాలు ప్రతిపాదించడం ప్రతిపక్షాలకుగల హక్కని అందుకు ప్రతిపక్షాలకు అనుమతి ఇవ్వాలని ఏవో కొన్ని ప్రశ్నలదగటం ప్రభుత్వం వాటికి సమాధానాలివ్వడం మాత్రమే జరిగితే వాయిదా తీర్మానాల ప్రతిపాదన ఉద్దేశ్యమే మృగ్యమైపోతుందని అన్నారు.

పూర్తి వివరాలందిన తరువాత వాయిదా తీర్మానానికి అనుమతించాలో లేదో నిర్ణయిస్తానని స్పీకరు తెలిపారు

శ్రీ హెచ్. వి. కామత్ మాట్లాడుతూ భారతరాయబారి అనేక అంశాలపై ప్రకటనలు చేశాడని కొన్నిటిని తాను పేర్కొంటున్నానని అన్నారు. ప్రభుత్వం వివరాలు తెలిపేదాకా సభ్యులు ఓపిక పట్టాలని స్పీకరు అన్నారు.

మంత్రి మొత్తం ఇంటర్వ్యూను లోక్ సభముందు పెట్టనున్నారాలేక వాయిదా తీర్మానంలేక శాల్ అటెన్షన్ నోటీసుల్లో లేవ దియబడిన అంశానికి సంబంధించిన విషయాన్ని మాత్రమే పెడతారా అని శ్రీ కామత్ ప్రశ్నించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హెచ్. సి మాదుర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీస్తూ శ్రీ కామత్‌ని ఆయన శాల్ అటెన్షన్ నోటీసును చదవనియాలని కోరాడు నోటీసులను ప్రభుత్వం అంగీకరించడమంటు కోరిన సమాధానాన్ని ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లే అని ఆయనన్నాడు. అసలు పాయింట్ ఆఫ్ ఆర్డరే లేదంటూ రూలింగు నిస్తూ శాల్ అటెన్షన్ నోటీసుకు ప్రభుత్వం అంగీకారం అక్కరలేదంటూ స్పీకర్ తెలిపారు.

అవసర సమాచారం లేవు అందజేస్తారాఅని శ్రీ కామత్ ప్రశ్నించగా సోమవారంనాటికల్లా సాధ్యంగానచ్చునని స్పీకర్ అన్నారు. (పి టి ఐ)

బియ్యం వ్యవహారాల సంఘ సమావేశం

(1వ పేజీ తరువాయి)

గలవని నా విశ్వాసం. ఈ సమావేశం విజయవంతం కావాలని కోరుతున్నాను.

అంతకు ముందు తమ స్వాగతోపన్యాసంలో భారత ప్రభుత్వ వ్యవసాయ శాఖ అదనపు కమీషనరు డాక్టర్ ఎస్. ఎమ్ సిక్కా భారత దేశంలో బియ్యం పండించే రాష్ట్రాలలో ప్రధానమైన ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమావేశం జరగడం ఎంతో సముచితంగా ఉన్నదని చెబుతూ ఆంధ్రప్రదేశ్‌లో బియ్యంపై చాలా పరిశోధన జరిగిందని అన్నారు దేశ ఆహార రంగంలో బియ్యం యొక్క ప్రాధాన్యాన్ని ఉద్ఘాటిస్తూ భారత వ్యవసాయ పరిశోధన మండలి ఒక్క భారత దేశానికి కాక మేలురకం వరి విత్తనాలు మచ్చుకు పంపడం ద్వారా ఇతర ఆసియా దేశాలకు కూడా ఎల్లా సేవ చేస్తున్నదీ వివరించారు. ఆయన తన ప్రసంగంలో ఒక రకం గోధుమ బియ్యానికి ఇప్పటికే ఇతరత్రా గిరాకీ పెరిగే సూచనలు కాన్పిస్తున్నాయని తెలియచేశారు.

ఈ సమావేశకోసరం ఉత్తమంగా ఏర్పాటు చేసినందుకు ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందించారు

సభానంతరం శ్రీ ఎ ఎస్. భట్నాగర్ అభినందనలు చెప్పారు.

తీర్మానాలు

భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు రూపొందించిన జపాను భారత దేశాల మిశ్రమ జాతివరి విత్తనాల రకాలను పరీక్షించడానికి సమగ్రమైన అఖిల భారత పథకాన్ని తయారుచేయాలని భారత వ్యవసాయ పరిశోధనా మండలి శాలూకు బియ్యపు వ్యవహారాల సంఘం గట్టి సిఫార్సు చేసింది. ఈ మిశ్రమ జాతి వరివిత్తనాలు సమూనా ప్రాజెక్టుల ద్వారా 500 నుంచి 1000 ఎకరాలు ఖండంలో వేసి పరిశీలించాలని కూడా సిఫార్సు చేసింది.

ఈ సంఘం నాలుగు రోజుల సమావేశం జ్యూబిలీ హాలులో నేడు ముగిసింది. ఆఖరు రోజు సమావేశాన్ని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ బలరామ రెడ్డి ప్రారంభించారు. భారత వ్యవసాయ రంగాల్లో జరిగిన పరిశోధనల ఫలితంగా జపాను భారత దేశాల మిశ్రమజాతివరివిత్తనాలురూపొందించబడ్డాయి ప్రస్తుతపు మేలురకం తదితర రకాల వరివిత్తనాలు ఎకరాకు 40 పౌనుల నత్రజని ఎరువును మించి వేసిన చేలలో వేస్తే పంట సంతృప్తికరంగా వుండదని లోగడ అనుభవంవల్ల తేలింది. నత్రజని ఎరువు ఎకరాకు 40 పౌనులు మించి వేస్తే పువ్వుపూయక ముందే మొక్క ఎండిపోయి గడ్డిగా తయారవుతున్నది. ఈ లోపాన్ని సవరించడానికి ప్రస్తుతం వున్న మేలురకం విత్తనాలను విత్తనాల మొక్కలను ముఖ్యమైన వాటిని జపాను వరి మొక్కలలో కలపి మిశ్రమ జాతి విత్తనాలను తయారు చేస్తున్నారు ఈ మిశ్రమ జాతి విత్తనాలు జపాను వరివిత్తనాలు భారతదేశ విత్తనాలలోని మంచి గుణాలన్నీ సంతరించుకొని తెగుళ్ళ నిరోధక శక్తిని కూడా కలిగి వున్నాయి. వివిధ రాష్ట్రాలు రూపొందించిన వరివిత్తనాల పరిశీలనకు సమగ్రమైన ఒక అఖిల భారత పథకాన్ని ఈ సమావేశం ముఖ్యంగా సిఫార్సు చేసింది. ద్వితీయ ప్రణాళికా కాలంలో తృతీయ ప్రణాళికా కాలంలో వరి విత్తనాల పెంపకం. పంపిణీల విషయంలో గణించిన అనుభవం రిత్యా విత్తనాల రకాల సంఖ్య ఎక్కువైతే నిర్వహణ బాధ్యత చాల కష్టమని తేలింది. అందువల్ల సాధ్యమైన పరిధిలో విత్తనాలు రకాలను పరిమితం చేయడమే ఈ పథకంయొక్క లక్ష్యం.

మహారాష్ట్రలో త్వరలో పశ్చాత్కాలికి వచ్చే వరి విత్తనాలు. వంజాబులో నీరు ఎక్కువగా వున్న చోట వేయడానికి పనికి వచ్చే విత్తనాలు నుచారాసు రాష్ట్రంలో వరి పంట నిటి అవసరాలు పశ్చిమ బెంగాలులో నత్రజని ఎరువు రిత్యాన్నూ, గోధుమ రంగు మచ్చ తెగులు నిరోధించే విత్తనాలకు సంబంధించిన పథకాలను పరిశీలించి ఈ సమావేశం ఆమోదించింది. ఇండియా జపాను మిశ్రమ జాతి వరివిత్తనాలలోని పోషక పదార్థాల గురించి న్యూఢిల్లీలోని లేడీ ఇర్విన్ కళాశాలలో పరిశీలన జరిపే పథకం మరొకటి. కేరళ రాష్ట్రంలో వంట నేలలు. పంట ఉత్పత్తుల విషయంలో పోషక పదార్థాల సమన్వయాన్ని గురించిన పథకం కూడా పరిశీలించారు.

ఆంధ్రప్రదేశ్ మద్రాసు, మధ్యప్రదేశ్ కాశ్మీరులలో వరిపంట తెగుళ్ళు క్రిమికీటకాల నిరోధాలకు సంబంధించి అమలులో వున్న 8 పథకాలను పరిశీలించి తృతీయ ప్రణాళికా కాలంలో అన్ని రాష్ట్రాలలో నేలకొల్పనున్న కేంద్ర ప్రాంతాలు ఉపకేంద్రాలలోఅవి విలీనం అయ్యే వరకూ వాటి గడువును పొడిగించారు

1960-62 లో నాహారాన్‌పూర్ లో జపాన్ సాంకేతిక శాస్త్రజ్ఞుల బృందం కృషి ఫలితంగా ఎహిర్గితమైన జపాను పద్ధతి ముఖ్య ప్రయోజనాలను ప్రదర్శనాపూర్వకంగా నిరూపించడానికి ఒక పథకం. ఉప్పు ఫ్యాక్టరీలలో ఉత్పత్తిగా వచ్చే లోహపు మడ్డి చిని యోగాన్ని గురించి సుదీర్ఘ పథకం విధ్యుక్త చేస్తారు ఆ సుద్ద పేలను బలం [illegible] ఉప్పు ఫ్యాక్టరీలు దానితో ఏమి చేయాలన్న చెడద కూడా తీరిపోగలదు.

రాష్ట్రంలో సహకార వ్యవసాయ విభాగం

న్యూఢిల్లీ, మే 25

సహకార వ్యవసాయంలో శిక్షణకొరకు 1962-63వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్, మద్రాసు మధ్యప్రదేశ్ మహారాష్ట్ర, మైసూరు, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఒక్కొక్కటి చొప్పున ఏడు విభాగాలను ఏర్పాటు చేస్తారని సమాజవిస్తరణశాఖ డెప్యూటీ మంత్రి శ్రీ యస్ డి మిశ్రా నేడు లోక్‌సభలో తెలియచేశారు.

గత సంవత్సరం యితర రాష్ట్రాలలో స్థాపించిన విభాగాలలో యీ ఏడాది కూడా అధికార, అనధికార అభ్యర్థులకు శిక్షణ లభిస్తుందని ఆయన చెప్పారు

సహకార వ్యవసాయాన్ని గురించి ప్రజలలో ప్రచారం చేపేందుకు తీసుకొంటున్న చర్యలనువివరిస్తూ 1962-63 వ సంవత్సరంలో 89 జిల్లాలలో కొత్తగా ప్రయోగాత్మక పథకాలను అమలు పెడుతారనీ, అక్కడ 542 సంఘాలను స్థాపిస్తారని శ్రీ మిశ్రా చెప్పారు వీటితోడు గత సంవత్సరం అమలు పరచిన పథకాలకు సంబంధించి 244 సంఘాల నిర్మాణం పూర్తి అవుతుంది. ప్రయోగాత్మక పథకాలను అమలు పెట్టని ప్రదేశాలలో 10 15 వ్యవసాయ సంఘాలను నెలకొల్పుతారు కూడా.

ఈ సంఘ సభ్యుల సౌకర్యం కొరకు విద్యా విషయక పర్యటనలు ఏర్పాటు చేస్తారు. ఆర్థిక సహాయం కలిగించే విషయంలో అధికార వికేంద్రీకరణ జరుగుతుంది. తన ఆధీనంలో ఉన్న భూములను సహకార వ్యవసాయ సంఘాలకు కేటాయించడం ద్వారా సహకార వ్యవసాయాభివృద్ధికి తోడ్పడవలసిందిగా వంజాయితీ సంస్థలను కోరడం జరిగిందని శ్రీ మిశ్రా వివరించారు. పి.టి ఐ.

పత్రికటన

సికింద్రాబాదులో రాణీగంజ్‌లో మోటారు బండ్ల విభాగాలు, అసెస్సరీస్‌లలో వ్యాపారం చేస్తున్న మెసర్స్ యునైటెడ్ మోటార్ పార్ట్స్ కంపెనీ 1-4-62 తేదీ నుంచి శ్రీ జి. ఎస్. పటేల్, శ్రీ ఎ. డి పటేల్ గార్లను భాగస్వాములుగా తీసుకోవడం ద్వారా పునర్ వ్యవస్థీకరించబడినదని ఇందుమూలముగా అందరికీ తెలియజేయడమైనది. ఇదివరకటి సంస్థనుంచి ఈ పునర్ వ్యవస్థీకరించబడిన సంస్థకు కోటా హక్కులను బదిలీ చేయవలసినదిగా కోరుతూ జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్, లింగిచెట్టి వీధి, మద్రాసు-1 వారికి ఒక దరఖాస్తు పంపబడుచున్నది. ఈ విషయమై ఎవరికైనా అక్షేపణ లున్నట్లయితే వారిని మద్రాసులోని జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ వారికి ఈ రోజునుంచి మూడు వారాలలోగా తెలియజేయాలి. వారితోబాటు మాకు కూడా తెలుపాలి.

యునైటెడ్ మోటార్ పార్ట్స్ కంపెనీ
రాణీగంజ్ సికింద్రాబాద్ (ఆం. ప్ర)
తేదీ: 25-5-1962

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ (డామ్)

టెండరు నోటీసు నెం. 161 టి ఎన్ సిసి II

తేదీ: 1962 మే 22

దిగువ తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లు ఎగిక్యుటివ్ ఇంజనీర్, డామ్ డివిజన్ నం 3, నాగార్జునసాగర్ డామ్, విజయపురి సౌత్ మిర్యాలగూడా తాలూకా, నల్లగొండ, జిల్లా "ఎ" తరగతికి చెందిన సమోదుకాబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్ర ప్రభుత్వాల కంట్రాక్టర్లనుంచి 28-6-1962 తేదీన మధ్యాహ్నం 4 గంటలవరకు తీసుకొనబడి అదేరోజున 4-15 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూల్లు డాక్యుమెంట్లు వారి కార్యాలయం నుంచి 11-6-1962 మొదలు 22-6-1962 లోగా సెట్టుకు రు. 10-20 లను చెల్లించి కార్యాలయం పనిచేసే సమయాలలో పొందవచ్చును.

పనిపేరు	ధరావతు మొత్తం	కాల పరిమితి	కంట్రాక్టు పద్ధతి
హిల్ కాలనీవద్ద హాస్పిటలుకు ఎక్స్‌టెన్షన్లను నిర్మించుట	రు 3425/-	6 నెలలు	లంపం

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

నోటీసు

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వాటాదార్ల నలభై ఒకటవ వార్షిక సమావేశము హైదరాబాదులో ఖైరతాబాదులో "మెహర్ మంజిల్" లో ఉన్న కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో దిగువ తెలిపిన వ్యవహారాలను చూడడానికై గురువారం 1962 జూన్ 28వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు జరుగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

1. 1961 సెప్టెంబరు 30వ తేదీన జరిగిన వాటాదార్ల నలభయ్యవ వార్షిక సమావేశపు మినిట్సును ధృవపరచుట
2. 1961 డిసెంబరు 31వ తేదీతో అంతమైన సంవత్సరానికి డైరెక్టర్ల రిపోర్టును ఆడిట్ చేయబడిన ఎకౌంట్లు స్టేట్ మెంటును స్వీకరించి ఎడాప్టు చేయుట.
3. డివిడెంటును ప్రకటించడానికి అనుమతి నిచ్చుట
4. మీ డైరెక్టర్ల ఇవ్వబడిన చారిటీలను, డొనేషన్లను గమనించుట.
5. (ఎ) 1956 కంపెనీల చట్టంలోని 256 1. మరియు 2. సెక్షన్లు, కంపెనీ నియమావళిలోని 93 వ ఆర్టికల్ పరిశీలనం రిటయిరయ్యే శ్రీ ఎస్. ఎస్. సహగల్, శ్రీ ఎమ్. వి. అబ్బాసీ గార్లను స్థానే డైరెక్టర్లను నియమించుట. వీరిద్దరికీ తిరిగి ఎన్నుకోబడడానికి అర్హత ఉన్నది.
   (బి) కంపెనీ నియమావళిలోని 98 వ ఆర్టికల్ ననుసరించి రిటయిరయ్యే శ్రీ ఎమ్ పి. పాయ్, శ్రీ బి. కె. నాయుడు గార్లను స్థానే డైరెక్టర్లను నియమించుట. తిరిగి ఎన్నుకోబడడానికి వీరిద్దరికీ అర్హత ఉన్నది.
6. 1962 సంవత్సరానికి కంపెనీ యొక్క అనుబంధ ఆడిటర్లుగా చార్టర్డ్ ఎకౌంటెంట్లయిన మెసర్స్ ఎస్.బి. బిలిమోరియా అండ్ కో వారిని రు. 7000/- వేతనం మరియు డైరెక్టర్ల బోర్డుచే మోదిఅంచబడే వ్యయానపు తదితర ఖర్చులపై తిరిగి నియమించడానికి 1956 కంపెనీల చట్టంలోని 619 2 సెక్షను క్రింద కేంద్ర ప్రభుత్వానికి విన్నవం చేయబడిందని గమనించుట.
7. డైరెక్టర్ల ప్రతిపాదించే వ్యవహారాలేమైనా ఉంటే వాటిని కూడా పరిశీలించుట.

గమనిక: (1) డివిడెండ్ గురించి కంపెనీ టాక్స్‌ఫ్రీ పుస్తకాలు 1962 జూన్ 14 తేదీ మొదలు 1962 జూన్ 28వ తేదీ వరకు (రెండు రోజులు కలుపుకుని) మూసి ఉంచబడుతాయి.

(2) డైరెక్టర్ల సిఫార్సు ఆమోదించడాన్ని లోబడి డివిడెండ్ వారంట్లు 1962 జూలై 30 తేదీకల్లా పోస్టుచేయబడుతాయి.

(3) వాటాదార్లు, తమ చిరునామాలలో మార్పులేమైనా ఉంటే వాటిని తెలియజేయాలని కోరిక.

(4) సమావేశానికి హాజరై ఓటు చేయడానికి అర్హతను కలిగిన సభ్యుడు తనకు బదులు హాజరై ఓటు చేయడానికి గాను ఒక ప్రాక్సీకి నియమించుకోవడానికికూడా అర్హుడు. ఆ ప్రాక్సీ సభ్యుడై ఉండవలసిన అవసరం లేదు.

"మెహర్ మంజిల్"
ఖైరతాబాద్ పి. ఓ.
హైదరాబాద్ (ఆం.ప్ర)
తేదీ: 1962 మే 22

బోర్డు ఆదేశానుసారం
ఆర్. ద్వారకా ప్రసాద్
సెక్రటరీ

బాలికా పాఠశాలల ఇనస్పెక్ట్రెస్ కార్యాలయం

హైదరాబాదు ప్రాంతం
(బషీర్‌బాగ్‌రోడ్, హైదరాబాదు-దక్కన్)
ఆంధ్రప్రదేశ్

ప్రకటన

సెకండరీ గ్రేడు బేసిక్ శిక్షణ

ఈ కోర్సులో ప్రవేశానికి అవసరమైన సాధారణ విద్య కనీసార్హత :-

హెచ్. ఎస్ సి. హెచ్. ఎస్. సి.-బహుళార్థ సాధక., ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తించబడిన పరీక్షలో ఒక్క ప్రయత్నంలో ఉత్తీర్ణత. పై పరీక్షలో విడివిడిగా ఉత్తీర్ణులైనవ్యక్తికీ, విశ్వవిద్యాలయ కోర్సులు చదువుటకు లేక పబ్లిక్ సర్వీసులో చేరుటకు అర్హులైనవారికి కూడా ప్రవేశం ఇవ్వబడుతుంది. అర్హులైన అభ్యర్థులు అవసరమైనతమంది లభించని పక్షంలో, విడివిడిగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు కూడా పరిశీలించబడుతుంది. ఎన్నికయిన అభ్యర్థులకు శిక్షణ కాలంలో నెలకు రూ. 35 స్టయిఫండు ఇవ్వబడుతుంది. బోధన తెలుగు, ఉర్దూలలో జరుగుతుంది.

2. హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడు బేసిక్ శిక్షణ

ఈ కోర్సుకి కనీస విద్యార్హత :- కొత్త 8 లేక పాత 7 లో ఉత్తీర్ణత అనగా మిడిల్ లేక 8వ ఫారం. ఎన్నికయిన అభ్యర్థులకు శిక్షణకాలంలో నెలకు రూ. 30 స్టయిఫండు ఇవ్వబడుతుంది. బోధన తెలుగులో మాత్రమే జరుగుతుంది. తెలుగు ద్వారా శిక్షణ పొందలేని అభ్యర్థులు దరఖాస్తు చేయనవసరం లేదు.

3. వయస్సు

1-7-62 నాటికి 15 సంవత్సరాలునిండి 25 సంవత్సరాలు దాటని అభ్యర్థులు పై కోర్సులలో చేరుటకు అర్హులు ఐతే షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు గరిష్ఠ వయో పరిమితి 5 సంవత్సరాలు సడలింపబడవచ్చు.

అభ్యర్థులందరు. విధిగా హాస్టలులో ఉండాలి ఎన్నికయిన అభ్యర్థులు శిక్షణానంతరం, విద్యాశాఖలో అయిదు సంవత్సరాలు పనిచేస్తామని ఒప్పందం నెత్తురితో రాసి ఇవ్వాలి. అలా చేయని పక్షంలో, శిక్షణకాలంలో వారికి ఇచ్చి నస్టయిఫండుకు "సూరిటీ"ల మంచి రాబట్టుకొనబడుతవి.

పై పరకులను నెరవేర్చే అభ్యర్థులు నిర్ణీత ఫారాలలో మీ దరఖాస్తులను దిగువ సంతకం చేసినవారికి 11-6-62 తారీఖుకంతా పంపాలి. వాటితో పాటు ధృవపరుపబడిన అర్హతా సర్టిఫికెట్టు డొమిసైల్ సర్టిఫికెట్లు, షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతులు, మతం మారిన క్రైస్తవుల విషయంలో సాంఘిక సంక్షేమశాఖ లేక రెవిన్యూశాఖ ఇచ్చిన కులం సర్టిఫికెట్టుల ప్రతులను జతచేసి పంపాలి సెకండరీ గ్రేడు కోర్సుకి దరఖాస్తు చేసే వారు సందర్భాన్నిబట్టి హెచ్. ఎస్ సి, హెచ్, ఎస్. సి.-బహుళార్థ సాధక-లేక ఎస్ ఎస్. ఎల్. సి. పరీక్ష మార్కుల మెమోరాండం ధృవపరుపబడిన ప్రతిని జతపరచాలి

వ్యాపార సరళి

కొత్తూరు నీతయ్య గుప్త

ఫోన్ 4255

100 కిలోగ్రాముల తూకం

తారీఖు 25-5-1962

పన్నబియ్యం కొ.	62-00	77-00
ముతకబి.	49-50	58-00
ఆముడాలు	67-50	81-00
18 నెం బి.	50-00	55-00
గోల్డు	45-00	46-00
24 నెం బి.	—	36-00
యం కె కె బి.	68-00	65-00
తమరు బి.	59-00	60-00
తెల్ల కొన్నెలు	44-00	46 —
దప్పి ..	38-00	40-00
పుట్ట ..	37-00	39-00
పసుపు	178-00	180-00
ఎర్ర కందులు	48-50	50-10
పెద్ద కందులు	53-00	56-00
పెసలు	48-00	53-50
మినుములు	75-00	79-00
శనగలు	45-50	46-00
ఉలవలు	28-50	29-00
పిల్లిపెసర	44-00	50-00
మిరి	140-00	280-00
దంతకిండు	68-00	90-00
ఎండుగడ్డి	8-50	12-00
గోధుమలు	55-00	64-00
మక్క గోధుమలు	55-00	58-00
కుసుమలు	58-00	60-50
నువ్వులు	110-00	135-00
వరులు	72-00	81-50
పెద్ద ఇలాచి	103-00	104-00
ఆముదాలు	62-50	63-00
వత్తి గింజలు	84-50	87-00
నూనె 10 కి. గా	18-50	18-62
పెద్ద కందిపప్పు	69-00	70-00
చిన్న కందిపప్పు	62-00	65-00
మినప పప్పు	100-00	105-00
పెసర పప్పు	70-00	72-00
పెసర పప్పు	52-00	55-00
సన శెనగ పప్పు	62-00	63-00
అంక పప్పు కొ.	48-00	50-00
తనియాలు కొ.	56-00	61-00

దెబ్బిడి భూమయ్య నారాయణ

పెండి బంగారం నగల వర్తకులు

పిద్దంటి బజార్

ఫోన్ 5260

జేజా బంగారు	127-00
కసౌటి నూరుకు బిళ్లలు	127-25
పెండి కిలో	228-00
" 10 గ్రాములు	2-30
వెండి కిలో	95-00

బొంబాయి మార్కెట్

బొంబాయి మే 25

బులియన్ :

నేడే చూడండి !

శ్రీ ప్రొడక్షన్స్ వారి

* ఆరతి *

నిర్మాత

ఫణిమజుందార్

సంగీతం రోషన్ — పాటలు మజరూహ్

అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్ శశికళ, పీసకవల్ జాగీర్దార్ జేశోభ సరోజ్‌ఇరానీ రాజేంద్రనాథ్ విజయచౌదరి

రాయల్ - హైదరాబాద్

నేడు రేపు 4 ఆటలు

12.00, 3.00, 6-15 9-30

మినర్వా - సికిందరాబాద్

నేడు రేపు 3 ఆటలు

3-00, 6-15, 9.30

రెండు థియేటర్లవద్ద అటులసమయాలలో ఎడ్వాన్స్ బుకింగు గలదు

థియేటరులవద్ద "ఆరతి"లో మీనాకుమారి చిత్రంతో అందమైన క్యాలండర్లు 0-50 కు దొరుకును సినిమాటిక్కెటున్న వారికి సగం రేటు అనగా 0-25 న. పై కే దొరుకును.

సెంట్ తీరందాజ్

బారంగాబాద్ గుల్బర్గా

దీపక్ - లాతూర్

స్త్రీల సమస్యలపై మదరాసు సమావేశంలో చర్చలు

మద్రాసు, మే 25

నేటి నుంచి మూడు రోజుల వరకు జరిగే ఒక సమావేశంలో స్త్రీ శిక్షణ ఉద్యోగాలకు సంబంధించిన సమస్యలు చర్చింప బడుతాయి

అఖిల భారత నేతి పరిశ్రమల మండలి అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి చట్టోపధ్యాయ సమావేశాన్ని ప్రారంభిస్తారు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ అధ్యక్షత వహిస్తారు. స్వచ్ఛంద సంక్షేమ సంస్థల ప్రతినిధులూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధికార్లూ కేంద్ర రాష్ట్ర సాంఘిక సంక్షేమ మండలుల సభ్యులూ ఆంధ్రప్రదేశ్ కేరళ మద్రాస్ మైసూర్, పాండిచేరి రాష్ట్రాల నుంచి సంఘ సేవకులూ ఈ సమావేశానికి హాజరవుతున్నారు

ప్లానింగ్ కమీషన్ పరిశీలన ప్రకారం తృతీయ ప్రణాళికా కాలంలోనికి వివిధ అభివృద్ధి పథకాలకు 8 80 000 మంది శిక్షితులైన స్త్రీ సేవికలు కావలసి వుంది ప్రస్తుతం పని చేస్తున్న శిక్షణా కేంద్రాలలో 1 50 000 మంది మాత్రమే అర్హులౌతారు. ఈ కొరతను తీర్చటానికి గాను కొంతవరకు పునరోద్ధరణ కార్యక్రమంగాను, మరి కొంతవరకు మాసనిక పరివర్తనంగలిగి గ్రామీణ ప్రాంతాల్లో కష్టమైన పరిస్థితుల్లో పని చేసే శక్తిగల మహిళలకు శిక్షణ ఇవ్వటానికి గాను కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి ద్వితీయ ప్రణాళికా కాలంలో సంక్షిప్త శిక్షణాతరగతులను ప్రారంభించింది. దీని ప్రకారం వయోజనులైన వనితలకు రెండు సంవత్సరాల శిక్షణ యిచ్చి పై శిక్షణను పొందే ముందు ఎనిమిదవ తరగతి మెట్రిక్యులేషన్ పరీక్షలకు కూడా వారిని తయారు చెయ్యటం జరుగుతుంది

ఈ పథకం క్రింద మొత్తం పదివేల మంది స్త్రీలు శిక్షణ పొందారు. మరొక 8 500 మంది శిక్షణ క్రింద వున్నారు మూడవ ప్రణాళిక పూర్తయ్యే లోగా మరొక 25 000 మంది స్త్రీలు ఇలాంటి 1.000 రకాల కోర్సులో శిక్షణ పూర్తి చేసి. ఒక్కొక్కరు మళ్లీ 25 మంది స్త్రీలకు శిక్షణ ఇస్తారు. ఈ సమావేశం చర్చించ బోయే విషయాల్లో సంక్షిప్త శిక్షణా పథకం అమలు పరచటానికి సంబంధించిన సమస్యల్ని వీలైనంతవరకు తృతీయ ప్రణాళికా వసరాల్ని తీర్చాలనే దృష్టితో పరిశీలించటం జరుగుతుంది.

తిరుపతిలో మురుగునీటి పారుదల పథక పరిశీలన

తిరుపతి మే 25

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతంలో మురుగునీటి పారుదల పథకాన్ని గూర్చి భవనాల ఆరోగ్య చీఫ్ ఇంజనీరుచే అందచేయబడిన రిపోర్టు నను సరించి, ప్రభుత్వం దర్యాప్తు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. (స్వ. వి.)

ఒకే కుటుంబంలో ఒకే రోజున ముగ్గురి మృతి

ఇండోర్, మే 25

మధ్య ప్రదేశ్‌లోని నర్‌సింగ్‌గర్ సంస్థానానికి చెందిన మాజీ పరిపాలకుని వంశీయులు ముగ్గురూ ఒకే రోజున క్రిందటి గురువారంనాడు చనిపోయినట్లు ఇక్కడకు చేరిన ఒక వార్త తెలుపుతోంది

ఈ వార్త ప్రకారం నర్సింగ్‌గర్ మహారాజు భానూప్రతాప్ సింగ్ పిన తండ్రి కున్‌వర్ రఘుబీర్ సింగ్ ఆరోజున ఒక ఆస్పత్రిలో మరణించారు. మే 12న పక్షవాతానికి గురై ఆయన ఆస్పత్రిలో చేర్పబడ్డారు. తన వంశదేవతను పూజించటానికి ఆయన సైకిల్ మీద పోతూవుండగా ఈ పక్షవాతం తగిలింది.

కున్‌వర్ రఘుబీర్ భార్య. వారాయణీ కున్‌వర్, తన గదిలో సంభవించిన మంటలవల్ల ఒళ్ళుకాలి అదేరోజున మరణించారు.

ఆగదిలో నుంచి వచ్చే పొగను చూసి ఆమె అత్తగారు పరుగెత్తుకుంటూ లోపలికి ప్రవేశించి, కోడల్ని కాపాడటానికి నిష్ఫల ప్రయత్నం చేసి చివరకు తాను కూడా మంటల కాల్పులకు గురై, గాయాలతో ఆస్పత్రిలో మరణించారు.

ఏసుక్రీస్తుకూడా రోదసీయాత్రికుడే

మాస్కో, మే 25

ఏసుక్రీస్తుకూడా "దివినుండిభువికి" దిగిన ఒక రోదసీ యాత్రికుడేనని సోవియట్ యూనివర్సిటీ అధ్యాపకుడు ఒకరు చెబుతున్నారు. లెనిన్‌గ్రాడ్ యూనివర్సిటీలో అధ్యాపకుడుగాఉన్న శ్రీ వి. కె. జెట్ వెల్ లెనిన్ గ్రాడ్ ప్రాంతాలో ఈ సిద్ధాంతాన్ని వ్రాతి పాదిస్తూ వ్రాకటించిన వ్యాసం పాపం అయినప్పటికీ పాఠశాలకు పాఠ్యపుస్తకం కాకపోయినప్పటికీ అందరికీ తెలిసింది. క్రైస్తవ మతంలో చెప్పబడే "దివ్యత్రయం" (భగవంతుడు, జీసస్ హోలీ ఘోస్ట్) లోని ముగ్గురూ అసలు రోదసీ యాత్రీయులేనని వీరు ఒక రోదసీ నౌకలో దివినుంచి భువికి దిగారనీ ఈ అధ్యాపకుడూ లెనిన్‌గ్రాడ్ యూనివర్సిటీ విద్యార్థులకు చెప్పాడు ఈ ముగ్గురిలోనూ ఏసుక్రీస్తు ఒక డాక్టరనీ ఆయనకు హిప్నాటిక్ విద్యలన్నీ కరతలామలకమైఉండడం వల్ల భూలోకంలో రోగాలూ, వ్యాధులూ నయం చేసి, యశోపేతుడైనాడనీ. ఈ అధ్యాపకుడు ప్రవచించాడు. ప్రాచీన కాలంలో సంఘశ్రేయోభిలాషులుకొందరు ఇలాగే భువిపై అవతరిస్తూ సంస్కృతికి నీతిప్రవర్తనకూ ప్రబోధించేవారట తనకు ఏసుక్రీస్తు పునరుద్భవం స్వర్గారోహణం నిజమైన చారిత్రిక సంఘటనలేనని ఈ అధ్యాపకుని విశ్వాసం కాని భువిలో దిగిన రోదసి నౌకలోనే ఏసుక్రీస్తు తిరిగి స్వర్గారోహణం చేసాడని ఈ అధ్యాపకునివివరణలెనిన్ గ్రాడ్ పత్రిక ఈ అధ్యాపకునిఅభిప్రాయాలను విమర్శిస్తూ ఈయన మానవ మేధస్సుకు తక్కువ అంచనా వేస్తున్నాడని పేర్కొన్నది. అంతేకాకుండా కొన్ని మూఢ విశ్వాసాలకు శాస్త్రబద్ధమైన వ్యాఖ్య పదికాను కల్పించడానికియత్నిస్తూన్నాడని కూడాతనవ్రతికవిమర్శించింది యుఎన్ ఐ

నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాదు, మే 25

నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ యెంప్లాయీస్ యూనియన్, పక్కర్ నగర్ జనరల్ బాడీ సమావేశం 20 వ తేదీన శ్రీ మంజిత్‌సింగ్ అధ్యక్షతన జరిగింది

సహాయ కార్యదర్శి శ్రీ టి. జి. కె. మూరి ప్రవేశపెట్టిన 1961-62 ఖర్చు ఖాతాలను అంగీకరించారు.

1962-63 సంవత్సరమునకై జరిగిన యెన్నికలలో క్రిందటివారు యేకగ్రీవముగా యెన్నుకోబడినారు

అధ్యక్షుడు :- శ్రీ జి. సంజీవరెడ్డి (యమ్. యల్. ఎ) ఉపాధ్యక్షులు :- శ్రీయుతులు మంజిత్‌సింగ్. గంగాధర్ ప్రధాన కార్యదర్శి :- శ్రీ టి జె. కె. మూరి సహాయ కార్యదర్శులు :- శ్రీయుతులు ఆర్. సి. రాజగోపాలన్ బి. డి రాజయ్య.

చీఫ్ ఆర్గనైజింగు కార్యదర్శులు శ్రీయుతులు యాకూబ్ మొహియుద్దీన్ చిత్తరంజన్ విశ్వాస్ గన్‌పత్‌రావుమోరే

కోశాధికారి :- శ్రీ దేవయ్య

"థిల్వాన్ రైల్వేడిపో" ప్రమాదం

ఆకస్మికంగానే సంభవించినట్టు పోలీస్ దర్యాప్తులో తేలినదని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ మే 25

డిప్యూటీ రైల్వేమంత్రి శ్రీ పాన్‌వాజ్ ఖాన్ నేడు లోకసభలో మాట్లాడుతూ పంజాబ్‌లోని థిల్వాన్ వద్ద ఒక రైల్వే కలపడిపోకు సంభవించిన అగ్ని ప్రమాదంలో 1.7 లక్షల రూపాయల విలువగల ఆస్తి ధ్వంసమైనదనీ సంఘటన ఆకస్మికమనీ పోలీసుల దర్యాప్తులో తేలిందనీ అన్నారు.

శ్రీ దల్ జిత్‌సింగ్‌తో సహా మరికొందరు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఆయన ప్రమాదకారణాల్ని గురించి రైల్వే ఉన్నతాధికారం సంఘము పోలీసులూ వెలిబుచ్చిన అభిప్రాయాల మధ్య "కొంచెం భేదం" వున్నమాట నిజమేనని అంగీకరించారు, ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిన విధ్వంసయత్నమనీ రైల్వే అధికార్లు అనుమానించారు నష్టపడిన ఆస్తి ఇన్‌షూర్ చెయ్యబడిందా? అని అడ్గగా, "లేదు"అని శ్రీ పాన్‌వాజ్ ఖాన్ సమాధాన మిచ్చారు క్రిందటి సంవత్సరం డిసెంబర్ 7 న జలంధర్ సమీపంలో ఈ అగ్నిప్రమాదం సంభవించింది. (పి. టి. ఐ.)

మాస్కో పీపుల్సు ఫ్రెండ్షిప్ విశ్వ విద్యాలయం

ఇంజనీరింగు కోర్సులో 27 గురు భారతీయులకు ప్రవేశం

న్యూఢిల్లీ, మే 25

పాట్రిస్ లుముంబా జ్ఞాపకార్థం మాస్కోలో నెలకొల్పబడిన పీపుల్స్ ఫ్రెండ్షిప్ విశ్వవిద్యాలయంలో 1962-63 సంవత్సరపు ఇంజనీరింగ్ డిప్లమా తరగతులకు ఎంచుకోబడిన అభ్యర్థులలో శ్రీ ఎస్. ఆర్. రాజగోపాలన్. శ్రీ సి శ్రీనివాసరావు. శ్రీ వి. జె. విక్టర్ కూడా ఉన్నారు.

ఈ పథకాన్ని కేంద్ర శాస్త్ర పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్నది. (పి. టి. ఐ.)

తిరుపతి, మే 25

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాబోర్డు హైదరాబాదులో జూన్ నెల ఒకటవ తేదీన సమావేశ మవుతుంది.

విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహిస్తారు. (స్వ. వి.)

Printed by K. R. Partabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, I.M.E.E., Editor: Gora Sastri.

యూరప్ ఉమ్మడి మార్కెట్ వల్ల అమెరికాకు లాభాలు

కెన్నెడీ ఐక్‌ల మధ్య అంగీకారం

న్యూయార్క్, మే 25

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ మాజీ అధ్యక్షుడు ఐసెన్ హోవర్ ఉభయులూ, అమెరికా యూరోప్ దేశాలతో వాణిజ్యరంగంలో సమానంగా తులతూగ గలిగేటట్లయితేనే యూరోప్ దేశాల ఉమ్మడిమార్కెట్ అమెరికా కోసం ప్రయోజనకరం కాగలిగే అవకాశం అధికంగా ఉన్నట్టు ఇవాళ అంగీకరించారు.

దేశంలో సమసంపన్నత బయట లాభసాటి వ్యాపారము కలిగి స్వేచ్ఛా జగత్తును ఆర్థికంగా పటిష్టం చేయగలిగి ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోవటంలోనూ ఎగుమతులు చేయడంలోనూ అమెరికా దక్షతకు ఉమ్మడి మార్కెట్టు ఎదురు సవాల్‌గా పరిణమించడమేగాక అమెరికా ఆర్థిక వ్యవస్థను క్రమంగా విచ్ఛిన్నం చేయాలన్న కమ్యూనిస్టు ప్రయత్నానికి దోహదం చేసేదిగా ఉన్నారని ఐసన్ హోవర్ అభిప్రాయపడ్డారు

ఉమ్మడిమార్కెట్టు అమెరికాకు అత్యంత ప్రయోజనకారి కాగలదని తాను ఆందోళన పెందుతున్నదల్లా దాంతో తాను దూరంగా ఉండిపోవలసివస్తుందేమోనని కెన్నెడీతనఅభిప్రాయాన్ని ప్రకటించారు.

వారిరువురు తమ అభిప్రాయాన్ని రికార్డు చేయబడిన ఇంటర్వ్యూలలో వెలిబుచ్చారు

అనేక అత్యవసర వస్తువుల ధరలపై తగ్గింపు విధించాలని అధ్యక్షుడు కెన్నెడీ కాంగ్రెసుకు చేసిన అభ్యర్థన గురించే కార్యక్రమంలో అధిక ప్రాధాన్యం ఇచ్చారు. (ఏ. పి.)

మారుమూలప్రదేశాలలో విద్యుచ్ఛక్తి సరఫరాకు చిన్నతరహా జనరేటర్లు

అట్లాంటాసిటీ న్యూజెర్సీ, మే 25

ప్రపంచంలో మారుమూల ప్రదేశాలకు, అంతరిక్షంలో పయనించే నౌకలకు నౌకలో విద్యుచ్ఛక్తి నివ్వగల చిన్న సైజు అణు రియాక్టర్లను అమెరికా త్వరలో నిర్మించబోతున్నదని మార్టిన్ మెరియోటా కంపెనీ అధికారి బిల్ ఫ్రెడీ ఎల్. కెర్షా చెబుతున్నారు.

విద్యుచ్ఛక్తి అధారాల 16వ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ కెర్షా, గత సంవత్సరంలో అన్ని హంగులు కల అయిదు రియాక్టర్లు పని ప్రారంభించినవని 1962 చివరలోగా మరి మూడు రియాక్టర్లు పూర్తిఅగలవని చెప్పారు.

ఈ ఎనిమిది రియాక్టర్లు నిర్మించటానికి మార్టిన్ మెరియోటో కంపనీ కాంట్రాక్టులు తీసుకొన్నది. అమెరికా అణుశక్తి కమిషన్ కోసం ఇటువంటి జనరేటర్ల నిర్మాణంలో చారి చూపిన సంస్థ ఇదే.

"గతసంవత్సరంలో రేడియో ఐసొటోపుల ఇంధనపు థెర్మో - ఎలెక్ట్రిక్ జనరేటర్లు మారు మూల ప్రాంతాలలో ఉపయోగకరమైనవిగా రుజువైంది." అని శ్రీ కెర్షా చెప్పారు. ఈ తొలి జనరేటర్లు బాగా పని చేయటంతో పెద్ద ఎత్తుకు వీటి తయారీ ప్రారంభమైంది 1963 నాటికి వాటి ఖరీదులో పదోవంతుకే ఇందనాలు పెద్ద ఎత్తున తయారు కామన్నవి అని చెప్పారాయన.

ఈ కారణంచేతనూ 1963 నాటికి తన కంపెనీ ఏటా వందరాకా పదివాట్ల జనరేటర్లను తయారు చెయగల్గి ఉంటుంది. గనుకనూ జనరేటర్ల మీద వ్యయం తగ్గుతుందని శ్రీ కెర్షాఅన్నారు.

గత సంవత్సరంలో రెండు "శ్నాప్" జనరేటర్లు అంతరిక్షంలో నౌకాదళం వారి ట్రాన్సిట్ ఉపగ్రహాలలో భూప్రదక్షిణలు చేయించబడినవి. అంతరిక్షంలో ఉపయోగించబడిన తొలి అణుశక్తి జనరేటర్లు అవే.

ఇంకా, కెనడా, అంటార్కిటికా (దక్షిణ ధ్రువం) లలోని వాతావరణ కేంద్రాలలో ఈ జనరేటర్లను ఉపయోగించారు. అయిదోదానిని బాల్టిమోర్ సమీపాన ఒక అమెరికన్ కోస్తాతీరాలదళ కేంద్రంలో ఉపయోగిస్తున్నారు.

వివిధ ఇంధనాలతో, వేరు వేరు మొత్తాలలో విద్యుచ్ఛక్తిని జనింప చేసే ఈ జనరేటర్లు - అను ఇందనం జనింపచేసిన వేడిమిని థర్మోకపుల్సు ఉపయోగం ద్వారా విద్యుచ్ఛక్తిగా మార్చే సూత్రంపై పని చేస్తవి.

ఈ జనరేటర్లలో కదిలే భాగాలేవీ లేవని, ఇందనం అక్షయంగా ఉంటుందనీ అనేక సంవత్సరాలు మళ్ళా ఏమీ అక్కరలేకుండా ఇవి పనిచేయగలవని శ్రీ కెర్షా చెప్పారు,

థాయ్‌లెండ్‌కు బ్రిటిష్ విమానదళం - మాక్మిలన్ ప్రకటన

లండన్, మే 25

థాయ్ ప్రభుత్వం కోరిక మీద బ్రిటన్ థాయ్‌లాండ్‌కు రాయల్ ఏర్ ఫోర్స్ దళాన్ని పంపుతున్నదని బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఇవాళ ప్రకటించాడు.

శ్రీ మాక్మిలన్ పార్లమెంటు ఆఫ్ కామన్స్‌లో మాట్లాడుతూ బ్రిటిష్ దళాలకు థాయ్‌లాండ్‌లో స్వాగత పలుకుతారని అన్నాడు

విషయం అక్కడి ప్రభుత్వంలో చర్చింపబడుతున్నదని తెలిపాడు.

ప్రక్క మన్న లావోస్‌లో కమ్యూనిస్టుల ఉద్భవంవల్ల తయారై థాయ్ ప్రభుత్వం సైనిక సహాయం కోరినందువల్ల అమెరికా ప్రభుత్వం అక్కడికి యుద్ధనౌకలను ఇరవైరకే పంపించింది. (యు.ఎన్.ఐ.)

ఉమ్మడిమార్కెట్‌లో బ్రిటన్ చేరిక

కామన్వెల్త్ దేశాలమనుగడకు అవరోధంకారాదని శ్రీ చాగ్లా ప్రకటన

బొంబాయి మే, 25

యూరోపు దేశాల ఉమ్మడి మార్కెట్టులో బ్రిటన్ చేరికవల్ల సభ్యకామన్వెల్తు దేశాలలో దేశానికికూడా ఆర్థికాభివృద్ధి ప్రమాలోకిస్తం చేకూరదని బ్రిటన్ హామీనిస్తే తప్పకుండా కామన్వెల్ మనియుండజాలదని ఇంగ్లాండుకు ఇండియా హైకమిషనర్ చాల్‌నియమితుడైన శ్రీ యం. సి. చాగ్లాఇవాళ ప్రకటించారు.

కామన్వెల్త్ దేశాలమధ్య గలవి కేవలం రాజకీయ సంబంధాలు మాత్రం కావు ఆర్థికమైనవి. కూడా ఇంకా అమేర్థికసంబంధాలేముఖ్యమైనవి అని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇవాళ విమానంలో లండన్ బయల్దేరబోయేముందు శాంతాక్రజ్ విమానాశ్రయంలో శ్రీ చాగ్లావర్తాకారులతో ముచ్చటిస్తూ ఈనాడు కామన్వెల్త్ పరిణామ సమస్యన్నె ఎమిర్కొంటున్నదని ఈగడుపరిస్థితిలోంచి అదెలాగైనా బయట పడగలదని తాను విశ్వసిస్తున్నానని అన్నాడు శ్రీ చాగ్లా.

వివిధరాజ్యాలు ఒకచోట కూర్చుని తమ సమస్యలనుగూర్చి చర్చించుకోవడం సర్వదా వాంఛనీయమే. కామన్వెల్త్ చెస్తున్నదికూడా అదే. విభిన్న జాతులు సంస్కృతులకు చెందినవారు పరస్పర అవగాహనంతో వ్యవహరిస్తూ వుంటే ప్రపంచయుద్ధభయానికి ఆస్కారముంటదని శ్రీ యం. సి. చాగ్లా తమ అభిప్రాయాన్ని ప్రకటించారు (పి. టి. ఐ.)

బొంబాయిలో ఉన్మాది కత్తిపోట్లకు ఇద్దరిమరణం ముగ్గురికి గాయాలు

బొంబాయి, మే 25

నేటి తెల్లవారు జామున బొంబాయి హార్బర్ సమీపంలో ఒక వాటు వడవ మీద చెలరేగిన చిన్న తగువులో మతిభ్రమించిన ఒక కళాసీ ఎగబడిన కారణంగా ఇద్దరు వ్యక్తులు కత్తిపోట్లకు గురై మరణించారు. 14 సంవత్సరాల కాలునితో సహా ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

ఈదుకుంటూ తప్పించుకొని పోయిన కళాసి మహమ్మద్ మధ్యాహ్నం వరకు తెలియదు.

పోలీసుల సమాచారం ప్రకారం, ఈ కళాసి వడవపాని 14 సంవత్సరాల కుమారునితో తగువు పెట్టుకొనటంచూసి అతని తండ్రి మహమ్మద్ చెంప మీద కొట్టాడని, దాని మీదట మహమ్మద్ ఒక కత్తిని బయటికి లాగి వడవానిని పొడిచి చంపేశాడు ఎస్కార్ అనేమరొక కళాసి ఈవివాదంలో జోక్యం కలిగించుకొనగా, అతన్ని కూడా మహమ్మద్ పొడిచి చంపేశాడు (పి.టి.ఐ.)

ముఖ్యమంత్రిచే యాత్రికుల సౌకర్యాల పరిశీలన

తిరుపతి, మే 25

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి దేవస్థాన ట్రస్టుబోర్డు వైస్ చైర్మెను శ్రీ పి ఎస్. అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి. అన్నారావులతో కలసి తిరుమలలోని యాత్రికుల సౌకర్యాలను పరిశీలించారు. (స్వ. వి.)

లావోస్‌లో మరో ముఖ్య పట్టణం పథేట్ లావో సేనల వశం

జాంశాక్, మే 25

దక్షిణ లావోస్‌లోని పరగనె శాస్త్రి ముఖ్యపట్టణం పథేట్ లావో దళాల వశమైనట్టు తనకు ఒక వార్త చేరినదని థాయ్ ప్రధాని మార్షల్ సరిత్ తనరత్ నేడు తెలియ జేశారు, (రాయిటర్)

అసోసియేటెడ్ బేరింగ్ కంపెనీ లిమిటెడ్ ప్రకటన

అసోసియేటెడ్ బేరింగ్ కంపెనీ లిమిటెడ్ యొక్క పెట్టుబడివివరాలు జారీచేసే విషయమై 1962 మే 18 వ తేదీన పత్రికలలో ప్రకటించబడిన ప్రకటనకు సంబంధించి ఇందు మూలముగా ప్రజలందరికి తెలియజేయడ మేమనగా, పూర్తి చేయబడిన దరఖాస్తును ప్రతి ఈక్విటీ షేరుకు రు. 100/-ల మొత్తముతో సహా హైదరాబాదు, ఇండోర్‌లలో ఉన్నది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి బ్రాంచీలలో దాఖలు చెయవలెను.



పాత టైర్లకు కొత్త టైర్లు. రిట్రెడింగ్ పద్ధతిని

అవును. రిట్రెడింగ్ పద్ధతి నిజముగా మీ పాత టైర్లను కొత్తగా చేయగలదు. ప్రతి ఏడుగు మార్కు రిట్రెడింగ్ టైరు "ఫుల్ సర్కిల్" పద్ధతిలో నిర్మాణము చేయబడినందువలన దానికి పునర్నిర్మాణము-దానికి ఖర్చు కూడ అతిసూక్ష్మముగాను, క్రొత్తమార్పుతో చేయబడును.

"ఫుల్ సర్కిల్" రిట్రెడింగ్ పద్ధతిలో సిద్ధహస్తులు.

TYRE TREADS

డెక్కన్ టెర్ రిట్రెడింగ్ కంపెనీ,

పోస్టు బాక్సు నెం: 128

బాడీగంజ్

సికిందరాబాదు

ఫోన్: 72877, 72788, 74196 మరియు 8598.

తంతి: TYRETREADS

బ్రాంచి: పుల్లి దౌలి హైదరాబాద్



ఆకాశవాణి

ఆదివారం 27-5-62

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 అమరవాణి 7-45 ప్రభాతవీణుప్రిఫ: ఖయాల్ 8-00 ఆంగ్లము న వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఇండియన్ మాస్ట్యూట్యూన్స్ 8-35 సుబద్ధ సంగీతం 8-45 పిల్లలకు పాటలు 9-00 బచ్చోంకేలియే 9-30 మణిమంజూష 10-00 హిందూస్థానీ సంగీత కచేరి 11-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రాదేశిక సుగమ సంగీత 2-10 ఉర్దూలో వార్తలు 2-30 బాలవినోదం 3-00 విజయవాడవలె 4-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు7-15 ఖ్యామర్ జహాన్ జైనుల్ అబిదీన్ : ఘజలేం 7-30 వాద్యబృందము 8-00 చిత్రసీమ 8-30 ప్రభావతి ముషిఫ్ : ఖయాల్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలోవార్తలు 9-45 ప్రభావతి ముషిఫ్ . ఖయాల్ 1-00 ఎమ్, జె. రావు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి)

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె 8-30 మణిమంజూష 9-30 వర్తమాన సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతం 2-20 హైదరాబాద్ ఎ వలె 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-15నాదస్వరం 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని: 6-55 ప్రసార తరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ 7-30 అమరవాణి (హైదరాబాద్ నుండి రిలే 7-45 త్యాగరాజకృతి సమాన్నాయం 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాలవెల్లి పిల్లల కార్యక్రమము ప్రసార సమాప్తి

మ: 12-30రేవతీరత్న స్వామి 1-00 పన్నాలాల్ ఘోష్ : వేణువు 1-30 లలితసంగీతం 1-50 తెలుగులోవార్తలు 2-00 ప్రసార సమాప్తి.

3-00 తరుణభారతి 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 కల్పలత శ్రోతలుకోరిన పాటలు 8-00అన్నవరపు రామస్వామి వయోలిన్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 లలిత సంగీతం 9-30 మ్యాటర్స్ ఆఫ్ మూమెంట్ ఢిల్లినుండి రిలే 9-45 గానసుధ 10-00 వంశాయతీరాజ్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.